సంపుటి : 78 సంచిక : 39 పుటలు : 52

జాగృతి

కలి 5128 - శ్రీ పరాభవ నిజ జ్యేష్ఠ బహుళ చతుర్దశి
13-19 జూలై 2026
వెల : ₹20/-

విశ్వవ్యాప్తం.. హిందుత్వం

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా https://payit.cc/SYBqNRG267 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

బంగారు బెంగాల్‌కు పునాది

ఊహాచిత్రం

పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో జూలై ఆరవ తేదీన జరిగిన డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా హాజరయ్యారు. కోల్‌కతా నగరంలో హుగ్లీ నదీ తీరాన నిర్మించతలపెట్టిన 125 అడుగుల ఎత్తైన ముఖర్జీ విగ్రహానికి శంకుస్థాపన చేశారు. ఇది కేవలం ఒక స్మారక చిహ్న నిర్మాణానికి ప్రారంభం మాత్రమే కాకుండా, 'సోనార్ బంగ్లా' (బంగారు బెంగాల్)ను నిర్మించాలనే సంకల్పానికి నాంది పలుకుతుందని అమిత్ షా అన్నారు. విగ్రహానికి తోడు భారత్ భద్రతపై పరిశోధనకు ఉద్దేశించిన శ్యామ్ ప్రసాద్ ఇన్‌స్టిట్యూట్‌ను నెలకొల్పుతామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి సువేందు అధికారి, కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

అమిత్ షా ప్రసంగం 29వ పేజీలో..

“దురదృష్టకరం, బాధాకరం; నిజమైన ధార్మికతను పునరుద్ధరించాలి”

అయోధ్యలోని శ్రీరామలల్లా ఆలయంలోని హుండీలలో జరిగిన దొంగతనం ఘటనను ఆర్ఎస్ఎస్ సర్‌కార్యవాహ దత్తాత్రేయ హోసబలే ఖండించారు. ఇది లక్షలాది మంది భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం చేపట్టిన దర్యాప్తును ఆయన స్వాగతించారు. దోషులుగా తేలిన వారికి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు జూలై 3న విడుదల చేసిన ఒక ప్రకటనలో “తరతరాల పోరాటాలు, కోట్లాదిమంది రామభక్తుల అంకితభావం, త్యాగం, బలిదానాల ఫలితంగా శ్రీరామ జన్మభూమిలో నిర్మితమైన ఈ మహోన్నత ఆలయం, సమస్త హిందూ సమాజానికి శ్రద్ధా, విశ్వాసం, భక్తికి కేంద్రంగా నిలిచింది. అయోధ్యలోని శ్రీరామలల్లా ఆలయంలోని విరాళాల పెట్టెలలో చోటుచేసుకున్న దురదృష్ట కరమైన దొంగతనం ఘటన సమాజం, రామభక్తుల మనోభావాలను, విశ్వాసాన్ని తీవ్రంగా గాయపరిచింది. ఈ సంఘటన మా అందరికీ తీవ్ర వేదనను, ఆగ్రహాన్ని కలిగించింది. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ విజ్ఞప్తి మేరకు, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఒక ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. దాని సిఫార్సుల ఆధారంగా చట్టపరమైన చర్యలను ప్రారంభించింది. దర్యాప్తులో దోషులుగా తేలిన వారికి కఠిన శిక్ష పడేలా చూడటం అత్యవసరం. అత్యంత ఖండించదగిన ఈ ఘటనను ఒక అసాధారణమైన విషయంగా పరిగణించి, ఆలయ నిర్వహణ, కార్యకలాపాలలో ఉన్న లోపాలన్నింటినీ సరిదిద్దడానికి సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని ట్రస్టును కోరడం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సహా సమస్త హిందూ సమాజానికి సహజమైన ఆకాంక్ష. అయోధ్య ఆలయం పట్ల కోట్లాది మంది రామభక్తుల విశ్వాసం, శ్రద్ధ చెక్కుచెదరకుండా, దృఢంగా ఉండేలా చూడటానికి ఇది చాలా కీలకం. ప్రస్తుతం నెలకొన్న గందరగోళం, అనిశ్చితి తొలగిపోవాలి. ఈ విషయంలో, ఆలయ యాజమాన్యం, ప్రభుత్వం నియమించిన సిట్ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాయని మేము ఆశిస్తున్నాము. సరైన ఆర్థిక నిర్వహణ, లోపరహితమైన, పారదర్శక మైన నిర్వహణ వ్యవస్థలు, అలాగే స్వచ్ఛత, పవిత్రత, నిజమైన ధార్మికతతో కూడిన వాతావరణం ద్వారా శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ హిందూ సమాజం విశ్వాసాన్ని మరింత బలోపేతం చేస్తుందని మాకు పూర్తి నమ్మకం ఉంది. ఈ దురదృష్టకర సంఘటనను ఆసరాగా చేసుకుని హిందూ ధర్మాన్ని, సమాజాన్ని అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్న హిందూ-వ్యతిరేక, దేశ-వ్యతిరేక శక్తుల కుట్రలను తిప్పికొట్టాలని, అలాగే ఈ క్లిష్ట సమయంలో తగినంత సహనం, సంయమనాన్ని పాటించాలని యావత్ హిందూ సమాజానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పిలుపునిస్తోంది” అని పేర్కొన్నారు.

అదే మాటగా సర్‌సంఘచాలక్‌జీ

అయోధ్య రామాలయ విరాళాల చోరీ వ్యవహారంపై సర్ కార్యవాహ దత్తాత్రేయ హోసబలే జారీ చేసిన ప్రకటనతో పూర్తిగా ఏకీభవిస్తున్నాని ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ డాక్టర్ మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. జూలై ఐదవ తేదీన నాగపూర్‌లో ఒక కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం విలేకరులతో మాట్లాడుతూ “హోసబలేజీ విడుదల చేసిన ప్రకటన చూడండి... నా స్పందన కూడా అదే” అని తెలిపారు. ★

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
Managing Editor : Kurra Durga Reddy.

సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.

ఎం. శ్రీనివాస్ : సర్క్యులేషన్ ఇన్‌చార్జ్
040-27561453 / 9959997013

సంపాదక మండలితో సంప్రదింపుల కోసం
9959991304
(ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)

డిజైనర్ : చిగుళ్ల కుమార్

చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 సంవత్సర చందా రూ.850

జాగృతి వారపత్రికను **'మ్యాగజైన్ పోస్ట్'** ద్వారా పొందుటకు: **రూ.1,474 (850+624)**

బ్యాంకు ఖాతా వివరాలు

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

– సర్క్యులేషన్ ఇన్‌చార్జ్, జాగృతి

జాతీయ భద్రత విషయంలో ప్రపంచంలో ఏ దేశమూ వ్యవహరించనంత నిర్లక్ష్యంగా స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి దశాబ్దాలపాటు భారతదేశం వ్యవహరించిందనడంలో అతిశయోక్తి లేదు. ఆ నిర్లక్ష్య వైఖరికి నిలువెత్తు నిదర్శనం కశ్మీర్ సమస్య. 1947లో 24 నెలలపాటు జరిగిన యుద్ధంలో 2500 మంది సైనికులు అమరులై విజయం దిశగా ప్రయాణిస్తున్న సమయంలో నెహ్రూ ఈ సమస్యను ఐక్యరాజ్యసమితికి నివేదించడం బాధాకరం. ఈ స్వార్థ రాజకీయం కారణంగా ఈ రోజు పీఓకేగా పిలుస్తున్న ప్రాంతంలో మన భద్రతకు సంబంధించిన గిల్గిత్, బాల్టిస్తాన్ వంటి కీలకమైన ప్రాంతాలు ఉండిపోయాయి. 1840లో గిల్గిత్‌పై రష్యా దాడి చేసినపుడు ఆనాటి కశ్మీర్ రాజు రష్యా సైన్యాలను ఓడించడమే కాదు భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలను పసిగట్టడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. అందులో భాగంగానే శ్రీనగర్‌లో రష్యన్ భాషకు సంబంధించిన పాఠశాలను నెలకొల్పడం మన పాలకుల దూరదృష్టికి, మాతృభూమి రక్షణకు ఇచ్చిన ప్రాధాన్యతలకు నిలువెత్తు ఉదాహరణ ఇది. గిల్గిత్ నుండి రష్యాతో సహా చైనా, ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ సైనిక కదలికలను గమనించదగిన గొప్ప కీలక ప్రాంతం. ఈ విధంగా జమ్మూ-కశ్మీర్ ప్రాంతం మన దేశంలో ఒక భూభాగం మాత్రమే కాకుండా జాతీయ భద్రత దృష్ట్యా దేశానికి గుండెకాయ వంటిది.

అలాంటి కశ్మీర్ చరిత్రలో 1990వ దశకం అత్యంత సంక్లిష్టమైన కాలం. ఈ సమయంలో లోయలో ఉగ్రవాద కార్యకలాపాలు విజృంభించడం, వేర్పాటువాద ఉద్యమాలు బలపడడం, సామాన్య ప్రజల భద్రతపై ఆందోళనలు పెరగడం వంటి పరిణామాలు దేశభక్తులను తల్లడిల్లేటట్లుచేశాయి. ఈ కాలంలో జరిగిన అనేక హింసాత్మక ఘటనల్లో నర్సు సరళాభట్ హత్య కేసు ఒక నమూనా మాత్రమే. ఇలాంటివి లెక్కలేనన్ని జరిగాయి. దాదాపు 36 ఏళ్ల తర్వాత ఈ కేసులో దర్యాప్తు మళ్లీ వేగం పుంజుకోవడంతో ఇది మరోసారి చర్చకు వచ్చింది.

సరళాభట్ కశ్మీరీ పండిట్ కుటుంబానికి చెందిన యువతి. ఆమె శ్రీనగర్‌లోని షేర్-ఇ-కశ్మీర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో నర్సుగా పనిచేసేవారు. 1990

శాలివాహన 1948 శ్రీ పరాభవ నిజ జ్యేష్ఠ బహుళ చతుర్దశి

లోపలి పేజీలలో...



6లో

ముఖపత్ర కథనం

విశ్వవ్యాప్తం.. హిందుత్వం

ధారావాహిక నవల

44 గణపతిదేవుడు

– మత్తి భానుమూర్తి

20లో

చర్చ

భోజశాల తీర్పుకు అయోధ్య స్ఫూర్తి

26లో

జాగృతి

సంపాదకీయం

ఏప్రిల్‌లో ఆమెను తీవ్రవాదులు అపహరించి క్రూరంగా హత్య చేసినట్లు దర్యాప్తు సంస్థలు పేర్కొన్నాయి. ఈ ఘటన అప్పట్లో తీవ్ర సంచలనం సృష్టించింది. ముఖ్యంగా కశ్మీరీ పండిట్‌లలో భయాందోళనలు మరింత పెరగడానికి కారణమైన సంఘటనల్లో ఇది ఒకటిగా నిలిచింది.

కశ్మీర్‌లో ఆ సమయంలో జరిగిన హింస కారణంగా అనేకమంది సాధారణ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. కశ్మీరీ పండిట్ల వలసలు పెద్ద ఎత్తున అదే సమయంలో జరిగాయి. భద్రతా పరిస్థితుల కారణంగా వేలాది కుటుంబాలు తమ నివాస ప్రాంతాలను విడిచి వెళ్లాల్సి వచ్చింది.

కశ్మీరీపండిట్లలో చిగురిస్తున్న ఆశలు

సరళాభట్ హత్యకేసు ముందుకు సాగకపోవడానికి చాలాకాలం పాటు అప్పటి పరిస్థితులు, సాక్షుల భద్రతకు సంబంధించిన సమస్యలు, దర్యాప్తులో ఎదురైన సవాళ్లు కారణమయ్యాయి. తాజాగా జమ్మూ కశ్మీర్ ప్రత్యేక దర్యాప్తు సంస్థ(SIA) పాత ఆధారాలను పరిశీలించి ఛార్జ్‌షీట్ దాఖలు చేయడంతో కేసు మళ్లీ న్యాయ పరిధిలోకి వచ్చింది. ఈ కేసులో కొందరు వ్యక్తుల పేర్లు ప్రస్తావించ బడ్డాయి.

కశ్మీర్‌లో వేర్పాటువాద రాజకీయాలు, ఆయుధ పోరాటం, భారత ప్రభుత్వ విధానాలు, స్థానిక ప్రజల ఆకాంక్షలు వంటి అంశాలు దశాబ్దాలుగా చర్చకు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వేర్పాటువాద నాయకుల పాత్రపై కూడా భిన్నమైన అభిప్రాయాలు ఉన్నాయి. స్వార్థ రాజకీయ నాయకులు కొందరు తీవ్రవాదులను రాజకీయ ఉద్యమకారులుగా పేర్కొంటుండటం దురదృష్టకరం.

ఇటీవల రాష్ట్రప్రభుత్వం ప్రచురించిన 'పర్సనాలిటీస్ అండ్ లెజండ్స్ ఆఫ్ జమ్మూ & కశ్మీర్' అనే పుస్తకం మరోసారి కశ్మీర్ సమస్యను చర్చలలోకి తీసుకొచ్చింది. వేర్పాటువాద నాయకుడు మక్బూల్ భట్ తదితరులను 'షహీద్' (అమరవీరుడు) లేదా 'లెజండ్' (పురాణపురుషులు)గా చిత్రీకరించారని ఆరోపణలు తీవ్ర అభ్యంతరానికి దారితీసాయి. ఒక వ్యక్తి గురించి చరిత్రలో భిన్నమైన అభిప్రాయాలుండవచ్చు. కానీ భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా హింసాత్మక మార్గాలను ఎంచుకున్న వ్యక్తులను గొప్పవారిగా చూపిస్తే యువతకు తప్పుడు సందేశం అందే ప్రమాదముంది. మక్బూల్‌భట్ జమ్మూ కశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ వ్యవస్థాపకులలో ఒకరిగా వేర్పాటువాద రాజకీయాలలో ప్రముఖ పాత్ర పోషించాడు. తీవ్రమైన నేరారోపణల తరువాత అమరచంద్ హత్యకేసులో ఆయనకు 1984లో మరణశిక్షను అమలుచేయడం గమనార్హం.

సరళాభట్ కేసు కేవలం ఒక వ్యక్తి హత్యకు సంబంధించిన న్యాయ వ్యవహారం మాత్రమే కాదు. అది కశ్మీర్‌లో జరిగిన సంక్లిష్ట చరిత్రకు సంబంధించిన ఒక అధ్యాయం. ఈ చరిత్రను అర్థం చేసుకునేటప్పుడు బాధితుల వేదనను గుర్తించడం ఎంత అవసరమో, అదే సమయంలో న్యాయ ప్రక్రియను గౌరవించడం కూడా అంతే ముఖ్యం.

సరళాభట్ కేసు మనకు ఒక ముఖ్యమైన అంశాన్ని గుర్తు చేస్తుంది. ఏ ప్రాంతంలోనైనా హింసకు ఎక్కువగా నష్టపోయేది సాధారణ ప్రజలే. ఉగ్రవాదం, రాజకీయ హింస, చివరకు మానవ జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయి. బాధితులకు న్యాయం చేయడం, నిజాలను వెలికితీయడం, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడంలో దర్యాప్తు సంస్థల కీలకమైనది. అంతకన్న ముఖ్యమైన విషయం ఏమిటంటే ఆ దర్యాప్తు సంస్థలు, స్వేచ్ఛాయుత వాతావరణంలో పనిచేసేటట్లు చూడాల్సిన బాధ్యత భారత ప్రభుత్వంపైనే ఉంటుంది. నేటి కేంద్ర ప్రభుత్వం ఆ దిశలో ముందుకెళుతుందని ఆశిద్దాం. ★

38లో

కథ

చంద్రుడిపై నీడలు

- డాక్టర్ చిత్తర్వు మధు

అందరికీ ఉపాధి 'జీ రామ్ జీ' లక్ష్యం (ఆంధ్రప్రదేశ్)	-	14
అధికార విపక్షాల సవాళ్ల 'నాటకాలు' (తెలంగాణ)	-	16
జయహో.. జగన్నాథ!! (ప్రత్యేక వ్యాసం)	-	19
ట్రంప్‌కు సుప్రీంకోర్ట్ మరో షాక్! (అంతర్జాతీయం)	-	24
జీవనపర్యంతం భారత్ ఐక్యత, పురోగతికి అంకితం (నివాళి)	-	28
తెలుగు రాజులేలిన శ్రీలంకకు ఇదే ఆయుధం (గళమెత్తిన గతం)	-	30
విశ్వాసం కోల్పోతున్న గ్రామసభలు (జాతీయం)	-	32
మూర్తిభవించిన ఆదర్శం 'చిలుకూరి' (ఆర్ఎస్ఎస్-100)	-	34
స్వామి వివేకానంద - భారతీయ యువత (యువవాణి)	-	44
భారత 'సుడిగాలి రన్నర్' గురిందర్ వీర్! (క్రీడ)	-	43
బాలజాగృతి	-	46
వివాదాలకు శుభం కార్డు పడేనా!? (సినిమా)	-	50

విశ్వవ్యాప్తం..

అమెరికాలోని జార్జియా రాష్ట్రం హిందూ వ్యతిరేక ద్వేషాన్ని ఖండిస్తూ ఒక చారిత్రాత్మక తీర్మానాన్ని ఇటీవల ఆమోదించింది. ఈ సందర్భంగా భారతీయసంతతికి చెందిన అమెరికా దేశస్థులను ఉద్దేశించి అమెరికా కాంగ్రెస్ సభ్యుడు శాన్‌ఫోర్డ్ బిషప్ ప్రసంగిస్తూ, హిందూ వ్యతిరేక ద్వేషాన్ని ఖండిస్తూ తీర్మానాన్ని ఆమోదించిన మొట్టమొదటి అమెరికా రాష్ట్రంగా జార్జియా నిలిచిందని పేర్కొన్నారు. మనం హిందూ వ్యతిరేక భావజాలానికి వ్యతిరేకంగా గట్టిగా నిలబడాలి అని అన్నారు. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ భార్య ఉషా వాన్స్ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన గురించి ఒక హిందువుగా చెప్పుకోవడానికి తానెంతో గర్విస్తానని తెలిపారు. తాను బలమైన హిందూ కుటుంబంలో పెరిగానని చెప్పారు. మతం మార్చుకోవాల్సిన అవసరం కానీ, భావన కానీ తనకు ఎప్పుడూ రాలేదని ఆమె స్పష్టం చేశారు. ఇటీవల చోటు చేసుకున్న సంఘటనల్లో ఒకటి హిందూ వ్యతిరేక ద్వేషాన్ని ఖండిస్తూ జార్జియా రాష్ట్రం తీర్మానం చేయడమైతే మరొకటి హిందుత్వం పట్ల ప్రగాఢమైన విశ్వాసాన్ని, ఆత్మాభిమానాన్ని అమెరికా ఉపాధ్యక్షుడి సతీమణి బహిరంగంగా ప్రకటించడంగా ఉంది. ఈ రెండు సంఘటనలూ చాలా ముఖ్యమైనవి. నేటి అంతర్జాతీయ సమాజానికి దిక్సూచి లాంటివి. నిజానికి, హిందుత్వంకు సంబంధించి ప్రపంచవ్యాప్తంగా ఒక బహుముఖమైన, భిన్నమైన చర్చ జరుగుతోంది. పాశ్చాత్య దేశాలలో, ఐక్యరాజ్యసమితిలో భారతదేశానికి పెరుగుతున్న దౌత్య, ఆర్థిక పలుకుబడితో పాటు, వసుధైవ కుటుంబకం అనే సార్వత్రిక విలువల ద్వారా మానవాళిలో అత్యధికం హిందుత్వంకు సమున్నతమైన గౌరవాన్ని అందిస్తున్నారు.

ఇదే సమయంలో వామపక్ష భావజాలం కలిగిన అనేక వర్గాలు, మీడియా సంస్థలు హిందుత్వంపై ప్రతికూల ప్రచారాన్ని సృష్టించే ప్రయత్నాల్లో నిరంతరం నిమగ్నమై ఉంటున్నాయి. ఇటీవల పశ్చిమబెంగాల్ ఎన్నికల ఫలితాలు వీటికి కంటగింపుగా మారాయి. మే 22న "హిందుత్వం అంటే ఏమిటి.. ఈ రాజకీయ ఉద్యమ మూలాలు ఏమిటి?" అనే శీర్షికతో అల్‌జజీరా ఒక కథనాన్ని ప్రచురించింది. ఈ కథనంలో హిందుత్వకు వ్యతిరేకంగా చేసిన వాదనలు, 'హిందుత్వ' అనే పదాన్ని 1923లో వినాయక్ దామోదర్ సావర్కర్ మొదటిసారిగా ఉపయోగించారనే అంచనాపై ఆధారపడి ఉన్నాయి. ది న్యూయార్క్ టైమ్స్, ది గార్డియన్, అల్‌జజీరా వంటి మీడియా సంస్థలు భారతదేశం ఒక రకమైన హిందూ జాతీయవాదం వైపు పయనిస్తోందని, దానివల్ల ప్రజాస్వామ్యం, బహుళత్వం ప్రమాదంలో పడతాయనే ఒక కథనాన్ని వండి వడ్డించడానికి నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటాయి.

వాస్తవానికి హిందుత్వంపై జరిగే చర్చలో ఆరోపణలు అధికంగా ఉంటాయే తప్ప స్పష్టత ఇసుమంత కూడా ఉండదు. ఒక నగరంలో ఏదైనా నేరపూరిత సంఘటన జరిగిందనుకుందాం. ఆ సంఘటనకు మొత్తం నగరాన్నే బాధ్యులను చేయడం సమంజసం కాదు. అదేవిధంగా కేవలం ఒక సంఘటన లేదా అతివాదుల చర్యల ఆధారంగా మొత్తం హిందూ సమాజాన్ని లేదా దాని సాంస్కృతిక సంప్రదాయాన్ని నిందించినట్లయితే, ఆ చర్చ తన అసలు ఉద్దేశం నుంచి పక్కదారి పడుతుంది. ఏదైనా గంభీరమైన చర్చ ఒక నిర్వచనంతోనే మొదలవుతుంది. చర్చనీయాంశం 'హిందూ ధర్మం' అయితే, అలాంటి ఒక చర్చ ధార్మికమైన, తాత్విక కోణాలపై ఆధారపడి ఉండాలి. అదే 'హిందుత్వం' గురించి అయితే దాని చారిత్రక, సాంస్కృతిక, సైద్ధాంతిక

హిందుత్వం

అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఒకవేళ విషయం ఏదైనా రాజకీయ పార్టీ లేదా సంస్థకు సంబంధించినదైతే, దానిపై చేసే విశ్లేషణ రాజకీయ ప్రాతిపదికన ఉండాలి. అయితే, వీటన్నింటినీ కలిపి గందరగోళం సృష్టించినప్పుడే సమస్య తలెత్తుతుంది.

2021లో 'డిస్‌మాంట్లింగ్ గ్లోబల్ హిందుత్వం' (DGH) పేరుతో ఒక అంతర్జాతీయ ఆన్‌లైన్ సదస్సు జరిగింది. వివిధ విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థలకు చెందిన అధ్యాపకులు, పరిశోధకుల బృందం దీనిని ఏర్పాటు చేసింది. స్టాన్‌ఫోర్డ్, హార్వర్డ్, ప్రిన్స్‌టన్, యూనివర్సిటీ ఆఫ్ చికాగో, కార్నెల్, న్యూయార్క్ యూనివర్సిటీ వంటి 50కి పైగా విశ్వవిద్యాలయాల విభాగాలు, కేంద్రాలు ఈ కార్యక్రమానికి సహ-ప్రాయోజకులుగా వ్యవహరించాయి. ఈ సందర్భంలో హిందుత్వాన్ని అధిక సంఖ్యాకవాదానికి రూపంగా, అల్పసంఖ్యాక వర్గీయుల హక్కులకు ముప్పుగా చిత్రీకరించారు. అలా ప్రతిపాదించినవారు తాము చేపట్టిన చర్చను ఒక సైద్ధాంతికమైన, విద్యాపరమైన చర్చగా నమ్మబలికారు. అయితే ఇక్కడ విమర్శ జరిగిందన్నది ముఖ్యం కాదు. దానికి బదులుగా భారతీయ నాగరికత, హిందూ భావధార, సాంస్కృతిక అస్తిత్వానికి సంబంధించిన చర్చ, వాదోపవాదాల పరిధి ప్రపంచస్థాయిలో నిరంతరాయంగా విస్తరిస్తోందని ఇటువంటి సంఘటనలు సూచిస్తున్నాయి.

నేటి ప్రపంచం ఒకప్పటిలా లేదు. ఆలోచనలు ఇకపై దేశ సరిహద్దులకు పరిమితం కానేకావు. విశ్వవిద్యాలయ పరిశోధనలు, అంతర్జాతీయ సంస్థల నివేదికలు, మీడియా చర్చలు, డిజిటల్ వేదికలపై ప్రచారాలు, ప్రవాస సమాజాలలోని సంభాషణలు అన్నీ కలిసి ఒక ప్రపంచవ్యాప్త చర్చను రూపొందిస్తున్నాయి. తత్ఫలితంగా ఏదైనా భావజాలం, అస్తిత్వం లేదా సాంస్కృతిక నమూహం గురించిన అభిప్రాయాలు కేవలం స్థానికంగానే మిగిలిపోవు. అవి అంతర్జాతీయ సమాజం దృష్టికి వస్తున్నాయి. కనుక ఏదైనా వేదికపై హిందుత్వాన్ని ఒక నిర్దిష్ట దృక్పథంతో ప్రస్తావించినప్పుడు, దాని ప్రభావం కేవలం ఆ సభా ప్రాంగణానికే పరిమితం కాదని గుర్తుంచుకోవాలి. అక్కడ ప్రస్తావించిన విషయాలు వ్యాసాలుగా రూపాంతరం చెందుతాయి. ఆ వ్యాసాలు చర్చలకు దారితీస్తాయి. ఆ చర్చలు సోషల్ మీడియాకు చేరతాయి. క్రమంగా అవి ఒక స్థిరమైన అభిప్రాయం లేదా దృక్పథంగా మారిపోతాయి.

లక్ష్యంలో స్పష్టత అవసరం

విమర్శకు గురయ్యే అంశం లేదా లక్ష్యం స్పష్టమైన నిర్వచనానికి నోచుకోనప్పుడు హిందుత్వంపై జరిగే చర్చ గందరగోళానికి దారి తీస్తుంది. ఉదాహరణకు, ఏదైనా ప్రభుత్వ విధానంపై ప్రశ్న తలెత్తినప్పుడు, ప్రభుత్వం సమాధానం చెప్పేలా చూడాలి. ఒక రాజకీయ పార్టీ తీసుకున్న నిర్ణయంపై అభ్యంతరం ఉంటే, దానిని రాజకీయ కోణంలోనే పరిశీలించాలి. ఒక సంస్థ కార్యకలాపాలపై చర్చ జరుగుతున్నప్పుడు, ఆ సంస్థే చర్చకు కేంద్ర బిందువుగా ఉండాలి. కానీ వీటన్నింటినీ కలిపేసినప్పుడు ఆ చర్చ స్వభావమే మారిపోతుంది. హిందుత్వ అనేది వేల సంవత్సరాలుగా పరిణామం చెందిన ఒక పరంపరాగతమైన సంప్రదాయం, జీవనవిధానంగా వర్ధిల్లుతున్నది. అత్యధికులు హిందుత్వాన్ని ఒక సాంస్కృతిక నాగరికతావరమైన అస్తిత్వంగా భావిస్తుండగా, కొందరు విమర్శకులు దీనిని ఒక రాజకీయ సిద్ధాంతంగా నిర్వచిస్తుంటారు. అదేవిధంగా, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ ఎస్ ఎస్) అనేది ఒక సంస్థ. భారతీయ జనతా పార్టీ అనేది ఒక రాజకీయ పార్టీ. భారత ప్రభుత్వం ఒక రాజ్యాంగ బద్ధమైన వ్యవస్థ. వీటిలో ప్రతిదానికీ ఒక ప్రత్యేక స్వభావం, పాత్ర ఉన్నాయి. వీటిలో ఒకదానికి సంబంధించిన విమర్శను మరొక దానికి అన్వయించినప్పుడు సమస్య తలెత్తుతుంది.

'హూ ఈజ్ ఎ హిందూ?' (Who Is a Hindu?) అనే తన పుస్తకంలో, స్వాతంత్ర్య వీర సావర్కర్ హిందుత్వం అనేది కేవలం ఒక పదం మాత్రమే కాదని, అదొక ఇతిహాసమని పేర్కొన్నారు. హిందూ సమాజాన్ని తీర్చిదిద్దిన సాంస్కృతిక, సామాజిక, జాతీయ అంశాలన్నింటి సమ్మేళనమే హిందుత్వం. 1995లో, రమేష్ యశ్వంత్ ప్రభు వర్సెస్ ప్రభాకర్ కుంటేలి కేసులో 'హిందుత్వం'ను విశ్లేషిస్తూ భారత సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.

హిందుత్వం, హిందూ ధర్మాన్ని సంకుచిత మతతత్వ దృక్పథంతో చూడకూడదని జస్టిస్ జె.ఎస్.వర్మ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. భారతీయ యవనికపై హిందుత్వం అనే పదం జీవన విధానాన్ని, సాంస్కృతిక దృక్పథాన్ని సూచిస్తుందని

హిందుత్వం గురించి తెలుసుకో..!

- హిందూఫోబియా లేదా హిందూ వ్యతిరేక ద్వేషం అనేది హిందూ అస్తిత్వం, ఆరాధనా పద్ధతులు, దేవీదేవతలు, ధర్మగ్రంథాలు, దేవాలయాలు, చిహ్నాలు లేదా హిందూ సమాజం పట్ల చూపించే పక్షపాతం, అవమానం, ఎగతాళి, తప్పుడు చిత్రీకరణ, వ్యవస్థాగత వివక్ష లేదా హింసాత్మక ద్వేషాన్ని సూచిస్తుంది.
- హిందువులకు సంబంధించిన ప్రతి విమర్శ పట్ల ఆగ్రహం వ్యక్తం చేయడం సరికాదు. కానీ, వ్యవస్థాగతమైన అవమానాలను, ద్వంద్వ ప్రమాణాలను సాధారణ విమర్శలుగా అంగీకరించడం కూడా తప్పే అవుతుంది.
- ప్రపంచవ్యాప్తంగా హిందువుల జనాభా సుమారు 120 కోట్లు. దీని అర్థం హిందూ సమాజం ఇకపై కేవలం భారతదేశానికే పరిమితమైన ధార్మిక-సాంస్కృతిక సమాజం మాత్రమే కాదు. అది ప్రపంచవ్యాప్త ఉనికిని కలిగిన ఒక శక్తిమంతమైన, ప్రభావవంతమైన నాగరిక సమాజంగా కూడా అవతరించింది. అందువల్ల, హిందూ అస్తిత్వం, హిందుత్వ చుట్టూ ఉన్న చర్చను సమగ్రంగా అర్థం చేసుకోవడం, సమాధానం ఇవ్వడం చాలా అవసరం. ఎందుకంటే దాని ప్రభావం భారతదేశ సరిహద్దులను దాటి విస్తరించి ఉంది కాబట్టి.
- ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని గుర్తించడం అనేది భారతీయ నాగరికత సంప్రదాయానికి ప్రపంచవ్యాప్తంగా లభించిన ఆమోదానికి నిదర్శనం. ఆరోగ్యం, సమతుల్యత, స్వీయ-క్రమశిక్షణ కోసం యోగాను ప్రపంచం ఒక విశ్వవ్యాప్త ఆచరణగా స్వీకరించింది. హిందూ విశ్వాసం, సంప్రదాయంలో తప్ప ఇటువంటి విశ్వజనీనత, "సర్వే భవంతు సుఖినః" (అందరూ సుఖంగా ఉండాలి) అనే భావన మరెక్కడా కనిపించదు గాక కనిపించదు.
- భారతదేశం అధ్యక్షత వహించిన జి-20 సదస్సుకు ఇతివృత్తంగా "ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు" (One Earth, One Family, One Future) ఉంది. ఇది "వసుధైవ కుటుంబకం" అనే భారతీయ భావన నుండి ప్రేరణ పొందినది. నేటి ప్రపంచ దౌత్యరంగంలో భారతీయ నాగరికతా భావనలకు లభిస్తున్న స్థానానికి ఇది నిదర్శనంగా నిలుస్తుంది.
- అమెరికా, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా, ఐరోపా దేశాలలో భారతీయ మూలాలున్న ప్రజల సంఖ్య పెరుగుతుండటంతో, హిందూ అస్తిత్వానికి సంబంధించిన చర్చ ఇకపై కేవలం భారతదేశ అంతర్గత చర్చలకే పరిమితం కాలేదు. విదేశాలలో స్థిరపడిన హిందూ సమాజం దేవాలయాలు, పండుగలు, భాష, కుటుంబ వ్యవస్థలు, యోగా, భారతీయ వంటకాల సంస్కృతి ద్వారా తన అస్తిత్వాన్ని బహిరంగంగా చాటుకుంటోంది.
- అమెరికా సంయుక్త రాష్ట్రాలలో భారతీయ మూలాల ప్రజల జనాభా 50 లక్షలకు పైగా ఉంటుందని అంచనా. అక్కడ అత్యంత విద్యావంతులుగా, ఆర్థికంగా విజయవంతమైన వలస సమూహాలలో వీరు కూడా ఉన్నారు. తత్ఫలితంగా అమెరికా విశ్వవిద్యాలయాలు, మీడియా, చట్టసభలలో హిందూ అస్తిత్వంపై జరుగుతున్న చర్చలు ఈ వర్గంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంటాయి.
- హిందూ సమాజంపై జరిగే విమర్శలలో కుల వ్యవస్థకు సంబంధించిన అంశం తరచుగా ప్రస్తావనకు వస్తుంటుంది. దీనిని కాదనడం సమంజసం కాదు. అయితే హిందూ సమాజంలోనే స్వీయసంస్కరణకు సంబంధించిన సుదీర్ఘ సంప్రదాయం ఉందన్న విషయాన్ని కూడా గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బుద్ధుడు, కబీర్‌దాస్, సంత్ రవిదాస్, చైతన్యప్రభు, నారాయణగురు, స్వామి దయానంద సరస్వతి, మహాత్మా గాంధీ, డాక్టర్ అంబేద్కర్ వంటి మహనీయులు బలమైన సామాజిక సంస్కరణ సంప్రదాయాన్ని నెలకొల్పారు.
- నేడు మహానగరాలలో, మెట్రోలు, బస్సుల వంటి ప్రజా రవాణా వ్యవస్థల్లోనూ, హోటళ్లు, ఆసుపత్రుల్లోనూ, అలాగే బహిరంగ తాగునీటి కేంద్రాలు, యాత్రికుల విశ్రాంతి గృహాలు, దేవాలయాల్లోనూ కుల వ్యవస్థకు సంబంధించిన రుగ్మత, వైపరీత్యం కనుమరుగయ్యాయి.
- భారతీయ సంప్రదాయంలో ఆత్మవిమర్శ, చర్చ, తత్వచింతన, సంస్కరణ, సామాజిక పునర్నిర్మాణాల అవిచ్ఛిన్న ప్రవాహం కొనసాగుతూ వచ్చింది. ఇలాంటి భారతీయ సంప్రదాయమే హిందూ సంప్రదాయంగా విరాజిల్లుతున్నది.

తెలిపింది.

మాట నుండి నింద వరకు..

సార్వజనిక జీవితంలో మాటలు కేవలం మాటలుగా మాత్రమే మిగిలిపోవు. కాలక్రమేణా అవి అర్థాన్ని సంతరించుకుంటాయి. భావోద్వేగాలను రేకెత్తిస్తాయి. రాజకీయ, సామాజిక ప్రభావాలను కలిగిస్తాయి. ఒక భావనను లేదా అస్తిత్వాన్ని సమాజం ఏ విధంగా చూస్తుందనేది కేవలం వాస్తవాల ద్వారానే కాకుండా, దాని గురించి చర్చించడానికి ఉపయోగించే భాష మీద కూడా ఆధారపడి ఉటుంది. ఒక పదాన్ని వివాదాస్పదంగా మార్చడంలో ఒక ప్రక్రియ ఇమిడి ఉంటుంది. వివాదాన్ని సృష్టించాలనుకునేవారు మొదటగా తమకు పనికి వచ్చే పదాన్ని ఎంపిక చేసుకుంటారు. ఆ తర్వాత దానిని ఏదైనా నైతిక ముప్పు, సామాజిక సమస్య లేదా రాజకీయ భయంతో ముడిపెడతారు. ఆ ముప్పు వాస్తవమేనని నిరూపించడానికి నిర్దిష్ట సంఘటనలను, ఉదాహరణలను తెరపైకి తీసుకొని వస్తారు. క్రమంగా, ఈ ఉదాహరణలను ఒక విస్తృతమైన ధోరణికి లేదా సరళికి సంబంధించిన సాక్ష్యాలుగా చూపించడం మొదలుపెడతారు. ఈ ప్రక్రియ ఇలా కొనసాగుతుండగా విశ్వవిద్యాలయాలు, పరిశోధనా పత్రాలు, మీడియా చర్చలు, డిజిటల్ వేదికల ద్వారా అదే భావన విస్తృత ప్రజానీకానికి చేరుతుంది. నిరంతర పునరావృతం వల్ల, ఆ భావన సామాన్య అవగాహనలో ఒక భాగంగా మారుతుంది. ఫలితంగా చాలా మంది మూలాన్ని అధ్యయనం చేసినా, చేయకపోయినా, ఆ భావనను అదే కోణంలో చూడటం ప్రారంభిస్తారు. ఆరోగ్యకరమైన చర్చలో వాస్తవాలకు ప్రథమ ప్రాధాన్యం ఉంటుంది, ఆ తర్వాతే నిర్ధారణలు వస్తాయి. అయితే, వాస్తవాల కంటే ముందే నిర్ధారణకు వచ్చినప్పుడు, భావజాలం, పక్షపాతానిదే పైచేయి అవుతుంది.

సమంజసమైన విమర్శ

హిందుత్వాన్ని విమర్శించేవారు తరచుగా అనేక ప్రశ్నలను లేవనెత్తుతుంటారు. హిందుత్వానికి సంబంధించిన విమర్శలు, బహిరంగ చర్చలను వాస్తవికత, సమతుల్యత, నిష్పాక్షికత వంటి ప్రమాణాల ఆధారంగానే అంచనా వేయాలి. ప్రజాస్వామ్యంలో విమర్శ అత్యవసరమైనది. సమాజం, ప్రభుత్వం, సంస్థలు, భావజాలాలు ప్రశ్నలు ఎదుర్కొన్నప్పుడు మాత్రమే అవి మెరుగుపడతాయి. కనుక విమర్శ అనేది సర్వసాధారణమైన విషయమే. కాకపోతే ఆ విమర్శ చేసే విధానం, దాని వెనుక ఉద్దేశం ప్రశ్నార్థకమవుతున్నది. ఒక సామాజిక వర్గం కులపరమైన వివక్ష సమస్యను ఎదుర్కొంటున్నట్లయితే, ఆ అంశంపై చర్చ జరగాలి. ఎక్కడైనా మహిళల హక్కులకు భంగం వాటిల్లుతుంటే దానిపై ప్రశ్నలు లేవనెత్తాలి. ఏదైనా అల్పసంఖ్యాక వర్గం అభద్రతాభావానికి లోనైతే ఆ విషయాన్ని కూడా పరిశీలించాలి. ఇవన్నీ సమంజసమైన విమర్శ పరిధిలోకి వస్తాయి. అయితే కేవలం కొన్ని సంఘటనల ఆధారంగా ఒక సమూహంపై కచ్చితమైన తీర్పు ఇచ్చినప్పుడు పరిస్థితి మారుతుంది. ప్రతి నాగరికత, దేశం లేదా సమాజంలో మంచి చెడులు రెండూ ఉంటాయి. కేవలం ప్రతికూల ఉదాహరణల ఆధారంగా ఒక సమూహం మొత్తాన్ని దోషిగా ముద్ర వేస్తే, అది కేవలం విమర్శగా మిగిలిపోదు. ప్రపంచమంతటా విస్తరించే ఒక ఆరోపణగా రూపాంతరం చెందుతుంది.

ఒక కథనం ఎలా వ్యాపిస్తుంది?

హిందుత్వకు సంబంధించిన అభిప్రాయాలను,

చర్చలను అర్థం చేసుకోవాలంటే, సమాజంలో అవి ఏయే మాధ్యమాలు, ప్రక్రియల ద్వారా విస్తృతంగా ప్రచారం అవుతున్నాయో పరిశీలించడం కూడా అత్యవసరం. ఏ ప్రధాన భావన అయినా రాత్రికి రాత్రే సమాజంలో స్థిరపడిపోదు. దాని వెనుక వివిధ స్థాయిలలో పనిచేసే ప్రక్రియలు ఉంటాయి. ఒక విశ్వవిద్యాలయంలో ఒక నిర్దిష్ట భావజాలం లేదా సామాజిక సమూహానికి సంబంధించిన ఒక నిర్దిష్ట ముగింపును తెలియజేసే పరిశోధనా పత్రం ప్రచురితమైందనుకుందాం. మొదట్లో దీనిని కొద్దిమంది మాత్రమే చదువుతారు. అయితే, అదే భావన మీడియా కథనాల్లో కనిపించడం, టీవీ చర్చల్లో చోటు చేసుకోవడం, సోషల్ మీడియాలో చిన్న వీడియోలు, పోస్టుల రూపంలో విస్తృతంగా వ్యాపించడం మొదలైనప్పుడు దాని ప్రభావం పెరుగుతూ వస్తుంది. అందుకే, ఒక కథనం లేదా భావనాశక్తి కేవలం దానిలోని ఆలోచనలలోనే కాకుండా, దానిని వ్యాప్తి చేసే విధానాలలో కూడా ఇమిడి ఉంటుంది. నేడు విశ్వవిద్యాలయాలు, మీడియా సంస్థలు, డిజిటల్ వేదికలు, సామాజిక సంస్థలు, ప్రభావవంతమైన వక్తలు, అంతర్జాతీయ నెట్‌వర్క్‌లు, ప్రవాస సమాజాలు అన్నీ ఒక భావనను వ్యాప్తి చేయడంలో కీలక పాత్ర పోషించగలవు. ఏ భావన కూడా ఒంటరిగా ప్రయాణించదు. అది వివిధ మాధ్యమాల ద్వారా ప్రయాణించే కొద్దీ మరింత ప్రభావవంతంగా మారుతుంది.

యువత - క్యాంపస్ ప్రపంచం

హిందుత్వ, సాంస్కృతిక అస్తిత్వం, నాగరికతా వారసత్వానికి సంబంధించిన చర్చల ప్రభావం తరచుగా యువతపైనే అత్యంత తీవ్రంగా కనిపిస్తుంది. ఏ సమాజ భవిష్యత్తునైనా విశ్వవిద్యాలయాలు, యువతే తీర్చిదిద్దుతాయి. అందుకే అస్తిత్వం, చరిత్ర, సంస్కృతికి సంబంధించిన చర్చలు యువతపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతాయి. నేడు అనేక విద్యాసంస్థల ప్రాంగణాల్లో ధర్మం, జాతీయత, అస్తిత్వం, సంస్కృతికి సంబంధించి తీవ్రమైన చర్చలు జరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో యువత తరచుగా ఒత్తిడికి లోనవుతుంటారు.కొంతమంది యువతీయువకులు తమ సాంస్కృతిక గుర్తింపు గురించి మాట్లాడటానికి సంకోచిస్తుంటారు. తమ సంప్రదాయాలు లేదా నాగరికతా వారసత్వం గురించి సానుకూలంగా మాట్లాడితే, తమను ఏదో ఒక నిర్దిష్ట రాజకీయ వర్గానికి చెందినవారిగా ముద్ర వేస్తారేమోనని వారు భయపడతుంటారు. మరోవైపు, మరికొందరు యువకులు ప్రతి విమర్శనూ శత్రుపూరిత చర్యగా భావించి, అతిగా, దూకుడుగా స్పందిస్తుంటారు. ఈ రెండు పరిస్థితులూ సమస్యలను సృష్టిస్తాయి. మొదటిది ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తే, రెండవది చర్చకు ఉన్న అవకాశాన్ని తగ్గిస్తుంది. వీటికి మధ్య ఉండే మార్గమే నరైనది. యువత తమ సంప్రదాయాలపై అవగాహన కలిగి ఉండటంతో

అమృతవాక్కులు

హిందుత్వం అనేది కేవలం ఒక పదం కాదు. అది ఒక ఇతిహాసం. హిందూ సమాజ నిర్మాణానికి ఉపకరించిన సమస్త సాంస్కృతిక, సామాజిక, జాతీయవాద తత్వాల సమ్మేళనమే హిందుత్వం.

- స్వాతంత్ర్యవీర సావర్కర్ (హూ ఈజ్ ఏ హిందూ పుస్తకం నుంచి)

హిందుత్వం అనేది ఒక సంప్రదాయనికి పెట్టిన పేరు కాదు. అది భారతదేశపు ఆత్మ. భారతదేశపు సాంస్కృతిక వ్యక్తిత్వం, ఐతిహాసిక అనుభవాల వ్యక్తీకరణే హిందుత్వం.

- బిపిన్ చంద్రపాల్, స్వాతంత్ర్య సేనాని, పాత్రికేయులు (ద సోల్ ఆఫ్ ఇండియా పుస్తకం నుంచి)

మన జాతీయతకు సనాతనధర్మమే ఆధారం. భారతీయ జీవనం, ఆత్మ ఈ ధర్మంలోనే నిక్షిప్తమై ఉన్నాయి. భారత్ భవిష్యత్తుకు అవసరమైన శక్తి కూడా దీని నుంచే లభ్యమవుతుంది.

- మహర్షి అరవింద్, ప్రసిద్ధ దార్శనికులు (1909లో చేసిన ప్రసంగం నుంచి)



హిందూ ధర్మం, దాని తత్వ వికాసం ఎప్పటికప్పుడు సాధువులు, ధార్మిక సంస్కర్తలు హిందూ భావధార, ఆచారాల నుండి అవినీతి, మూఢనమ్మకాలను తొలగించడానికి ప్రయత్నించారని, ఆ ప్రయత్నం శాఖల ఏర్పాటుకు దారితీసింది. బుద్ధుడు బౌద్ధమతాన్ని ప్రారంభించారు. మహావీరుడు జైనమతాన్ని స్థాపించారు. బసవుడు లింగాయత స్థాపకుడయ్యారు. జ్ఞానేశ్వర్, తుకారాం వార్‌కారి సంప్రదాయాన్ని ప్రారంభించారు. గురునానక్ సిక్కుమతానికి స్ఫూర్తినిచ్చారు. దయానంద ఆర్య సమాజాన్ని స్థాపించారు.చైతన్యుడు భక్తి సంప్రదాయాన్ని ప్రారంభించారు. రామకృష్ణ, వివేకానందుల బోధనల ఫలితంగా, హిందూ ధర్మం దాని అత్యంత ఆకర్షణీయమైన ప్రగతిశీల, గతిశీల రూపంలో వికసించింది. మనం వారి వారి అభిప్రాయాలలో కొంత భిన్నత్వాన్ని గమనిస్తాము. కానీ ఆ భిన్నత్వంలో ఒక రకమైన సూక్ష్మమైన, వర్ణించలేని ఐక్యత ఉంది. అది వారిని విశాలమైన, హిందూ ధర్మం పరిధిలోనే ఉంచుతుంది.

- డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, భారత ద్వితీయ రాష్ట్రపతి

SUDHAKAR
PIPES AND FITTINGS

50+ years OF LEGACY SUDHAKAR GROUP

తరతరాల విశ్వాసం,
నేటి ఉత్తమ ఎంపిక

సుధాకర్ పైప్స్ & ఫిట్టింగ్స్

sudhakarind.com
info@sudhakarind.com
Toll Free : 1800 120 000 066

Sudhakar Group
#BUILT FOR BETTER

పాటు, ఆధునిక ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగం పట్ల కూడా అవగాహన కలిగి ఉండాలి. విమర్శకు-ద్వేషానికి, వాస్తవాలకు-ప్రచారానికి మధ్య ఉన్న తేడాను వారు తెలుసుకోవాలి. అలాగే ఒక భావజాలాన్ని విశ్లేషణాత్మకంగా ఎలా పరిశీలించాలో కూడా వారికి తెలిసి ఉండాలి.

ద్వంద్వ ప్రమాణాల సవాల్

హిందుత్వానికి సంబంధించిన చర్చలు, విమర్శలను అర్థం చేసుకోవడానికి, ఇతర ఏ భావజాలం, సమాజం లేదా వర్గం విషయంలోనైనా విమర్శకులు అనుసరించే న్యాయపరమైన ప్రాథమిక ప్రమాణాన్నే దీనికి కూడా వర్తింపజేయాలి.న్యాయానికి సంబంధించిన అత్యంత ముఖ్యమైన సూత్రం ఏకరీతి ప్రమాణాన్ని పాటించడం. ఒక నియమం సరైనదని భావించినట్లయితే, అది అందరికీ సమానంగా వర్తించాలి. మానవ హక్కులు, ప్రజాస్వామ్యం, నైతికతకు సంబంధించిన చర్చలలోనూ ఇదే సూత్రం వర్తిస్తుంది. వేర్వేరు వర్గాల పట్ల ఒకే ప్రమాణాన్ని భిన్నంగా అమలు చేసినప్పుడు సమస్యలు తలెత్తుతాయి. ఒక సమాజంలోని లోపాలను నిరంతరం ఎత్తిచూపుతూ, ఇతర సమాజాలలో ఉండే అటువంటి సమస్యల విషయంలో మౌనం వహిస్తే అది సహజంగానే న్యాయబద్ధతకు సంబంధించిన ప్రశ్నలు తలెత్తడానికి దారి తీస్తుంది.ఈ వాదన ఎవరి తప్పులనైనా కప్పిపుచ్చడానికి ఉద్దేశించినది కాదు. ఏదైనా సమస్య ఉంటే దాని గురించి చర్చించాలి. అయితే, అందరికీ ఒకే విధమైన ప్రమాణాలు వర్తించినప్పుడు మాత్రమే నిష్పాక్షికమైన చర్చ సాధ్యమవుతుంది. కాబట్టి ఏ ప్రధాన చర్చలోనైనా, అన్ని పక్షాలనూ ఒకే కొలమానంతో అంచనా వేస్తున్నారా లేదా అని పరిశీలించడం అత్యవసరం.

తులనాత్మక పరీక్ష అవసరం

హిందుత్వానికి సంబంధించిన చర్చలలో పాల్గొనేటప్పుడు లేదా దానిని విశ్లేషించేటప్పుడు



విస్తృతమైన, తులనాత్మక దృక్పథాన్ని అవలంబించడం అత్యవసరం. తద్వారా కేవలం పాక్షిక సమాచారం ఆధారంగానే నిర్ధారణలకు రాకుండా ఉండవచ్చు. ఏదైనా భావన, సంప్రదాయం లేదా సమాజం విమర్శకు గురైనప్పుడు, దానిని ఒక విస్తృత సందర్భంలో కూడా పరిశీలించి అంచనా వేయాలి. కేవలం ఒక సామాజిక వర్గాన్ని మాత్రమే నిరంతరం పరిశీలనకు గురిచేస్తూ, ఇతర సామాజిక వర్గాలను దాని నుంచి మినహాయింపు ఇస్తున్నప్పుడు ఒక సమతుల్యమైన నిర్ధారణకు రావడం కష్టమవుతుంది. అందుకే ఏ నాగరికతను లేదా భావజాలాన్ని అర్థం చేసుకోవడానికైనా తూలనాత్మక దృక్పథం అత్యవసరం అని భావిస్తారు. తూలనాత్మక విధానం ద్వారా ఏ సామాజిక వర్గమూ పరిపూర్ణమైనది కాదని, ప్రతి సంప్రదాయంలోనూ విజయాలు, సవాళ్లు రెండూ ఉంటాయని కూడా తెలుస్తుంది. అందువల్ల, ఒక నిర్దిష్ట సామాజిక వర్గాన్ని నైతికంగా ఉన్నతమైనది గానో లేదా లోపభూయిష్టమైనదిగానో ప్రకటించడం కంటే దానిని ఒక విస్తృత సందర్భంలో అర్థం చేసుకోవడం మరింత ప్రయోజనకరం.

సమాధానం తార్కికంగా ఉండాలి

హిందుత్వానికి సంబంధించిన చర్చలు, ఆరోపణలకు ఇచ్చే సమాధానాలు కేవలం పైపైన స్పందించేలా ఉండకూడదు. బదులుగా అవి స్పష్టమైన భావనలు, ఆధారాలు, సమతుల్యమైన వాదనలపై ఆధారపడి ఉండాలి. ఒక ముఖ్యమైన చర్చను కేవలం భావోద్వేగాలతో పరిష్కరించలేము. ఒక నిర్దిష్ట భావన గురించి విస్తృతమైన అభిప్రాయం ఏర్పడుతున్నప్పుడు దానికి ఇచ్చే ప్రతిస్పందన కూడా పద్ధతిగా, తార్కికంగా ఉండాలి. దీని మొదటి అంశంగా చర్చాంశం ఏమిటన్నది స్పష్టంగా ఉండాలి. ఆ అంశం స్పష్టంగా లేకపోతే, చర్చ గందరగోళంగానే మిగిలిపోతుంది. రెండవ అంశం సాక్ష్యాధారాలు. ఏదైనా ఆరోపణ లేదా వాదనను వాస్తవాలు, సమాచారం, పత్రాలు, ఆధారాల ప్రాతిపదికన పరిష్కరించాలి. కేవలం భావోద్వేగంతో కూడిన స్పందన దీర్ఘకాలంలో ప్రభావవంతంగా ఉండదు. మూడవ అంశం పోలిక. ఒక సామాజిక వర్గాన్ని లేదా భావజాలాన్ని అంచనా వేస్తున్నప్పుడు, ఇతర సామాజికవర్గాలు, భావజాలాలకు కూడా అవే ప్రమాణాలను వర్తింపజేయాలి. దీనివల్ల నిష్పాక్షికత సాధ్యమవుతుంది. నాలుగవది నాగరికతా నేపథ్యానికి సంబంధించినది. కేవలం సమకాలీన రాజకీయాల ఆధారంగా ఏ సంప్రదాయాన్నైనా పూర్తిగా అర్థం చేసుకోవడం సాధ్యం కాదు. దాని చరిత్ర, తత్వం, సంస్కృతి, సామాజిక అనుభవాలను కూడా అవగాహన చేసుకోవడం అత్యవసరం. ఐదవది, చివరిదిగా భావవ్యక్తీకరణలో భాషను వినియోగించే విధానం నిలుస్తుంది. ఏదైనా స్పందన ప్రభావం అది

ఏ విధంగా వ్యక్తీకరించబడుతుందనే దానిపై ఆధారపడి ఉంటుంది. భాషను ఊతంగా చేసుకొని హుందాగా, స్పష్టంగా, దృఢంగా చేసే భావవ్యక్తీకరణ మరింత బలమైన ప్రభావాన్ని చూపుతుంది.

పదజాలం

హిందుత్వానికి సంబంధించిన చర్చలలో కూడా ఒక భావనాశక్తి కేవలం దానిలోని వాదనలలోనే కాకుండా, వాటిని వ్యక్తీకరించడానికి ఉపయోగించే భాష, భావనలలో కూడా ఇమిడి ఉంటుందని గ్రహించడం చాలా ముఖ్యం. ప్రతి ప్రధాన చర్చా విధానానికి దానికంటూ ఒక ప్రత్యేక భాష ఉంటుంది. ఏ పక్షం అయితే తనకంటూ ఒక ప్రత్యేక భాషను, భావనలను రూపొందించుకోవడంలో విజయం సాధిస్తుందో, ఆ పక్షమే తరచుగా ఆ చర్చా గమనాన్ని నిర్దేశించడం ప్రారంభిస్తుంది. కాబట్టి, ఇతరులు ఉపయోగించే పదాలకు కేవలం ప్రతి స్పందించడంతో సరిపోదు. దానికి బదులుగా, మనకంటూ ఒక ప్రత్యేకమైన భావనాత్మక పద జాలాన్ని రూపొందించుకోవడం కూడా అవసరం. భాష కేవలం భావప్రసార సాధనం మాత్రమే కాదు. అది మన ఆలోచనా విధానాన్ని కూడా తీర్చిదిద్దు తుంది. అందుకే, పదాల ఎంపిక అత్యంత కీలకమైనది. ఒక సామాజికవర్గం తన భావాలను వ్యక్తీకరించడానికి సమర్థవంతమైన భాషను కలిగిఉంటే, అది తన భావ జాలాన్ని మరింత ప్రభావవంతంగా వెల్లడించగలదు.

సన్నద్ధత అత్యవసరం

ఏదైనా చర్చకు లేదా వాదనకు ప్రతిస్పందనను కేవలం వ్యక్తిగత స్థాయిలో రూపొందించలేము. ఒక నిర్దిష్ట భావనకు అనుకూలంగా లేదా వ్యతిరేకంగా సంస్థాగత వ్యవస్థలు పనిచేస్తున్నప్పుడు, దానికి ప్రతి స్పందించడానికి కూడా వ్యవస్థీకృత ప్రయత్నాలు అవసరమవుతాయి. ప్రజలు ఒక వివాదానికి తక్షణమే

అమెరికాలోని జార్జియాలో హిందూ వ్యతిరేక ద్వేషానికి వ్యతిరేకంగా నిలబడాలని అమెరికా కాంగ్రెస్ సభ్యుడు శాన్‌ఫోర్డ్ బిషప్ ఇచ్చిన పిలుపు స్వాగతించదగినది. మానవత్వం, సహజీవనం, ఆత్మగౌరవాన్ని సమర్థించే హిందుత్వకు మద్దతుగా తీసుకున్న ఇటువంటి చొరవ, ఒక నాగరిక సమాజపు ప్రజాస్వామ్య, మేధోపరమైన, నైతిక వ్యక్తీకరణకు ప్రతీకగా నిలుస్తుంది.

స్పందించడం, కొద్దిరోజుల తర్వాత ఆ చర్చ సద్దు మణగడం తరచుగా గమనించవచ్చు. దీనికి విరుద్ధంగా, వ్యవస్థీకృత సంస్థలు దీర్ఘకాలిక అధ్యయనం, పరిశోధన, సంభాషణల ద్వారా వాటి ఉనికిని నిలబెట్టుకుంటాయి. ఇది అశాశ్వతమైన ప్రతిచర్యకు, దీర్ఘకాలిక సన్నద్ధతకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని స్పష్టం చేస్తుంది. ఒక సామాజికవర్గం తన చరిత్ర, సంస్కృతి, సమకాలీన అంశాలకు సంబంధించిన వ్యవస్థీకృత సమాచారాన్ని కలిగి ఉన్నప్పుడు అది మరింత ఆత్మవిశ్వాసంతో సంభాషణలో పాల్గొనగలదు.

వేదిక - సంవాదం

ఒక భావజాలానికి శక్తి కేవలం సత్యనిరూపణతో రాదు. ఆ భావజాలం ఎంతమందికి చేరుతుందనే దానిపైనే దానికి శక్తి ఇనుమడిస్తుంది. ఒక దృక్పథం కొద్ది వర్గాలకే పరిమితమైతే దాని ప్రభావం కూడా పరిమితంగానే ఉంటుంది. అందుకే సంవాదానికి వేదికలు కల్పించడం అత్యంత కీలకం. విశ్వవిద్యాల యాలు, పుస్తకాలు, పరిశోధనా పత్రాలు, మీడియా వేదికలు, బహిరంగ ఉపన్యాసాలు, యువజన కార్యక్రమాలు డిజిటల్ వేదికలు అన్నీ కూడా భావజాలాల మార్పిడికి ఉపకరించే మాధ్యమాలే. ఒక సామాజిక వర్గం తన అభిప్రాయాలను సమర్థవంతంగా వ్యక్తీకరించాలనుకుంటే, అది ఈ వేదికలపై చురుకైన తన ఉనికిని కొనసాగించాలి. ఈ నేపథ్యంలో యువత పాత్ర అత్యంత కీలకమైన దిగా పనిచేస్తుంది. వారికి కేవలం నినాదాలు మాత్రమే సరిపోవు. వారికి అధ్యయన సామగ్రి, వాస్తవాలు, చారిత్రక పరిజ్ఞానం, రాజ్యాంగంపై అవగాహన, సంభాషణ నైపుణ్యాలు అవసరం. యువత క్రమబద్ధమైన జ్ఞానాన్ని పొందినప్పుడే వారు ఏ చర్చలోనైనా మరింత సమర్థవంతంగా పాల్గొనగలుగుతారు.

స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక అత్యవసరం

ఏ భావజాలాన్నీ కేవలం సైద్ధాంతిక సూత్రాలకే పరిమితం చేయలేము. ఏదైనా అంశంపై చిత్తశుద్ధితో పనిచేయాలనుకున్నప్పుడు దానికి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక అత్యవసరం. దీనిలో మొదటి అడుగు ఆ అంశంపై జరుగుతున్న చర్చను అధ్యయనం చేయడం. అందులో వినిపిస్తున్న ఆరోపణలు, తరచుగా వాడే పదజాలం, ఆ చర్చను ప్రభావితం చేస్తున్న వేదికల గురించి క్రమబద్ధమైన విశ్లేషణ చేయడం చాలా ముఖ్యం. తదనంతరం శిక్షణ, డాక్యుమెంటేషన్, అధ్యయన సామగ్రిని రూపొందించాల్సిన అవసరం ఉంది. వాస్తవాలు, సందర్భాలపై అవగాహన ఉన్నవారు మరింత సమతుల్యంగా, ఆత్మవిశ్వాసంతో చర్చల్లో పాల్గొన గలుగుతారు. దీర్ఘకాలికంగా చూస్తే, పరిశోధనా నెట్‌వర్క్‌లు, వార్షిక అధ్యయన నివేదికలు, యువతకు శిక్షణా కార్యక్రమాలు, వివిధ వేదికల ద్వారా జరిగే చర్చలు వంటి కార్యక్రమాలు అత్యంత ముఖ్యమైన విగా పరిగణనలోకి వస్తున్నాయి. వీటి లక్ష్యం ఇతరులతో ఘర్షణకు దిగడం కాదు. దానికి బదులుగా మరింత సమతుల్యమైన, న్యాయమైన చర్చకు దోహదపడటం. విమర్శ సమంజసమైనదైతే దానిని స్వీకరించాలి. ఒకవేళ అది పక్షపాతపూరిత మైనదైతే దానికి తగిన కారణాలతో కూడిన సమాధానం ఇవ్వాలి. అమెరికాలోని జార్జియాలో హిందూ వ్యతిరేక ద్వేషానికి వ్యతిరేకంగా నిలబడాలని అమెరికా కాంగ్రెస్ సభ్యుడు శాన్‌ఫోర్డ్ బిషప్ ఇచ్చిన పిలుపు స్వాగతించదగినది. మానవత్వం, సహ జీవనం, ఆత్మగౌరవాన్ని సమర్థించే హిందుత్వానికి మద్దతుగా తీసుకున్న ఇటువంటి చొరవ, ఒక నాగరిక సమాజపు ప్రజాస్వామ్య, మేధోపరమైన, నైతిక వ్యక్తీకరణకు ప్రతీకగా నిలుస్తుంది.అదే సమయంలో ఇతర ధర్మాలు, వర్గాల పట్ల అవగాహనను పెంపొందించు కుంటూనే, హిందూ సమాజం తన నమ్మకాలు, చిహ్నాలు, సంప్రదాయాలు, మూల విలువలను లక్ష్యంగా చేసుకునే కుట్రలను, వ్యవస్థీకృత ప్రచారాలను ఎదుర్కొనే సామర్థ్యాన్ని క్రమపద్ధతిలో పెంపొందించుకోవాలి.

'పాంచజన్య' నుంచి
అనువాదం: మహేష్ ధూళిపాళ్ళ

పరంపరాగత చర్చల సంప్రదాయాన్ని తిరిగి ఆవిష్కరించాలి

ఇటీవల విజయవాడ సాహిత్య నికేతన్ ద్వారా "మారుతున్న కాలానికి హిందుత్వం" పేరుతో ముద్రితమైన తెలుగు అనువాద గ్రంథం ఆవిష్కరణ జరిగింది. దాని మూలం జె.నందకుమార్ (ఆర్ ఎస్ఎస్ సీనియర్ ప్రచారక్, ప్రజ్ఞా ప్రవాహ్ జాతీయ కన్వీనర్) వివిధ సందర్భాలలో రాసిన వ్యాసాల సంకలనం.

పురాతనమైన భారతదేశపు ఆత్మ హిందూధర్మం. దానిని నిర్మూలించాలని చూస్తున్న విదేశీ భావజాలాల తాకిడికి నిలద్రొక్కుకొని తన ఉనికిని కాపాడుకోవడానికి అనేక శతాబ్దాలుగా చేస్తున్న ప్రయత్నాలు, దాని అవసరం ఈ పుస్తకంలో వివరించారు. అలాగే సాంకేతికరంగంలో వస్తున్న ఆధునిక పోకడలు, వాటివల్ల సమాజానికి కలగగల హాని గురించి కూడా ఇందులో వివరణ ఉంది. కృత్రిమ మేధవంటి సాంకేతికత వల్ల తలెత్తగల రాజకీయ సవాళ్లు, సమాచార భద్రత , దేశ సార్వభౌమత్వానికి ఎదురు కాగల సవాళ్ల గురించి కూడా నందకుమార్ ఈ పుస్తకంలో చర్చించారు. పాశ్చాత్యమౌలిక ఆలోచనల నుంచి పుట్టిన మార్క్స్ సిద్ధాంత భావజాలంవల్ల విభజన రాజకీయాలు, పర్యావరణానికి హాని, ఆర్థిక సామాజిక అసమానతలు ఎలా కలుగుతున్నాయో వివరించారు. భారతదేశం వేలాది ఏళ్లుగా అనన్యమైన తన ధార్మిక, సాంస్కృతిక సహనశీలతను నిలబెట్టు కుంటూ వస్తోంది. వైవిధ్యభరితమైన భారత్‌లో వివిధ మతాలు తత్వ సిద్ధాంతాలు, చింతనలు, జీవన రీతులు పరస్పర సమరసత సమన్వయంతో వర్ధిల్ల గలిగాయి. పాత సిద్ధాంతాలను వదులుకోకుండా నూతనత్వాన్ని అహ్వానించగలగడమే మన సాంస్కృతిక సహనశీలత స్వభావం. ఈ వైవిధ్య భరితమైన భారతీయ ఆధ్యాత్మికత నమూనాను కళ్లకు కట్టినట్లుగా అభివర్ణించారు.

సంస్కృతి, మతం, రాజకీయం నుంచి ఆహారపు అలవాట్లు వస్త్రధారణ వైద్యం, విద్య వరకు పాశ్చాత్య జీవన విధానమే మన దేశపు ప్రగతికి కారణమైందని భావిస్తూ వస్తున్నవాళ్ల అభిప్రాయాలను నంద కుమార్ సహేతుకంగా తిప్పికొట్టారు. బ్రిటిష్ పాలన ఫలితంగా మన మస్తిష్కాలలో చోటు చేసుకున్న వలస వాద భావజాలాలను తొలగించుకోవడం అవసర మని వివరించారు.

నేడు ప్రపంచంలో సమాచార సాంకేతికరంగాల్లో వస్తున్న విప్లవం మానవసమాజంపై గతంలో వచ్చిన పారిశ్రామిక విప్లవం కన్నా తీవ్రమైన, దీర్ఘకాలికమైన దుష్ఫలితాలను చూపగల అవకాశం ఉందంటారు రచయిత.. ప్రచార మాధ్యమాలు మన మస్తిష్కాలను ప్రభావితంచేస్తూ, మన వ్యవస్థలు, ఆహార విహారాలు, కుటుంబ, సామాజిక వ్యవస్థలన్నిటిపైన దుష్పరిణామాలు చూపే ప్రమాదం ఉందని హెచ్చరిస్తూ, వాటినుంచి మనల్ని మనం రక్షించుకోగల విధానాలను, సాధనాలను కూడా ఆయన వివ రించారు. యోగా, మంత్రం, జపం, ధ్యానం, ఆయుర్వేదం తదితర అంశాలు ఇందులో ప్రస్తావించారు. భారతదేశం ఒక దేశం మాత్రమేకాదు, ఒక నాగరికత, ఆధ్యాత్మిక వారసత్వం , దీనిని సమస్త మానవాళికి అందించేందుకు చైతన్యశీలత గల ఆలోచనపరుల అవసరం నేడు ఎంతైనా ఉందం టారు రచయిత.



మారుతున్న కాలానికి హిందుత్వం

రచన: జె. నందకుమార్
తెలుగు అను: వి.వి. సుబ్రహ్మణ్యం
వెల: 150; పే.225
పత్రులకు:
సాహిత్యనికేతన్, విజయవాడ
ఫోన్ : 8333812687, 6303541244
సాహిత్యనికేతన్, హైదరాబాద్
ఫోన్ : 040-27563236

హిందుత్వం – హిందూ ఇజం అనే పదాల అంతరాన్ని వివరించారు. ఇజం అనేది మార్పునకు అవకాశం లేని మూర్ఖ భావాల సముదాయం, హిందుత్వం అనేది ఒక జీవన విధానం, మతం కాదని వారు ఇచ్చిన వివరణ కళ్లు తెరిపించే విధంగా ఉంది. దక్షిణభారత్‌లో సంఘవని విస్తరణకు పనిచేసిన ఆర్ఎస్ఎస్ సంఘ ప్రచారక్ దాదారావు పరమార్థ్, సంఘం అంటే హిందూ రాష్ట్ర జీవన లక్ష్య అభివ్యక్తీకరణ అని వివరించారు. సంఘస్థాపకులు డాక్టర్‌జీ ఏవిధమైన ఆలోచనలను సమాజానికి అందించారో కూడా నందకుమార్ వివరించారు.

అమెరికా వంటి దేశాలలో విశ్వవిద్యాలయాలు, కొన్ని సంస్థలు, సామాజిక మాధ్యమాలు వ్యక్తుల వ్యక్తిగత వివరాలను ఎలా దుర్వినియోగం చేస్తు న్నాయో కూడా వివరించారు. అది ఒక రాజకీయ కుట్ర, కుతంత్రం అన్న విషయం ఇప్పుడిప్పుడే ప్రపంచానికి అర్థమవుతోంది. కమ్యూనిస్టులు తమ ఆధిపత్యం కొరకై ఆర్ఎస్ఎస్ పై చేస్తున్న దాడులను ఇందులోవివరించారు.

హిందుత్వం గతంలో పరివర్తనాశీలతతో హిందూ సమాజాన్ని ముందుకెలా నడిపించింది, నేడు హిందుత్వంపై సాగుతున్న భావజాలాల యుద్ధాన్ని తిప్పికొట్టటానికి మనం ఆలోచించవలసిన విధానం ఈ పుస్తకంలో చర్చించారు. పద్మభూషణ్ పురస్కార గ్రహీత స్వర్గీయ పరమేశ్వరన్ మాటల్లో "చర్చ అనేది నాగరికుల పద్ధతి, కత్తి అనేది అనాగరికుల భాష." ఆధ్యాత్మిక విషయాలలోనే కాక దైనందిన జీవితంలోని అన్ని విషయాలలో నాగరికుల భాషను ఉపయోగించి ఆర్ఎస్ఎస్ ప్రజల హృదయాలను గెలుస్తున్నది. హిందూత్వం ఈ రోజు ఆధ్యాత్మిక విషయాలలో మాత్రమే కాదు దైనందిన జీవితంలోని రాజకీయాలు, ఆర్థిక వ్యవహారాలు, సామాజిక, సాంస్కృతిక విషయాలన్నిటి పై ప్రభావం చూపిస్తున్నది. పరంపరాగతమైన చర్చల సంప్రదాయాన్ని పునరుద్ధరించటంకోసం ప్రజ్ఞాభారతి చేస్తున్న ప్రయత్నాలలో లోకమంథన్ ప్రముఖమైనది. దాని లక్ష్యం భారతీయతను ఆవిష్కరించటమేనని నందకుమార్ స్పష్టంగా చెప్పారు.

హిందుత్వ శత్రువులు నేటికీ ప్రబలంగానే ఉన్నారు. హిందుత్వాన్ని ఉనికి లేకుండా తుడిచి పెట్టాలని బహిరంగంగా తెగువతో మాట్లాడుతున్న నేటి పరిస్థితులలో, హిందుత్వానికి కాలానుగుణమైన వివరణ ఇస్తున్న ఈ పుస్తకం అందరూ తప్పక చదవవలసి ఉంటుంది.

– రాంపల్లి మల్లికార్జునరావు

అందరికీ ఉపాధి 'జీ రా

తిరుపతి జిల్లా ముక్కావారిపల్లి గ్రామం నుంచి "వికసిత్ భారత్–జీ రామ్ జీ యోజన' జూలై 1న జాతీయ స్థాయిలో ప్రారంభమైంది. కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర సహాయ మంత్రులు డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని, కమలేష్ పాశ్వాన్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, వేలాది సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా గల పేద కూలీలు, రైతులకు..ఉపాధి హామీ, గ్రామీణాభివృద్ధి కోసం నరేంద్రమోదీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం భారీ ఆర్థిక కేటాయింపులు చేస్తూ,పారదర్శకమైన వ్యవస్థతో కూడిన ఒక కొత్త నమూనాను ఆవిష్కరించారు.

గత యూపీఏ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ఎంఎన్ఆర్ఈజీఏకు ప్రత్యామ్నాయంగా మరింత మెరుగైన రీతిలో 'వికసిత్ భారత్–జీ రామ్ జీ'గా అమలు చేస్తున్నామని కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు.అప్పట్లో ఏడాదికి 100 రోజుల ఉపాధికి మాత్రమే హామీ ఇచ్చారని, ప్రస్తుత పథకం మరో 25 రోజుల (మొత్తం 125 రోజులు) పనికి హామీ ఇస్తుందని చెప్పారు. ఇది కేవలం పనిదినాల పెంపు మాత్రమే కాదని, ఎవరూ పనిలేకుండా మిగిలి పోకూడదనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.'ఈ కొత్త పథకం అమలులోకి వచ్చిన మొదటి రోజే దేశవ్యాప్తంగా లక్షలాది మంది కార్మికులు పని పొందారు. ఈ పథకానికి మొదటి సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.95,000 కోట్లకు పైగా ఉంటుంది. రాష్ట్రాల 40% వాటాతో కలిపి వార్షిక వ్యయం సుమారు రూ.1.51 లక్షల కోట్లకు చేరుకుంటుంది.వచ్చే ఐదేళ్లలో ఈ పథకం కింద మొత్తం రూ.7.5 లక్షల కోట్ల వ్యయాన్ని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దేశవ్యాప్తంగా 2.86 లక్షల పంచాయతీలకు ఈ నిధులు చేరతాయి. ఒక్కో పంచాయతీకి ఏడాదికి సగటున రూ.2 కోట్లకు పైగా లభిస్తాయి. ఇది గ్రామాలలో ఉపాధిని పెంచడంతో పాటు శాశ్వత ఆస్తులను సృష్టిస్తుంది.ఈ పథకం కూలీల హక్కులకు చట్టబద్ధతను కల్పిస్తుంది'అని శివరాజ్ సింగ్ చౌహాన్ వివరిం చారు.పని కోరిన ఏ కార్మికుడికైనా 15 రోజుల్లోగా ఉపాధి కల్పించడం తప్పనిసరని, నిర్దేశిత సమయంలోగా పని కల్పించని పక్షంలో, ఆ కార్మికుడికి నిరుద్యోగ భృతి చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. కార్మికుల కష్టాన్ని ఇకపై ఎవరూ దోపిడీ చేయలేరని, వేతనాల చెల్లింపులో జాప్యాన్ని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని ఆలస్యమైన వేతనాలను వడ్డీ సహా చెల్లిస్తారని వెల్లడించారు.

ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు పరిపాలనా వ్యయాన్ని 6 శాతం నుంచి 9 శాతానికి పెంచినట్లు, దీని కింద, గ్రామ ఉపాధి సహాయకులు, మేట్లు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది జీతభత్యాల కోసం రూ.13,000 కోట్లకు పైగా కేటాయించినట్లు మంత్రి తెలిపారు. పనులను నిర్ణయించే అధికారం గ్రామ పంచాయతీ, గ్రామ సభకే ఉంటుందన్నారు. అంగన్‌వాడీ నిర్మించాలా? పాఠశాల, ఆసుపత్రి, రోడ్డు, వ్యవసాయ రహదారి, రైతు ఉత్పత్తిదారుల కార్యాలయం కోసం నిర్మాణం, చెరువు, జాక్ డ్యామ్, ఆనకట్ట లేదా ప్రకృతి వైప రీత్యాల నుంచి రక్షించే గోడ వంటివి నిర్మించు కోవాలా? వద్దా? అనేది గ్రామస్థులే స్వయంగా నిర్ణ యించుకుంటారని అన్నారు. ఈ నిర్ణయాలన్నీ గ్రామంలోనే కొలువుదీరిన గ్రామసభ ద్వారా తీసు కుంటారని, గ్రామ నిర్ణయం గ్రామంలోనే తీసు కుంటారని, ఇదే 'జీ–రామ్ జీ యోజన' ఆత్మ అని అన్నారు.

వెనుకబడిన పంచాయతీలకు అదనపు సాయం

ప్రగతిని వేగవంతం చేసేందుకు, రాష్ట్రాలు తమ పంచాయతీలను ఏబీసీ కేటగిరీలుగా విభజించి, వెనుకబడిన వాటికి మరిన్ని నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి శ్రీ చౌహాన్ సూచించారు. ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే, ఈ పథకం కింద కేవలం తొమ్మిది నెలల్లోనే కేంద్రం రూ.7,707 కోట్ల ప్రత్యేక గ్రాంటును అందిస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వాటాతో కలిపి ఈ ప్యాకేజీ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతుందని, గ్రామాల్లో ఉపాధి, అభివృద్ధికి గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తుందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధికి ఒక ఆదర్శంగా

నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

దేశంలో రాష్ట్రంలోనూ ఇకపై వేతనాలు రూ.300 కంటే తక్కువ ఉండవని శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ రేటును రూ.312–రూ.315 మధ్య నిర్ణయించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన–గ్రామీణ్, ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన–కింద రాష్ట్రంలోని పేద కుటుం బాలు, గ్రామాలకు భారీ ప్రోత్సాహకాలను ప్రకటించారు.

ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద రాష్ట్రానికి కొత్తగా 74,212 పక్కా ఇళ్లను మంజూరు చేసినట్లు తెలిపారు. దీంతో అర్హులైన ప్రతిపేద కుటుంబం గృహవసతి పొందుతుందని అన్నారు. పక్కా రోడ్ల సౌకర్యం లేని గ్రామాల ఆందోళనలను ఆయన ప్రస్తావిస్తూ, అలాంటి ప్రాంతాలలో 146 కొత్త రోడ్లు, 19 వంతెనల నిర్మాణానికి మొత్తం రూ.422 కోట్లకు పైగా మంజూరు చేసినట్లు తెలిపారు. వేదికపై నుంచి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి ఈ ఆమోద పత్రాలను అందజేశారు.

మ్ జో లక్ష్యం

'తోతాపురి' రైతులకు ఉపశమనం

రాష్ట్రంలోని తోతాపురి మామిడి రైతుల సమస్యలను ప్రస్తావిస్తూ చౌహాన్, మామిడి ధరలు పడిపోవడం వల్ల రైతులు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారని, వారికి సరసమైన ధర లభించేలా, కూలీలకు మంచి వేతనాలు అందేలా మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద ఈ మామిడిని పెద్ద మొత్తంలో కొనుగోలు చేయాలని కేంద్రం నిర్ణయించిందని తెలిపారు.మామిడి ఉత్పాదకతను పెంచడానికి, మార్కెట్లో మెరుగైన రకాలను అందుబాటులోకి తీసుకురావడానికి, ఐసీఏఆర్

శాస్త్రవేత్తల బృందం రాష్ట్ర ప్రభుత్వ బృందంతో కలిసి డ్రాఫ్టింగ్, రకాల మార్పిడి పద్ధతులపై పనిచేస్తుందని ఆయన తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తాను స్వయంగా ప్రతిరోజూ మొక్కలు నాటుతానని, ప్రజలు కూడా తమ పుట్టినరోజున కనీసం ఒక మొక్కనైనా నాటాలని కోరారు. అభివృద్ధి చెందిన గ్రామం, అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్, అభివృద్ధి చెందిన భారతదేశం కోసం వేదికపై నుంచి ప్రజల చేత సామూహిక ప్రతిజ్ఞ చేయించారు.

'జీ రామ్ జీ'తో విప్లవాత్మక మార్పు

వికసిత్ భారత్-జీ రామ్ జీ యోజన గ్రామాలలో, గ్రామీణ జీవన ప్రమాణాలలో పరివర్తన తీసుకువచ్చే కార్యక్రమమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివర్ణించారు.

గతంలో రాయలసీమ నుంచి ప్రారంభమైన ఎంఎన్ఆర్ఈజీఏ దేశానికి ఒక నమూనాగా నిలిచిందని, ఇప్పుడు అదే ప్రాతి పదికన, మరింత శక్తిమంతమైన రూపంలో వీబీ-జీ రామ్ జీ యోజనను ప్రారంభించామని, ఇది స్వర్ణాంధ్రప్రదేశ్, అభివృద్ధి చెందిన భారత్ దిశగా పెద్ద ముందడుగని అన్నారు. 125 రోజుల ఉపాధి హామీతో పాటు, రోడ్లు, చెరువులు, డ్రైనేజీ వంటి పనులు, భూమిలేని కార్మికులకు సామాజిక భద్రత కల్పించడం ద్వారా గ్రామీణ జీవన ప్రమాణాలు నేరుగా మెరుగు పడతాయని అన్నారు. ఈ పథకంలో పనులను డిజిటల్ మాస్టర్ రోల్, ఆధార్ ఆధారిత చెల్లింపులు, రియల్ టైమ్ పర్యవేక్షణ, జియో-ట్యాగింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానంతో పర్యవేక్షిస్తారని అన్నారు. దీనివల్ల, పని చేయకుండా కాగితాల మీద లెక్కలు చూపించే పాత పద్ధతికి స్వస్తి పలికినట్లవుతుందని, నిధులు సరైన చోట ఖర్చు అవుతాయని అన్నారు. ఇటీవలి సంవత్సరాలలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో గ్రామసభల నిర్వహణ, వాటిలో తీసుకొన్న నిర్ణయాల మేరు సీసీ రోడ్లు, గోశాలలు, నీటి ట్యాంకులు, పంపుపాండ్‌లు, గిరిజన ప్రాంతాల్లో నిర్మితమైన రహదారులను చంద్రబాబునాయుడు ప్రస్తావించారు. రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యానవన కేంద్రంగా తీర్చిదిద్దాలన్న తన దార్శనికతను పంచుకున్నారు. నీటి పారుదల ప్రాజెక్టులు, రహదారుల అనుసంధానం, గిడ్డంగులు, మౌలిక సదుపాయాల ద్వారా ఉద్యానవన పంటలకు రాయలసీమను దేశానికి ఒక ప్రధాన కేంద్రంగా మార్చాలని సంకల్పించినట్లు, పూర్వోదయ కార్యక్రమం కింద సుమారు రూ.40 వేల కోట్ల ప్రభుత్వ పెట్టుబడులు, సుమారు రూ.60 వేల కోట్ల ప్రైవేట్ పెట్టుబడిని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన వివరించారు ఈ దార్శనికతను స్వర్ణాంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఒక నిర్ణయాత్మక అడుగుగా అభివర్ణిస్తూ, గ్రామీణ ఉపాధి, ఉద్యానవనం, పారిశ్రామిక పెట్టుబడులు, మౌలిక సదుపాయాలు ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అమరావతిని దేవతల రాజధానిగా అభివర్ణిస్తూ, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాజధాని ప్రాజెక్ట్, పోలవరం, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, డేటా సెంటర్, ఫైటర్ జెట్ ప్రాజెక్ట్ వంటి ప్రాజెక్టుల ద్వారా ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ని మళ్లీ ఉన్నత స్థాయికి తీసుకెళ్లినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. సరైన నాయకుడు, సరైన ప్రదేశం, సరైన సమయం- ఇదే నరేంద్ర మోదీ దక్షత అని, 2047 నాటికి భారతదేశాన్ని నంబర్ వన్ దేశంగా తీర్చిదిద్దాలనే దార్శనికతతో స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా పనులు వేగంగా పురోగమిస్తున్నాయని అన్నారు.

కేంద్రం మద్దతుతో రాష్ట్రం బలోపేతం

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధికి రూ.12,845 కోట్ల మంజూరయ్యాయని,ఆర్జీఎన్ఏ జాతీయ ర్యాంకింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్ 24వ స్థానం నుంచి మొదటి స్థానానికి చేరుకుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హర్షం వ్యక్తంచేశారు.వీబీ-జీ రామ్ జీ జాతీయ ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకోవడం ద్వారా, రాష్ట్రంలోని ప్రతి పౌరుడి గౌరవాన్ని పెంచారని అన్నారు. 'శివరాజ్ జీ! మీ 49 ఏళ్ల ప్రజా జీవితంలో గ్రామీణ భారతదేశం పట్ల, రైతుల పట్ల, మీకున్న అంకితభావం అభినందనీయం. మా అందరికీ స్ఫూర్తిదాయకం' అన్నారు.

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని మాట్లాడుతూ, వీబీ జీ-రామ్ జీ యోజన కింద పనిదినాలను పెంచడమే కాకుండా, పని లభించని పక్షంలో నిరుద్యోగ భృతికి కూడా నిబంధన ఉందని అన్నారు. దీనివల్ల ప్రతి కార్మికుడికి పని లభిస్తుందని ఆయన తెలిపారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి కమలేష్ పాశ్వాన్ మాట్లాడుతూ, వీబీజీ రామ్ జీ యోజన కింద 300కు పైగా రకాల పనులు ఉంటాయని, ఇవి గ్రామీణ భారతదేశాన్ని సాధికారత కల్పించి, సుసంపన్నం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి కార్యక్రమం ప్రారంభంలో, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఫామ్ పాండ్ కార్యాచరణ స్థలంలో పూజ, శంకుస్థాపన చేసి, మొక్కలు నాటారు. 'మ్యాజిక్ డ్రైయిన్' ప్రదర్శనను వీక్షించి, ఆంధ్రప్రదేశ్ సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాల ప్రదర్శనను సందర్శించారు.

తురగా నాగభూషణం
సీనియర్ జర్నలిస్ట్

అధికార విపక్షాల

తెలంగాణ రాజకీయాల్లో భావోద్వేగాలకూ, సిద్ధాంతాలకూ ఎంత పదును ఉంటుందో.. వ్యూహాత్మక రాజకీయాలకూ అంతే పదును ఉంటుంది. కానీ, ఇటీవల చోటు చేసుకుంటున్న 'సవాళ్లు-ప్రతిసవాళ్ల' పర్వం ఇటు పాలకుల ఔదాతనాన్ని, అటు ప్రతిపక్షాల బాధ్యతను పక్కనబెట్టి విలువైన సమయాన్ని వృథా చేస్తున్న పరిస్థితి కనిపిస్తోంది. తెలంగాణ సమాజం ఎదుర్కొంటున్న అసలు సిసలైన సమస్యలను, అభివృద్ధిపై జరగాల్సిన మేధోమథనాన్ని పక్కదారి పట్టిస్తూ.. కేవలం ప్రచార ఆర్భాటాల కోసమే సాగుతున్న ఈ 'బహిరంగ చర్చల' నాటకం ప్రజల దృష్టిలో నవ్వులాటగా మారుతోంది. రాష్ట్రం అప్పుల లెక్కలు, గురుకులాల టెండర్ల వ్యవహారంపై అధికార పక్షం కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం భారత రాష్ట్ర సమితి నాయకులు సృష్టించిన హైడ్రామా చివరకు 'దొందూ దొందే' అన్న చందంగా మారింది.

కాంగ్రెస్ పార్టీ పాలనా పగ్గాలు చేపట్టిన నాటి నుంచి గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనపై శ్వేతపత్రాలు, విమర్శలతో దాడి చేస్తోంది. ప్రతిగా బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టే ప్రయత్నం చేస్తోంది. అయితే, ఇది శ్రుతిమించి, పరస్పరం కించపరుచుకుంటూ 'దమ్ముంటే చర్చకు రా' అనే స్థాయికి చేరింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విసిరిన సవాల్‌తో మొదలైన ఈ ప్రక్రియ, మంత్రులు, విపక్ష నేతల చేతుల్లోకి వెళ్లేసరికి హద్దులు దాటి పోయింది.

'రాష్ట్ర ఆర్థిక భారంపై చర్చకు తాము సిద్ధమా' బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారక రామారావు చేసిన సవాల్‌ను ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్వీకరిస్తూ, 'నేరుగా తెలంగాణ భవన్‌కే వస్తా. నా లెక్కలు తప్పని నిరూపిస్తే రాజీనామా చేస్తా' అని ప్రకటించారు. మరోవైపు గురుకులాల టెండర్లలో రూ.వేల కోట్ల అవినీతి జరిగిందని బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించడంపై మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహమ్మద్ అజాహరుద్దీన్‌లు స్పందిస్తూ, ఈ అంశంపై బహిరంగ చర్చకు తాము సిద్ధమని ప్రకటనలు గుప్పించారు. అంతేకాదు..జూలై 2వ తేదీన వారు నేరుగా సీఎల్పీ కార్యాలయానికి వచ్చి, అక్కడినుంచి గన్‌పార్క్‌లోని అమరవీరుల స్తూపం వద్దకు చేరారు. కానీ అక్కడ బైఠాయించి, తాము మీడియా ముందు చెప్పుకోవాలనుకున్నది చెప్పేసి, అధికారిక కార్యక్రమాలు ఉన్నాయంటూ కాసేపటికే అక్కడి నుంచి నిష్క్రమించారు. తేదీలు, సమయాలు, వేదికల విషయంలో ఇరు పార్టీలూ పోటీ పడి మరీ ప్రకటనలు గుప్పించుకోవడంతో..ఈ బహిరంగ చర్చల్లోనే అసలు నిజాలు తేలిపోతాయని తెలంగాణ సమాజం ఆసక్తిగా గమనించింది. కానీ, అసలు రాజకీయం వేరేలా సాగింది. తొడగొట్టడం, తిరిగి వెళ్లడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి.

ఒకరకంగా ఎవరికి వారు సింహగర్జనలు చేసి..చర్చలకు వచ్చే సరికి వెను దిరిగిన పరిస్థితి

కనిపించింది. మరోవైపు.. తెలంగాణ భవన్‌కు వస్తానని ప్రతిజ్ఞ చేసిన మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆఖరి నిమిషంలో గాంధీ భవన్‌కు దాకి మార్చారు. 'కేటీఆర్, హరీశ్‌రావు నా ముందు చిన్నపిల్లలు. వారితో నాకేం చర్చ? అసలు బీఆర్ఎస్ అధినేత కె.చంద్రశేఖరరావు గన్‌పార్క్‌కు రావాలి' అంటూ అక్కడ మీడియా ముందు ఒక్కసారిగా నాలిక మడతేశారు. అంతేకాదు.. బీఆర్ఎస్ కే చెందిన ఇతర నాయకులకు సవాల్ విసిరిన తన సహచర మంత్రులు గన్ పార్క్‌లో బైఠాయించారని తెలిసి, తాను అక్కడికి వస్తున్నానంటూ అప్పటికప్పుడు ప్రకటించారు. మిగతా మంత్రులు వెళ్లిపోయిన తర్వాత జూపల్లి కృష్ణారావు గన్‌పార్క్‌కు చేరుకొని, తాను సవాల్ విసిరిన వాళ్లు ఎవరూ అక్కడికి రాలేదంటూ తిరిగి వెళ్లిపోయారు.

ఇక, అటు.. తెలంగాణ భవన్‌లో మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం ప్రత్యేకంగా కుర్చీ వేసి, పేరు రాసి, శాలువాతో వేచి చూసిన కేటీఆర్, మంత్రి రాకపోవడంతో నిరాశ చెందారు. గురుకులాల టెండర్ల అవినీతిపై ఆధారాలతో సహా చర్చిస్తామన్న హరీశ్‌రావు కూడా తెలంగాణ భవన్ నుంచి గన్‌పార్క్ వైపు వెళ్లేందుకు ప్రయత్నించారు. కానీ, చర్చలకు రావాలని సవాళ్లు విసిరిన అధికార పక్షం, శాంతిభద్రతల నెపంతో పోలీసులను రంగంలోకి దించింది.బీఆర్ఎస్ నేతలు తెలంగాణ భవన్ గేటు దాటకముందే వారిని పోలీసులు చుట్టుముట్టడం, తోపులాటలో హరీశ్‌రావు కిందపడిపోవడం, వారిని అరెస్ట్ చేసి గంటల తరబడి నగరమంతా తిప్పడం లాంటి నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి.

అత్యంత హాస్యాస్పదమైన విషయమేమిటంటే.. అరెస్ట్ అయిన హరీశ్‌రావు కారులో నుంచే మంత్రులు పొన్నం, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌లకు ఫోన్ చేస్తుంటే, సీఎల్పీ కార్యాలయంలో కూర్చున్న వారు ఆ ఫోన్ చూస్తూ 'ఎత్తొద్దు.. ఎత్తొద్దు' అని దాటవేయడం అక్కడి మీడియా కంటికి చిక్కిందని చెబుతున్నారు. అలాగే, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ మీడియా సాక్షిగా కేసీఆర్‌కు ఫోన్ చేసి, ఆయన ఫోన్ తీయకపోవడాన్ని పెద్ద రాజకీయ విజయంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అంటే, ఇరుపక్షాలకూ చర్చల ద్వారా వాస్తవాలను ప్రజల ముందు పెట్టాలనే చిత్తశుద్ధి లేదు. కేవలం మీడియా కెమెరాల ముందు ప్రత్యర్థిని దెబ్బకొట్టాలనే ఆరాటమే కనిపించింది.

అంకెల గారడీ.. పొంతన లేని లెక్కలు

బహిరంగ చర్చలకు సిద్ధమన్న నాయకులకు

సవాళ్ల 'నాటకాలు'

> కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఆడుతున్న ఈ రాజకీయ క్రీడను గమనిస్తున్న మూడో ప్రధాన పార్టీ భారతీయ జనతా పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రెండు పార్టీలు కలిసి ప్రజలను మభ్యపెడుతున్న వేళ.. తామే అసలైన వేదికను సిద్ధం చేస్తామని ప్రకటించింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాటకాలకు స్వస్తి పలికి.. రాష్ట్రం అప్పుల అసలు రికార్డులను, గురుకుల టెండర్లలో జరిగిన అంతర్గత ఒప్పందాలను ప్రజల ముందు ఉంచుతామని స్పష్టం చేస్తోంది.

కనీసం తాము మాట్లాడే అంశాలపై ప్రాథమిక అవగాహనైనా ఉండాల్సింది పోయి.. అప్పుల లెక్కలపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఒకసారి రూ. 8లక్షల 21వేల కోట్ల ఆర్థిక భారం అని, మరుసటి గంటలోనే రూ. 7 లక్షల కోట్లు అంటూ మాట మార్చారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసిన అసలు అప్పు ఎంత అనేదానిపై ఆ పార్టీ కూడా ఆర్బీఐ, కాగ్ లెక్కలంటూ తమకు అనుకూలమైన గణాంకాలను మాత్రమే వల్లిస్తోంది.

ఇక, గురుకులాల టెండర్ల విషయంలో మంత్రుల మధ్యే పొంతన లేదు. కొనుగోళ్ల ప్రక్రియ మొత్తం కలిపి రూ. 1,143 కోట్లు మాత్రమే ఉంటే, ఇందులో

రూ. 2 వేల కోట్లు, రూ. 3 వేల కోట్ల అవినీతి ఎలా జరుగుతుంది? అని మంత్రి పొన్నం ప్రశ్నిస్తే, మరో మంత్రి అడ్లూరి...మొత్తం టెండర్ల విలువపై భిన్నమైన అంకెలు చెప్పారు. నోట్‌బుక్స్ కొనుగోళ్లు, వాటర్ మార్క్ నిబంధనల వెనుక రూ.వందల కోట్ల కమీషన్లు ఉన్నాయని ప్రతిపక్షం ఆరోపించగా, 'అసెంబ్లీలో చూసుకుందాం' అంటూ అధికారపక్షం దాటవేస్తోంది. సవాల్ విసిరేటప్పుడు గన్‌పార్క్, ప్రెస్‌క్లబ్ అని వీధులలోకి తెచ్చి.. తీరా చర్చకు వచ్చేసరికి 'సభలోనే తేల్చుకుందాం' అనడం ప్రజల ముందు కుప్పి గంతులు వేయడమే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

రాజకీయ క్రీడలో మీడియా, ప్రజలు 'ఫూల్స్'

ప్రభుత్వం మారినప్పుడు కొత్త ప్రభుత్వం గత ప్రభుత్వ లోపాలను ఎండగట్టడం,తన ప్రణాళికలను వివరించడం సహజం. కానీ, ప్రస్తుతం నడుస్తున్న సవాళ్ల పర్వం కేవలం 'డైవర్షన్ పాలిటిక్స్' అంటే.. ప్రజల దృష్టి మళ్లించే రాజకీయం మాత్రమేనని స్పష్టమవుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. రుణమాఫీ, నిరుద్యోగ నిధులు, రైతు భరోసా, కొత్త నోటిఫికేషన్లు వంటి కీలక ప్రజా సమస్యలపై ప్రజల్లో వస్తున్న అసంతృప్తిని పక్కదారి పట్టించడానికి అధికార పార్టీకి ఈ సవాళ్లు ఉపయోగపడుతుంటే.. క్షేత్రస్థాయిలో తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు ఇదొక 'మైలేజ్ టూల్'గా మారింది.

జూలై 2వ తేదీన ఉదయం నుంచి సాయంత్రం వరకు మీడియా ఛానళ్లలో 'బ్రేకింగ్ న్యూస్'ల పేరిట నడిచిన ఈ రచ్చ, అంతిమంగా ప్రజలకు అందించిన సందేశం మాత్రం ఏమీ లేదు. రాజకీయ నాయకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజలను, మీడియాను వాహకాలుగా వాడుకొని వదిలేస్తారన్న అంశం తేటతెల్లమైందన్న చర్చ రాష్ట్రవ్యాప్తంగా నడిచింది. చర్చల పేరుతో ఊదరగొట్టడం, తీరా సమయానికి అరెస్టుల నాటకాలు, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం ద్వారా కాలయాపన చేస్తున్నారు తప్ప, రాష్ట్ర ప్రయోజనాలపై ఎవరికీ పట్టింపు లేదని తేలిపోయిందంటున్నారు నిపుణులు.

వేదిక ఏర్పాటు చేస్తాం: బీజేపీ

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఆడుతున్న ఈ రాజకీయ క్రీడను గమనిస్తున్న మూడో ప్రధాన పార్టీ భారతీయ జనతా పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రెండు పార్టీలు కలిసి ప్రజలను మభ్యపెడుతున్న వేళ.. తామే అసలైన వేదికను సిద్ధం చేస్తామని ప్రకటించింది. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాటకాలకు స్వస్తి పలికి.. రాష్ట్రం అప్పుల అసలు రికార్డులను, గురుకుల టెండర్లలో జరిగిన అంతర్గత ఒప్పందాలను ప్రజల ముందు ఉంచుతామని స్పష్టం చేస్తోంది. నాటకాలు ఆడే రెండు పార్టీలను ఒకే వేదికపైకి తెచ్చి, ప్రజల సాక్షిగా వారి అసలు రంగులను బయటపెట్టేందుకు సిద్ధమని తెలిపింది.

ఈ పరిణామాలపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ ఘాటుగా స్పందిస్తూ, కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న వ్యవహారం 'బిగ్ బాస్' షోను తలపిస్తోందని ఎద్దేవా చేశారు. పైకి పోరాటంలా కనిపిస్తున్నా, ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. రాబోయే రోజుల్లో ఈ రెండు పార్టీలకు ప్రజల నుండి 'డబుల్ ఎలిమినేషన్' తప్పదని, తెలంగాణలో బీజేపీ ఆధ్వర్యంలో 'డబుల్ ఇంజిన్' సర్కార్ రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఆ రెండు పార్టీల బండారాన్ని ఈ క్రమంలోనే ప్రజల సమక్షంలో బయటపెట్టేందుకు బహిరంగ చర్చ నిర్వహించడానికి తమ పార్టీ సిద్ధంగా ఉందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు చెప్పారు. టెండర్ల కుంభకోణాలు, అవినీతి, పాలనలో ఆయా పార్టీల వైఫల్యాలకు సంబంధించిన వాస్తవాలు, గణాంకాలు, ఆధారాలతో వాటి నిజస్వరూపాన్ని ప్రజల ముందు ఉంచేలా ఒక బహిరంగ చర్చా వేదికను ఏర్పాటు చేస్తుందని ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందం కుదిరిందని, అందుకే బీఆర్ఎస్ నేతలపై అనేక కేసులు ఉన్నప్పటికీ రేవంత్‌రెడ్డి సర్కారు వారిలో ఎవరినీ అరెస్టు చేయడం లేదని బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. ఈ రెండు పార్టీల అంతర్గత కుమ్మక్కు రాజకీయాలను, నాటకాలను బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. అసెంబ్లీ సాక్షిగా అవినీతిపై చర్చ పెట్టినా తమ పార్టీ పాల్గొంటుందని, గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు చేసిన రూ.లక్షల కోట్ల అవినీతిని ప్రజల ముందు పెడతామని స్పష్టం చేశారు.

సవాళ్ల విసరడం.. తీరా సమయానికి తోకముడవడం తెలంగాణ రాజకీయ సంస్కృతి కాదని, అధికారంలో ఉన్నవారు బాధ్యతాయుతంగా సమాధానం చెప్పాలని విశ్లేషకులు అంటున్నారు. ఇప్పటికైనా ఈ వీధి పోరాటాలు, ప్రచార ఆర్భాటాలు ఆపి.. అసెంబ్లీ వేదికగానో, లేదా ప్రజల ముందో నిజాయితీతో కూడిన చర్చకు ప్రభుత్వం, ప్రధాన ప్రతిపక్షం సిద్ధం కాకపోతే.. తెలంగాణ సమాజం వీరిని విశ్వసించదన్న అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి.

సుజాత గోపగోని
సీనియర్ జర్నలిస్ట్, 6302164068

భాగం-44

స్వాతంత్ర్యం – సద్వినియోగం

వ్యక్తిగత స్వేచ్ఛ – స్వాతంత్ర్యాలను గురించి పాశ్చాత్య రాజనీతి శాస్త్రవేత్తలు అనేక రకాలుగా మాట్లాడారు. ఒకదశలో ప్రభుత్వజోక్యం వ్యక్తి స్వాతంత్ర్యాన్ని హరిస్తుంది కాబట్టి పౌరుల జీవితాల్లోని ఏ దశలోనూ ప్రభుత్వం కల్పించుకోకూడదంటూ వ్యాఖ్యానించారు. అలాంటి వ్యాఖ్యలను శ్రీ కరపాత్రీ స్వామి ఖండిస్తున్నారు.

పురోగతికి ఆటంకాలు కలిగించే అంశాలను తొలగించడం ప్రభుత్వానికి అవశ్య కర్తవ్యం. వికాసవాదులు, ఆధునిక ఆలోచనాపరులలో కనిపించే అతిపెద్ద దోషం ఏమిటంటే పూర్వ కాలంలోని నిర్ణయాలను, సత్యాలను నిమ్నస్థాయికి చెందినవిగానూ... ఉత్తరోత్తర కాలాల్లో వచ్చిన వాటిని ఉన్నత శ్రేణికి చెందినవి గానూ వారు భావిస్తారు. అందుకే వారు నిశ్చిత విషయాల్లో కూడా ఎప్పుడూ దేనికోసమో వెతుకుతూ ఉంటారు. కొత్తకొత్త వ్యవస్థల రూపకల్పనలో నిమగ్నమై ఉంటారు. కానీ ప్రమాణాల ద్వారా నిరూపితమైన తత్త్వశాస్త్రాలు కాలాంతరంలోనూ, దేశాంతరంలోనూ కూడా అన్యథా పరిణమించవు. ఈ దృష్టితో చూస్తే అపౌరుషేయాలైన వేదాలు, వాటిని అనుసరించి వచ్చిన శాస్త్రాలు, సర్వజ్ఞులైన మహర్షులు, రాజర్షులు తమదైన బుతంభరా ప్రజ్ఞతో పాటు సఫల ప్రయోగాల ద్వారా చేసిన బోధనలు త్రికాలాబాధ్యమైన సత్యాలు, ఉపయోగకరమైనవి. వాటిని అనుసరించడం సమాజం, దానిలో భాగమైన వ్యక్తుల కర్తవ్యం.

శాస్త్రం, సమాజం స్థిరమైన వస్తువులు. వాటి ధార్మిక, సాంస్కృతిక స్వరూపం, సభ్యత కూడా స్థిరమైనవే. అయితే రాజ్యలక్ష్మి అస్థిరమైనది. విశేషించి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవడానికి అందరూ ప్రయత్నిస్తారు. ఏ విధమైన భావజాలానికి ఎక్కువగా ప్రజల మద్దతు లభిస్తుందో వారికి పాలనాధికారం లభిస్తుంది. అధికారం ఫలితంగా విద్య, సంపద, ధర్మం అన్నింటినీ తమ అధీనంలోకి తీసుకోవాలనుకుంటారు. ఈ మూడు విషయాల్లో ప్రభుత్వ జోక్యం పెరిగితే సంస్కృతి, నాగరికత, ధర్మం (మతం)లో పూర్తి మార్పులు సంభవిస్తాయని చెప్పనవసరం లేదు. అప్పుడు సమాజ స్థిరత్వం కూడా నాశనమవుతుంది.

'అధికారం ఎల్లప్పుడూ మంచి వ్యక్తుల చేతుల్లోనే ఉంటుంది' అని కూడా చెప్పలేం. శాంతికాముకులైన ఆలోచనాపరులు, గంభీర స్వభావులైన పండితులు, మోసకారులు కానివారు వెనకబడిపోతారు. మోసగాళ్లు,అసమర్థులు పాలనకు ముందుకు వస్తారు'అన్నది మనకు అనుభవంలోకి వచ్చిన విషయమే. ఇటువంటి పరిస్థితుల్లో పాలకులు తరచుగా మారుతూ ఉంటారు. అంతేకాకుండా సంస్కృతి, నాగరికత, విద్యలలో అనేక మార్పులు జరుగుతుంటాయి. అప్పుడు సమాజ ఏకరూపత, స్థిరత్వం అసాధ్యం అవుతాయి.

చాలామంది వికానవాద నియమాన్ని అనుసరించి, ఉత్తరోత్తర కాలాల్లో అభివృద్ధి జరుగుతూ వస్తోంది అని నమ్ముతారు. కానీ ఈ అభిప్రాయంలో మళ్లీ పూర్వకాలంలో మాదిరిగా మానవులు అజాగ్రత్తలో పడిపోతారు.పురుషార్థ సాధనకు ఎలాంటి ప్రాధాన్యమూ లేకుండా పోతుంది. కానీ వాస్తవిక పరిస్థితి ఏమిటంటే... అజాగ్రత, సావధానతల వల్ల పతనం, అభ్యుదయం అనేవి స్పష్టంగా పరిలక్షితం అవుతుంటాయి. అందువల్ల ప్రతిదీ ప్రభుత్వాల మీద వదిలేయడం సరైనది కాదు.

పౌరుల సామాజిక,వ్యక్తిగత జీవితాల్లో ప్రభుత్వం కనీస స్థాయిలో జోక్యం చేసుకోవడం అనే సిద్ధాంతం శాస్త్రానికి అనుగుణంగా ఉంటుంది. అంతేకాకుండా ధార్మిక, సామాజిక నియమాలను అందరూ పాటించాలని ఆశిస్తున్నారు. న్యాయం, భద్రత, సమష్టి ఆరోగ్యం, సువ్యవస్థ, శుభ్రత మొదలైనవాటిని ప్రభుత్వం సక్రమంగా చేయగలుగుతుంది. ప్రస్తుతం ప్రతి వ్యక్తి జీవనరంగంలో ప్రభుత్వమే ఆధిపత్యం చలాయిస్తోంది. పాలనా యంత్రాంగంలో సాధారణ పౌరుడు నగణ్యమైన భాగంగా మారిపోతూ వస్తున్నాడు. అతడికి వ్యక్తిగత అభివృద్ధికి, తాత్త్విక విచారానికి ఎటువంటి స్వతంత్రమూ లేదు.

మిల్ దృక్కోణంలో, 'మద్యపానం, జూదం వంటి వ్యక్తిగతంగా భావించే కార్యకలాపాలు కూడా సమాజంపై ప్రభావం చూపుతాయి'. ధనాన్ని, సమయాన్ని అటువంటి అనుచిత కార్యాలలో వృథా చేయడం కంటే, సముచిత కార్యాలలో వినియోగిస్తే సమాజానికి కచ్చితంగా లబ్ధి చేకూరుతుంది. ఒక్కవ్యక్తి అయినా సరే దురాచారిగా ఉంటే సమాజం కలుషితం అవుతుంది. అతనిలోని చెడు సంస్కారాలు ఇతరులపై ప్రభావం చూపుతాయి. అంతేకాకుండా వ్యక్తుల సముదాయమే సమాజం అవుతుంది. అందుకే వ్యక్తి కలుషితుడైతే సమాజమూ కలుషితం అయినట్లే.

'మానవుడు స్వతంత్రుడిగానే జన్మించాడు. అయినప్పటికీ అడుగడుగునా శృంఖలాబద్ధుడై ఉన్నాడు'... రూసో చెప్పిన ఈ వాక్యసారం ఏమిటంటే... వ్యక్తిగత స్వాతంత్ర్యము, సామాజిక కట్టుబాట్లు పరస్పర విరుద్ధమైనవి. అయితే భారతీయుల భావనలలో స్వాతంత్ర్యేచ్ఛ సహజమైనది. మనిషి సాధించాల్సిన పరమ లక్ష్యం. కానీ దానిని పూర్తిగా పొందడానికి కొంత స్వాతంత్ర్యాన్ని త్యాగం చేసి, మతపరమైన, సామాజికమైన బంధనాలను అంగీకరించి స్వీకరించడం అత్యంత ఆవశ్యకం. అధిక లాభాలను పొందడం కోసం వ్యాపారి కూడా అధికంగా డబ్బు వ్యయం చేయాల్సి వస్తుంది కదా... ఇది అలాంటిదే.

అందువల్ల, వాస్తవిక స్వాతంత్ర్యాన్ని రాజ్య నియంత్రణ చేతనే పొందవచ్చని రూసో కూడా భావించాడు. ఈ దృష్టికోణంలో వ్యక్తి,సమాజము పరస్పర పోషకులనే అనే భావంలో నడుస్తుంది. ఒకదానికొకటి విరోధులు కారు. అక్కడ ఒక విధమైన రాజీతో పనులు సాగిపోతుంటాయి. సమష్టి హితానికి విరుద్ధం కాని స్వతంత్రాన్ని సద్వినియోగం చేసుకోవలసి ఉంటుంది.

హిందీమూలం : కరపాత్రీ స్వామి
అనువక్త : నేతి సూర్యనారాయణశర్మ


జూలై 16 పురి రథయాత్ర

జయహో....జగన్నాథ!!

సప్త మోక్షనగరాలలో ఒకటిగా, 'చార్‌ధామ్'ల్లో ఒకటిగా కీర్తినందుకున్న జగన్నాథ క్షేత్రం పురీ.'పురి' అంటే నివాసం.ఈ పురుషోత్తమ క్షేత్రం ఆంగ్లేయుల పాలనలో 'పూరీ'గా వ్యవహారంలోకి వచ్చింది. రెండవ ద్వారక, శ్రీక్షేత్రం, దశావతార క్షేత్రం, జగన్నాథ క్షేత్రం, భూస్వర్గం, నీలాచల క్షేత్రం అనీ అంటారు. బ్రహ్మ, స్కంద, విష్ణు, పద్మ, మార్కేండేయ పురాణాల్లో; సూత, వాసుదేవ, కపిల సంహితలు తదితర గ్రంథాలలో ఈ క్షేత్రం విశిష్టతను వివరంగా ఉంది. భారతీయ సనాతన ధర్మానికి పట్టుగొమ్మగా భావించిన శంకరభగవత్పాదులు అక్కడ పీఠాన్ని స్థాపించారు. వారి విరచిత 'జగన్నాథ స్వామీ! నయన పథగామీ భవతు మే..' అనే జగన్నాథాష్టకం భక్తులకు నిత్య పఠనీయం.

క్షేత్ర స్థలపురాణాన్ని బట్టి, అవంతీనగర మహారాజు ఇంద్రద్యుమ్నుడు ఇక్కడి దేవతామూర్తులను ప్రతిష్ఠించి, నేటి ఆలయాన్ని నిర్మించాడు. ఒక గాథ ప్రకారం ఆయనకు కలలో కనిపించిన దృశ్యం ఆధారంగా, సముద్రంలో తేలుతున్న కొయ్యను బద్దలు కొట్టించి, దానితో విగ్రహాల తయారీ బాధ్యతను విశ్వకర్మకు అప్పగించాడు. మరో పురాణగాథ ప్రకారం, శ్రీమహావిష్ణువు ఆజ్ఞ మేరకు విధాత మారురూపంలో ఇంద్రద్యుమ్న మహారాజు వద్దకు వచ్చి, సముద్రంలో కొట్టుకు వచ్చిన నారాణయణ స్వరూపాలైన కొయ్యదుంగలను విగ్రహాలుగా మలచవలసిందిగా సూచించాడు. విగ్రహాల తయారీ ప్రక్రియ ఏకాంతంగా ప్రారంభమైంది. అయితే రోజులు గడుస్తున్న కొద్దీ మందిరం నుంచి శబ్దాలు వినిపించకపోవడంతో మహారాణి గుండిచ్చాదేవితో కలసి గడువుకు ముందే గది తలుపులు తెరిపించారు. అక్కడ అసంపూర్తి విగ్రహాలు తప్ప శిల్పి కనిపించలేదు. ఆ దృశ్యం కలత కలిగించినా, భగవానుడి ప్రాదుర్భావాన్ని చూసి కృతార్థులైనట్లు ఆ రాజ దంపతులు భావించారు. ఆ అసంపూర్ణ దేవతామూర్తులను తొలుత గుండిచా మందిరంలో భద్రపరిచారు. అనంతరకాలంలో ధర్మశీలురైన మహారాజుల ఆధ్వర్యంలో చిన్న, పెద్ద అనేక ఆలయాలు నిర్మితమయ్యాయి. ప్రతి ఆలయానికి సంబంధించి గాథలు ప్రచారంలో ఉన్నాయి.

ప్రధాన ఆలయంలో 'రత్నవేది' అనే వేదికపై జగన్నాథ, బలభద్ర, సుభద్ర, సుదర్శన దారువిగ్రహాలు కొలువుదీరి ఉంటాయి.'జ కారస్తు జగన్నాథః బలభద్రో గ కారకః న కారో సుభద్ర రూపాచ థ కారోపి సుదర్శనః'-పరబ్రహ్మం నాలుగు రూపాలను దాల్చింది. మొదటి ముగ్గురు మూర్తులు వరుసగా, కాళీ, తారా, భువనేశ్వరీ యంత్రాలపై విరాజిల్లుతుంటారని ప్రసిద్ధి. అలాగే వారికి వరుసగా గోపాల, వాసుదేవ, భువనేశ్వరీ పూజా విధానాల్లో, సుదర్శనుడిని సుదర్శన, నారసింహ మంత్రాదులతో అర్చిస్తారు. వారితోపాటు మాధవుడు, శ్రీదేవ, భూదేవి విగ్రహాలు అష్టధాతు మూర్తులుగా కొలువై ఉంటారు.

నాలుగు దారువిగ్రహాలు చతుర్వేదాలకు ప్రతీకలుగా భావిస్తారు.జగన్నాథ, బలభద్ర, సుభద్ర, సుదర్శనదారు విగ్రహాలను వరుసగా, రుగ్వేద, సామ, యజు,అధర్వణ వేదాల ప్రతీకలుగా భావిస్తారు. గుండ్రంగా, రెప్పలు లేకుండా ఉండే జగన్నాథ నేత్రాలను 'మా స్వామి రెప్పవేయకుండా జగతిని కాపాడు తున్నాడు' అని భక్తకోటి భావిస్తుంది.

పన్నెండు లేదా పందొమ్మిదేళ్లకు ఒకసారి వచ్చే అధిక ఆషాఢ మాసంలో దైవ నూతన విగ్రహాలను ప్రతిష్ఠిస్తారు. దీనికే 'నవకళేబరోత్సవం' అని పేరు. ఇది.. జన్మ, మరణం, పునర్జన్మల భావాన్ని సూచించే అత్యంత పవిత్రమైన ఆచారం. ఈ శతాబ్దిలో 2015లో ఈ ఉత్సవం జరిగింది. తిరిగి 2034లో నిర్వహిస్తారు.

214 అడుగుల ఎత్తున గల ఆలయ శిఖరంపై గల 'నీలచక్రం'పై నిత్యం నూతన ధ్వజాన్ని కడతారు. అది గాలికి వ్యతిరేక దిశలో కదలడం విశేషం, ఆశ్చర్యకర అంశం.

అక్కడి సముద్రంలో, ఇతర జలాశయాల్లో స్నానంలోని మహాత్మ్యం అనేక శాస్త్రాల్లో వర్ణితమైంది.

విశిష్ట రథోత్సవం

ఈ క్షేత్రంలో దేవదేవుడికి ఏటా జరిగే పాతిక పైగా ఉత్సవాల్లో అదిపెద్దది, విశ్వవ్యాప్తమైనది ఆషాఢ శుద్ధ విదియనాటి రథోత్సవం.'హరిబోలో... జై జగన్నాథ్' నినాదాలతో లక్షలాది భక్తులు ఈ ఉత్సవంలో పాల్గొంటారు. గర్భాలయంలోని మూలవిరాట్‌లకు అర్చనాదులు నిర్వహించి రథాలపై ఆశీనులను (పహండి) చేస్తారు.ఆ సమయంలో సామాన్యులకు సయితం మూలమూర్తులను తాకే అవకాశం కలుగుతుంది. పురీ మహారాజు బంగారు పిడిగల చీపురుతో రథాన్ని శుభ్రంచేస్తారు.స్థానిక గోవర్ధన పీఠం శంకరాచార్యులు రథస్థ మూర్తులను దర్శించిన తరువాత రథయాత్ర అంగరంగ వైభవంగా ప్రారంభమవుతుంది. జగన్నాథ రథపాలకుడు గరుడుడు కాగా, దారుకుడు సారథి. బలభద్రుడి రథపాలక, సారథులు వసుదేవుడు, మాతలి. సుభద్ర రథపాలకురాలు జయదుర్గ కాగా, సారథి అర్జునుడు. ఈ దేవతామూర్తులు గుండిచా మందిరంలో తొమ్మిది రోజులు విడిది చేసి తిరుగు ప్రయాణం (బాహుదాయాత్ర) అవుతారు. ఆ సమయంలో వారిని రత్నాభరణాలతో విశేషంగా (నునావేష) అలంకరిస్తారు. ప్రయాణ సాధనాలు అంతగా అందుబాటులో లేని కాలంలోనూ భక్తులు నెలల తరబడి యాత్రలు చేస్తూ క్రూరమృగాలను కూడా లెక్కచేయ కుండా వచ్చి స్వామిని సేవించుకొనేవారు.

పురీ మహా ప్రసాదం 'అన్నబ్రహ్మ' జగత్ప్రసిద్ధం. జగన్నాథుడి తరువాత అక్కడ అమ్మవారు 'విమలాదేవి'కి నివేదించిన తరువాతే అది 'మహా ప్రసాదం' అవుతుంది. 'ఇందులోని ప్రతి మెతుకూ సాక్షాత్తు గోవిందుడే కనుక దీనిని అన్నంగా కాకుండా విష్ణుస్వరూపంగా చూడాలి' అని పురాణవాక్కు.

ఈ ప్రసాదం స్వీకరణలో, అశౌచం,ఎంగిలి; స్పృశ్యులు, అస్పృశ్యులు అనే వివక్షకు తావు లేదు. 'సర్వం జగన్నాథం'అనే నానుడి అలా వచ్చినదే అంటారు. అనాదిగా ఈ సర్వసమానత్వం ప్రకటిత మవుతూనే ఉంది. భారత ఏకత్వం, అఖండత్వానికి ఈ సమానత్వం ఒక సజీవ ప్రమాణమని విజ్ఞులు చెబుతారు.

'పురుషోత్తముడైన జగన్నాథ క్షేత్ర విషయాలు రహస్యమైనవి. అవి దేవతలకు తెలియడమే కష్టం. ఇక మానవుల సంగతి ఏమిటి?('సర్వం రహస్యం పురుషోత్తమస్య! దేవాః నజానంతి కుతో మనుష్యః') అని ఆర్యవాక్కు.

'నీలాచల నివాసాయ నిత్యాయ పరమాత్మనే
సుభద్రా పూర్వ జాతాయ జగన్నాథాయ మంగళమ్'

– స్వామి

అలాంటి మహాపురుషుని నానప్పశెట్టి వెకిలిగా మాట్లాడటం ఆయనను రెప్పపాటు కాలంలోనే కన్నెర్రజేసేలా రెచ్చగొట్టిందని తిమ్మప్ప గుర్తించాడు.

అప్పుడన్నాడు గణపతిదేవుడు.అంతవరకు ఎప్పుడూ తిమ్మప్ప గుర్తించని అధికార కంఠంతో... "ఎవరు నువ్వు? నేనెక్కడున్నాను? తిమ్మప్పా? తిమ్మప్ప! ఏమైంది?కవ్వల మహారాణిగారెక్కడ??"

తిమ్మప్ప ఆయనకు దగ్గరగా పరుగున వచ్చి చెప్పబోతుండగా...

"ఈడ ఆమె లేదు. మేవే.. పల్లకిలో అక్కడి నుంచి నిన్ను.. దానికి తెలవకుండా ఇక్కడికి మా శెట్టి దగ్గరికి తీసుకొచ్చాం.." గౌరయ అన్నాడు.

లిప్తల కాలంలో గణపతిదేవునికి అవగతమైంది. తనను వీళ్లిద్దరూ..కవ్వలకు తెలియకుండా శెట్టి వద్దకు తీసుకువచ్చారని..

యుద్ధతంత్రాలు ఆయనకు కరతలామలకం. అయినా శత్రువు కొత్త తంత్రం పన్నినప్పుడు అది గుర్తించినప్పుడు ఇలాగే ఉంటుంది. శత్రురాజులు చేసే అవ మానాలు అత్యంత హేయం. అంతకంటే చావే నయమనిపిస్తుంది. కానీ ఇది వేరు. పెద్ద కవ్వలపై ఉన్న అవ్యాజ్యానురాగం వల్ల బాలకవ్వల ఆగ్రహాన్ని, పగను గుర్తించి, గౌరవించి ఆమె వెంట గంగిగోవులా తలవంచుకుని బందీగా వెళుతున్నాడు.

అలాంటిది...ఇదేవిట? ఆమెను ఏమార్చి మధ్యలో వీళ్లిద్దరూ తనను మరో చోటికి తరలించడమా.. హతవిధీ! వీళ్లిద్దరూ ఈ రోత వణిజుని మనుష్యులా! వీళ్లిద్దరూ ఆమెను మోసగించి వీడికి సహాయపడటం ఏవిటి? అసలు ఈ శెట్టి కవ్వలకు చేసిన సహాయాలు ఏవిటి?ఏమి ఆశించి చేస్తున్నట్లు..

"సరే.. సరే. శెట్టి నువ్వేవ్వరో నాకు తెలియదు. నేనెవ్వరో నీకు తెలుసా? ఒక మహారాజుతో..ఓటమి ఎరుగని కాకతీయవంశ మహారాజుతో మాట్లాడు తున్నావని గుర్తించడం నీకు అవసరం శెట్టి!!" తన అసలు సిసలు అధికార కంఠంతో హెచ్చరించాడు గణపతిదేవుడు.

"నువ్వెవడివైతే నాకేంది. ఇక్కడ ఇప్పుడు ఈ చీమలు దూరని చిట్టడవిలో నేనే మహారాజుని. నువ్వు పిలిస్తే పలకడానికి నీ భటులు,పరిచారులు ఇక్కడెవ్వరూ లేరు. ఉన్న ఇద్దరూ నా మనుషులు. నేను ఊ..అంటే నిన్ను ఇక్కడికిక్కడే చంపేస్తారు. 'ఒక ఊరి రాజు మరో ఊరికి వెట్టివాడు' అని ఊళ్లో సామెత వినే ఉంటావ్. ఇప్పుడు నువ్వు నాకు వెట్టివాడివి. నేనే నీకు మహారాజును.అది గుర్తెట్టుకో.." అన్నాడు వెకిలిగా.

పట్టరాని క్రోధం పెల్లుబికినా తమాయించుకున్నాడు గణపతి దేవుడు. అయన ముఖంలోని భావాలను చదువుతూ ఓ చెట్టు మొదట్లో విలాసంగా కూర్చున్నాడు నానప్ప.

ఎదురుగ నిలబడి ఉన్నాడు గణపతిదేవుడు.

ఆయన్ను మరింత అవమానిస్తున్నట్లు కాలుమీద కాలు వేసుకున్నాడు నానప్ప.

అలా ఓ మహారాజును అవమానిస్తూ మాట్లాడటం ఆ వణిజునికి గొప్ప ఆనందాన్నిస్తోందని గణపతిదేవుడు గుర్తించాడు. యుద్ధం గెలిచిన మహారాజులు ఓడిన రాజులను ఎలా అవమానిస్తూ మాట్లాడతారో ఆయనకు తెలుసు.

లిప్తకాలం కళ్లు మూసుకున్నాడు. లోలోన ఆయనలోని మహావీరుడు యుద్ధ సంసిద్ధమౌతున్నాడు.

"నిన్ను ఆ పొగరుపోతు కవ్వల ఎక్కడికి తీసుకుపోతందో!ఎందుకు తీసుకుపోతదో నాకు తెలవదు. అది దొంగచాటుగా తీసుకుపోతన్నది కాకతీయ మహారాజు గణపతిదేవుడుని అని ఈళ్లు నాకు వచ్చి చెప్పారు. మతిపోయింది. నాకు రాజ్యాలూ వద్దు.. యుద్ధాలూ వద్దు. నాకావాల్సింది అది..అది కావాలి.."

ఇప్పుడు"శెట్టీ! ఆపు నీ వాచాలత్వం. ఎక్కువగా మాట్లాడుతున్నావు. నేనేవిటో నీకు తెలియదు. ఇప్పటికిప్పుడు ఇక్కడికిక్కడే నిన్ను ఖండఖండాలుగా నరికి కాకులకు గ్రద్దలకు వేస్తాను. జాగ్రత్త!!" గర్జించాడు గణపతిదేవుడు.

పగలబడి నవ్వాడు శెట్టి.

గౌరయ గట్టిగా ఆయనతో గొంతు కలపగా తిమ్మప్ప కూడా ముసిముసిగా నవ్వాడు.

"నిన్ను ఓ ఆడది బంధించి తీసుకుపోతోంది. దానినే ఏమీ చెయ్యలేక పోతున్నావ్..అట్టాంటిది దానికి అన్ని సమకూర్చిపెడుతున్న నన్ను ఏమి చేస్తావ్.. నా శక్తియుక్తులు నువ్వే గుర్తించు. దాని కొగిలి కోసం నిన్ను వదిలేస్తున్నా. లేకపోతే నావాళ్లతో నిన్ను ఇక్కడే పాతేయిస్తా..ఏవనుకున్నవో..!" తర్జనితో వెకిలిగా బెదిరించాడు నానప్ప.

అతని మాటలు, శారీరక భాష క్షణక్షణానికి గణపతిదేవునిలో తీవ్ర అసహనాన్ని పెంచుతున్నాయి.

ముఖ్యంగా కవ్వలను 'పొగరుబోతు', 'అది' అని.. పేర్కొనడం.. బుల్ బుల్ పిట్టా అనడం.. అన్నింటిని మించి 'ల'కార ప్రయోగం చేయడం.

గౌరయ పెద్దగా నవ్వాడు. "అదంటే మా శెట్టి గారికి మహా ఇది.." అన్నాడు.

శెట్టిని సంతోషపరచాలని గౌరయ పవిత్ర ఆశయం.మహారాజు కంటే ఇప్పుడు శెట్టే మహాబలవంతుడిగా వాడికి అర్థమైంది. కాని రానున్న ముప్పును వాడు గుర్తించలేదు. గుర్తించేలోపే వాడికి జరగరాని అనర్థం అనుభమైంది.

అనవ్యం, అనవానం, అవమానం..లాంటి ఎన్నో నీచవు

గణపతిదేవుడు

44

'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

ధోరణులతో వీళ్లు తనతో ప్రవర్తించడం..ముఖ్యంగా కవ్వలను నీచంగా,అవమానకరంగా మాట్లాడడాన్ని గణపతిదేవుడు వినలేని మాటలతో సంబోధించడం..

శరీరమూ,మనస్సు అవమానంతో నియంత్రణ తప్పాయి. భరించలేని క్రోధంతో దగ్గరున్న పెద్ద బండరాయి ఎత్తి గౌరయ వైపు విసిరివేశాడు. అది సరాసరి వెళ్లి వాడి వక్షస్థలాన్ని బలంగా తాకింది. మరుక్షణం దబ్బున పడిపోయాడు.

లిప్తకాలంలో బండరాయిని విసిరిన ఆయన చురుకును, వేగాన్ని చూసి నానప్పశెట్టి, తిమ్మప్ప స్థాణువులైపోయారు.

'ఆయనను అవమానించి మాట్లాడి తప్పు చేశామేమో' అని గుర్తించే సరికే అనర్థం జరిగి పోయింది.

క్రోధంతో ఊగిపోతున్న గణపతిదేవుడు పక్కగా పడి ఉన్న ఎండుకర్రను అందుకున్నాడు. దానికి అటూ ఇటూ గల కొమ్మలను, రెమ్మలను విరిచి గొడ్డలి కర్రలా చేశాడు. దాన్ని ఒడుపుగా పట్టుకుని ఓ చెట్టు పైభాగాన్ని బలంగా కొట్టాడు. అది రెండుగా చీలిపోయింది. గట్టి రాయిని తీసుకుని ఆ కర్ర చీలికలో ఉంచి పక్కగా వేలాడుతున్న మర్రిఊడను తెంపి వేగంగా, నైపుణ్యంగా కర్రకు రాతిని గట్టిగా కట్టేశాడు. ఆదిమానవుడు ఉపయోగించుకున్న రాతి గొడ్డలిలా అది కనిపిస్తోంది.

మరుక్షణం దానితో నేలపై పడున్న గౌరయ తలపై ఒక్క వేటు వేశాడు.

అంతే.. ఆ రాతిగొడ్డలి తాపుకు అతని తల నిట్టనిలువునా చీలి పోయినట్లు రక్తం బుడబుడ పొంగింది. ఆతని శరీరం గిలగిలా తన్నుకులాడు తోంది.

నానప్పకు, తిమ్మప్పకు పై ప్రాణాలు పైనే పోయాయి.

మహావీరుడు అనేవాడు ఎలా ఉంటాడో వాళ్లకిప్పుడు అవగతమౌతోంది.

మహారాజులు, సైన్యాధికారులు, మంత్రులు తదితర రాజ్యపాలకులు ఇటీవల వణిజులకు ఇస్తోన్న గౌరవమర్యాదలతో రాజులపై నానప్పకు గౌరవం తగ్గిపోయింది. ఓస్ ఇంతేనా మహారాజులంటే..! 'నాకు వంగి నమస్కరిస్తున్నారంటే నేనే వాళ్లకన్నా గొప్పవాడిని' అనే ఓ అజ్ఞానపుటానందంలో అతడు బతుకుతున్నాడు. రాజవంశ అంతఃపుర కాంతలపై శృంగారమోజు పెంచుకున్నా డంటే ఆ చులకన భావనమే కారణం.

'మహారాజులను, వారి అంతఃపుర స్త్రీలను ఎవ్వరూ కన్నెత్తి చూడరాదు' అనేది అప్రకటిత శాసనం. చూస్తే క్షణాల కాలంలో ప్రాణాలు పోతాయని రాజభవన ఉద్యోగులు తదితర వర్గాల వారికి తెలిసిన వాస్తవం.

తన ముందు ఒంటరిగా నిలబడ్డ మహానేతను మరింత అవమానించడమే నానప్పకు ఆనందాన్నిచ్చే అంశం.

అయితే మహానేత ఎందుకు ఇలా తన ముందు నిలబడవలసివచ్చింది? అనే ఉదాత్త ఆలోచన అతనికి రాలేదు.

కానీ.. కానీ.. ఇప్పుడు ఒంటరిగా ఎలాంటి ఆయుధం లేని ఆ మహాయోధుడు నిరాయుధుడై ఒంటరివాడైనా కూడా, ఆమెను అసహ్యకరీతిలో సంబోధించిన గౌరయను అనే క్రూరుడిని అప్పటికప్పుడు దొరికిన దానితో కేవలం రెండు మూడు నిమిషాల్లో చంపివేయడాన్ని చూసిన నానప్ప కొయ్య బారిపోయాడు.

తను ఊహించిన దానికంటే గణపతిదేవుడు గొప్పయోధుడు అని తిమ్మప్పకు కూడా తెలిసి వచ్చింది. ముకుళితహస్తుడై మోకాళ్లపై జారిపోయి తలవాల్చి పెద్దపెట్టున ఏడుస్తూ కుమిలిపోతున్నట్లు కూర్చుండిపోయాడు.

ఊహించని పరిణామంతో బిత్తరపోయిన నానప్ప శరీరమంతా గజగజ వణకుతోంది.

గౌరయ శరీరంపై వంగి అతని చావు పరిపూర్తి అయినట్లు నానప్పకు అర్థమయ్యేలా చెప్పేలా అతని ముక్కు మూశాడు గణపతిదేవుడు. అప్పటివరకు ఊపిరికోసం విలవిలలాడుతున్న వాడి శరీరం అచేతనమయ్యింది.

అనంతరం రాతిగొడ్డలిని మళ్లీ అందుకుని, ఒడుపుగా తిప్పుతూ నానప్ప వంక చూస్తున్నాడు. ఆయన కళ్లు స్థిరంగా తీక్షణంగా చూస్తున్నాయి.

"ఏమిరా..అన్నావ్ నీచ వణిజా! ఓ రాచ మహిళను, ఓ అంతఃపుర కాంతను, ఓ దేవగిరిరాజ కుటుంబ స్త్రీని.. 'అది' 'ఇది' అంటున్నావ్. ఎంత అహంకారం? ఎంత పొగరు? ఎంత మూర్ఖత్వం? ఎంత నీచం?" అంటూనే గొడ్డలిని అతనిపైకి విసిరేశాడు.

అది గిరగిరా తిరుగుతూ వెళ్లి నానప్ప తలను తాకింది. అడవి అదిరి పోయేలా పెనుకేక పెట్టి పడిపోయాడు నానప్ప. తల ఎక్కడ చిట్లిందో తెలియడం లేదు కానీ రక్తం బయటపడి మెల్లమెల్లగా ముఖమంతా పాకుతోంది.

తీవ్రస్థాయికి చేరిన క్రోధంతో వేగంగా వెళ్లి నానప్ప గుండెలపై ఒక్క తన్ను తన్నాడు గణపతిదేవుడు.

"ఏమన్నావ్ నన్ను?ఒంటరినా?వెట్టివాడినా?నా గురించి ఇతరులు చెప్పడమే గాని నా గురించి నేనెప్పుడూ చెప్పుకోలేదు. నా గురించి ఏమి చెప్పుకోవాలో నాకు కూడా తెలియదు. కానీ ఈరోజు ఆ పరిస్థితి తెచ్చావ్. నేనేవిటో నేను చెప్పను. చెప్పలేను. కానీ చూపిస్తాను. నిన్ను ప్రాణాలతోనే ఖండఖండాలుగా నరికి కాకులకు, గ్రద్దలకు వేస్తాను. అదంతా నువ్వు చూశాక నీ ప్రశాంతమైన చావు కోసం ముక్కు మూస్తాను.." అంటూనే అటూ ఇటూ అంతా వెదకుతున్నట్లు చూశాడు.

ఆయన మాటల్లోని దృఢత్వం, స్థిరత్వం, ఆయన బలంపై ఆయనకున్న నమ్మకాన్ని చెబుతున్నాయి. ఆయనకు కలిగిన తీవ్రమైన స్పందనను ప్రతిఫలిస్తున్నట్లుగా దీర్ఘశ్వాసతో ఆయన ఎదురొమ్ము ఎగిసి ఎగిసి పడుతోంది. శరీరమంతా కంపిస్తోంది.

మత్తి భానుమూర్తి

ఈటె దెబ్బతిన్న అడవిపందిలా నానప్ప దొర్లిదొర్లి పెడబొబ్బలు పెడుతు న్నాడు. మట్టిలో పొర్లుతూ ఏడుస్తున్నాడు.

ఇదంతా కలా?నిజమా?అన్నట్లు దిమ్మెరబోయిన తిమ్మప్ప ఏడవాలో.. వద్దో తెలియనట్లు వణికి పోతున్నాడు. తలతిప్పి గణపతిదేవుని కదలికలను గమనిస్తున్నాడు.

గొడ్డలి కింద పడేసి పంచెను మోకాలి వరకు పైకెత్తి గోచీ బిగించి కట్టాడు గణపతిదేవుడు. నడుముకున్న ఇనుప రక్షణవలను సరిచేసుకున్నాడు. సాధారణంగా నడబంధానికి కత్తి; ఒర ఉంటుంది. రక్షణ వల ఉంది కాని కత్తి ఒర లేదు. తర్వాత ఛాతికున్న ఇనుప కవచాన్ని సరి చేసుకున్నాడు.

యుద్ధ స్కంధావారం నుండి తీసుకురావడంతో ఆయన శిరస్సుకు శిరస్త్రాణం, ఛాతీకి ఇనుప కవచం, నడుముకు నడబంధం,దానికి కత్తి ఒర ఉన్నాయి. శిరస్త్రాణం ఎక్కడ పడిపోయిందో తెలియదు కాని ఛాతీకి కవచం, నడుముకు నడబంధం అలాగే ఉన్నాయి. నిత్యమూ ఆయన కాలకృత్యాలు తీర్చుకునేవేళ వాటిని తీసి మళ్లీ ధరిస్తున్నాడు. ఆయుధం లేకున్నా ఆయన తన శరీరానికున్న రక్షణ వస్తువులను తగు జాగ్రత్తలతోనే కాపాడుకుంటున్నట్లు ఇప్పుడు తిమ్మప్ప గుర్తించాడు.

కవచం సరిచేసున్నాక జుట్టు మొత్తంగా రెండు చేతులతో పట్టి ముడి వేసు కున్నాడు. మళ్లీ గొడ్డలి పట్టుకుని వడివడిగా కదిలి తిమ్మప్ప దగ్గరకు వచ్చాడు.

"ఒరే!! ఏంట్రా నీ పేరు? ఆ.. తిమ్మప్ప కదూ? కదలకుండా అలాగే ఉండాలి. కోతివేషాలు వేశావో, ఇవ్వాళ కొడితే మాసం రోజుల తర్వాత చస్తావ్. జాగ్రత్త!! నువ్వు ఉండాలి. వీడు ఈ వెకిలి వణిజుడు నా చేతిలో ఎలా చస్తాడో నువ్వు చూడాలి. ప్రపంచానికి చెప్పాలి కదా..!" అంటూ చేతిలోని గొడ్డలితో తిమ్మప చుట్టూ గీత గీశాడు.

"ఇది దాటి ఇవతలకు వచ్చావో..ఆ పంది కంటే దారుణమైన చావు చస్తావ్.." చూపుడు వేలు కదుపుతూ హెచ్చరించాడు.వణికిపోతున్న తిమ్మప్ప తల ఎత్తకుండానే మరింత ముడుచుకుపోయాడు.

తర్వాత ఆయన ఏదో వెదకుతున్నట్లు చెట్లలోకి మాయమయ్యాడు.

ఇదంతా జరుగుతున్నంత సేపూ నానప్ప అడవి అదిరిపోయేలా పెడబొబ్బలు పెడుతూ నేలపై దొర్లిదొర్లి ఏడున్నన్నాడు. గంట తర్వాత గణపతిదేవుడు తిరిగి వచ్చేవరకు కూడా నానప్ప అలా రొప్పుతూ రోస్తూ ఏడుస్తూనే ఉన్నాడు.ఆతని ఆక్రందనలను వింటూ గణపతిదేవుడు గీసిన వృత్తంలో ముడుచుకుని కూర్చునున్నాడు తిమ్మప్ప.

ఇప్పుడు గణపతిదేవుడి చేతిలో రెండు మూడు వింతవస్తువులను తిమ్మప్ప గుర్తించాడు. మారణాయుధాల్లాంటివి. సగం విరిగిన తుప్పు పట్టిన ఖడ్గమో, బరిసో..! దంతాల కోసం ఏనుగులను వేటాడే వేటగాళ్లు ఉపయోగించే ఆయుధాలు, పులులను పట్టి చంపి వాటి తోలువలిచే ఆయుధాలు. అడవిలో వేటగాళ్లు ఎప్పుడో వదిలేసి పోయిన ఆయుధాలుగా వాటిని గుర్తించాడు తిమ్మప్ప. సగం విరిగినవి అడవిలో వదలివేయంగా తుప్పెక్కి ఉన్నాయి. తాడిమట్టలకు రెండువైపులా ఉండే రంపం లాంటి నల్లని అంచులు నాలుగైదు కలిపి తయారు చేసినట్లు ఓ దిట్టమైన రంపం లాంటిది.సన్నగా పొడవై దృఢమైన రాతిముక్కలతో చేసిన మొండి చాకులు, వంకర టింకర కర్రలతో చేసిన ఓ ఖడ్గం లాంటిది.రాతిని ఒడుపుగా పగలగొట్టి చేసిన గదలాంటిది.

పదును లేని మొండి మారణాయుధాలతో ఆయన తిరిగి రావడం గుర్తించిన తిమ్మప్ప పై ప్రాణాలు పైనే పోయాయి.

కిరీటం, ఆభరణాలు అలంకరించుకుని బంగారు సింహాసనంపై కూర్చుని వికటాట్టహాసాలతో ఆజ్ఞలు జారీ చేయడమే మహారాజుల కార్యక్రమం అనుకున్నాడు తిమ్మప్ప. కాని అరణ్యమధ్యలోనైనా, సముద్ర గర్భంలోనైనా..ఎక్కడైనా.. యుద్ధతంత్రజ్ఞత, వీరత్వాలతో శత్రువును సమూలంగా నాశనం చేయగల మహత్తర శక్తియుక్తులున్నవాడే మహారాజుగా రాజ్యమేల గలడని, అలాంటి మహాయోధులకే మహాయోధుడు ఈ గణపతిదేవుడని తిమ్మప్ప కు అర్థమైంది.

"ఏమిరా నానప్పా! బతికే ఉన్నావు కదా? ఉంటావని నమ్మి వదలి వెళాను. శత్రువును ఎన్ని రోజుల్లో, ఎలా చంపుతానని ప్రకటించానో..అలాగే చంపుతాను. చెప్పరా తిమ్మప్పా! మీ శెట్టిని ఎలా చంపుతానని ప్రకటించాను?" అడిగాడు గణపతిదేవుడు.

అడుగుతూనే తను తెచ్చిన ఆయుధాలను పరీక్షించుకుంటున్నాడు.

తిమ్మప్ప నోరు పెగలడం లేదు. నానప్ప పెడబొబ్బలు ఆగడంలేదు.

తక్షణమే జవాబివ్వని పరిచారకుని వైపు ఒక్క చూపు చూశాడు. తిమ్మప్ప తెప్పరిల్లి, "అదే మహారాజా! అదే.. ఏదో అన్నారు తమరు.." ఆయన మాట ఏదో చెప్పలేక గుర్తురాక సతమతమౌతున్నాడు.

"ఖండఖండాలుగా నరికి కాకులకు, గ్రద్దలకు వేస్తాను అన్నాను. విన్నావు కదా..??"

"వి..వి..వి.. విన్నాను మహారాజా!అవును అన్నారు.. అన్నారన్నారు.."

"అదేదో ఇప్పుడు నీకు చూపిస్తాను.. చూడు.." అంటూనే నానప్ప దగ్గరగా వెళ్లి రాతిగద లాంటి ఆయుధాన్ని బాగా పైకెత్తి అతని తొడపై ఒక్క దెబ్బ వేశాడు.

అంతే...నానప్ప అరుపు కంటే తిమ్మప్ప పెట్టిన పిచ్చికేకకు అడవి కంపించింది. తిమ్మప్ప స్పందనను ఊహించినట్లు గణపతిదేవుని పెదవులు లిప్తలో వెయ్యో వంతుకాలం చిన్నగా నవ్వినట్లు కదలాడాయి.

ఆ తర్వాత తన కళ్లముందు జరిగిన మారణహోమం చూస్తూ తన ప్రాణాలు ఎందుకు పోలేదా? అని తిమ్మప్ప కుమిలి కుమిలిపోయాడు.

తిమ్మప్ప పరమ క్రూరుడైన గిరిజనుడు. అడవిలోని ఎన్నో జంతువులను చంపిన అనుభవజ్ఞుడు. మనుషుల ప్రాణాలు అలవోకగా తీసేస్తాడు. శరీర భాగాలను ఒక్కటొక్కటిగా విడదీయగలడు. కుక్షి బేధనం చేసి పేగులు తీయగలడు. గర్భిణిని చంపి పసిగుడ్డును అవతలకు విసిరేయగలడు.చనిపోతూ గిలగిల కొట్టుకున్న వాళ్లను ఎందరినో చూశాడు. ఏడుపులు, ఆర్తనాదాలు, వేడికోళ్లు, కన్నీళ్లు అతనిని ఎప్పుడూ కదిలించలేదు.

కాని మనిషి చావకుండానే శరీరాన్ని ఖండఖండాలుగా నరికి ఎముకలను, మాంసాన్ని వేరువేరుగా చేతిలో పట్టేటంత ముద్దలుగా చేసి కాకులకు,గ్రద్దలకు పైకి ఎగరేయడాన్ని అతడెప్పుడూ చూడలేదు.

నానప్ప ప్రాణాలు పోకుండా, ముఖాన్ని ఏ

తిమ్మప్ప పరమ క్రూరుడైన గిరిజనుడు. అడవిలోని ఎన్నో జంతువులను చంపిన అనుభవజ్ఞుడు. మనుషుల ప్రాణాలు అలవోకగా తీసేస్తాడు. శరీర భాగాలను ఒక్కటొక్కటిగా విడదీయగలడు. కుక్షి బేధనం చేసి పేగులు తీయగలడు. గర్భిణిని చంపి పసిగుడ్డును అవతలకు విసిరేయగలడు.చనిపోతూ గిలగిల కొట్టుకున్న వాళ్లను ఎందరినో చూశాడు. ఏడుపులు, ఆర్తనాదాలు, వేడికోళ్లు, కన్నీళ్లు అతనిని ఎప్పుడూ కదిలించలేదు. కాని మనిషి చావకుండానే శరీరాన్ని ఖండఖండాలుగా నరికి ఎముకలను, మాంసాన్ని వేరువేరుగా చేతిలో పట్టేటంత ముద్దలుగా చేసి కాకులకు,గ్రద్దలకు పైకి ఎగరేయడాన్ని అతడెప్పుడూ చూడలేదు.

మాత్రం ఛిద్రం చేయకుండా రెండు గంటలు ఉంచి, ఆతని శరీరాన్ని ముక్కలుగా చేస్తుండగా చూడటం తాను చేసుకున్న పాపమని తిమ్మప్పే భావించాడు.

నానప్ప మధ్య మధ్య మూర్ఛపోయాడు. తిరిగి మేల్కొన్నాడు. తన శరీరం ఖండఖండాలు కావడం అతనికి తెలుస్తోందని తిమ్మప్పకు అనిపిస్తోంది.

నానప్ప ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసి పోయాయి. ఎవరో పిలిచినట్లు కొన్ని వందల కాకులు, గ్రద్దలు,మరెన్నో చిన్న చిన్న జంతువులు, క్రిమికీటకాలు అక్కడికి వచ్చి వాలాయి. వాటికి తిన్నంత తిండి,తాగినంత రక్తం..

నానప్ప శరీరభాగాలను అవి తినడాన్ని తృప్తిగా చూసుకున్న గణపతిదేవుడు దగ్గరలోని కాలువలో ఒళ్లు కడుక్కుని వచ్చాడు.

ప్రశాంతంగా మారిన గణపతిదేవుడు, "'తిమ్మప్పా!ఆకలవుతోంది. తినడానికి ఏవైనా పళ్లు దొరుకుతాయేమో తెచ్చి పెట్టు.." అడిగాడు.

ముడుచుకుపోయి కూర్చున్న తిమ్మప్ప కదిలాడు కానీ లేవలేదు.

తిమ్మప్ప తాను గీచిన వృత్తంలోనే ఇంకా ఉండటాన్ని గమనించాడు. గణపతిదేవుడు. .

అప్రయత్నంగా ఆయన ముఖంలో ప్రసన్నత పొటమరించింది.

"భళి.. లే.. లేచి వెళ్లు.." అన్నాడు మృదువుగా, ఆజ్ఞాపిస్తున్నట్లుగా.

మరో అరగంట తర్వాత ఆయన వళ్లు తింటుండగా తిమ్మప్ప తలవంచుకుని నిలబడి ఉన్నాడు. దగ్గరగా కాకులు, గ్రద్దలు నానప్ప శరీరాన్ని తింటూ చేస్తోన్న గోల ఇంకా సద్దుమణగలేదు.

కడుపునిండా పళ్లు తిన్న గణపతి దేవుడు తృప్తిగా త్రేన్చి కదులుతూ, "ఊ.. తదుపరి కార్యక్రమం??" అడిగాడు.

తిమ్మప్ప వెంటనే ఏమీ అనలేదు. కాసేపటి తర్వాత "మన రాజ్యాలకు వెళ్లిపోదాం మహారాజా.." అన్నాడు.

విన్నాడు కాని వెంటనే జవాబివ్వలేదు గణపతిదేవుడు.

మరి కాసేపు ఆలోచిస్తున్నట్లు నిశ్శబ్దంగా ఉండి తర్వాత తన ఆలోచన చెప్పాడు.

* * *

పిచ్చెక్కినట్లు తిరుగుతోంది బాల కవ్వల.

ఐదు రోజులయ్యింది గణపతిదేవుడు మాయమై..

ఆ రోజు ప్రభాతాన్నే కవ్వల నిద్ర లేచి ఎప్పటిలాగే గణపతిదేవుడు నిద్రించే గుడారం వైపు చూసింది.

అక్కడ ఏమీ కనపడలేదు. గుడారం లేదు. గణపతిదేవుడు, తిమ్మప్ప, గౌరయ... ముగ్గురూ మాయం!! ఉలిక్కిపడి అక్కడికి పరిగెత్తింది.

వాళ్ల బట్టలున్న మూటలు,వారి మరికొన్ని వస్తువులు, వంట సామాగ్రి ఉన్న పెరికలు పడి కన్పించాయి.

ఆమె పెనుకేకలు పెట్టింది.ఆమె రాక్షస బృందం లేచి పరుగు పరుగున వచ్చింది.

"బందీ మహారాజు కనిపించడం లేదు. తిమ్మప్ప, గౌరయ కూడా కనిపించడం లేదు. ముగ్గురూ కూడబలుక్కుని మాయమయ్యారా? ఏమయ్యారు? ఏమి జరిగింది? మీకు తెలుసా?"

అరణ్యమంతా వినిపించేలా అరుస్తోంది.. పిచ్చెక్కినట్లు అటూ ఇటూ పరుగులు పెడుతోంది.

వాళ్లంతా అయోమయంగా వెర్రి చూపులు చూస్తున్నారు కానీ ఏమీ మాట్లాడ లేకపోతున్నారు. ఆ ముగ్గురూ ఎలా మాయమయ్యారో వాళ్లకు కూడా అవగతమవడం లేదు.

కవ్వల కళ్లు నిప్పులు కక్కుతున్నాయి. ఇంతటి తన ప్రయత్నానికి హఠాత్తుగా దెబ్బ తగిలిందే! ఎవరో కాకతీయ మహాయోధులు, మహాప్రధానులు, సర్వసైన్యా ధ్యక్షులు, ఆ రుద్రమదేవి వచ్చి రహస్యంగా వాడిని తరలించుకుపోయారా? అది సాధ్యమేనా? డఅయితే ఆ ఇద్దరూ ఏమైనట్లు? వాళ్లను చంపి ఆయనను తీసుకుపోవాలి. మరి వాళ్ల శవాలు ఏవి?వాళ్లూ ఆయనతో కుమ్మక్కయ్యారా? ముగ్గురూ కలిసే మాయమయ్యారా?...

ఆలోచనలు తెగడం లేదు.

కాసేపటికి ఉద్వేగం తగ్గింది. ఏది ఏమైనా ఆయన చిక్కినట్లే చిక్కి జారి పోయాడు. వదలకూడదు. తన బృహత్ప్రయత్నం నిష్ఫలం కాకూడదు.వాడిని తిరిగి చేజిక్కించుకోవాలి. వాడిని చంపి తన అక్క ఆత్మకు శాంతి కలిగించాలి.. అందుకే తన బతుకు.తన ఒకే ఒక్క ఆశయం, తన ఏకైక ధ్యేయం అదే.

కాకతీయ రాజ్య యుద్ధతంత్రజ్ఞులు ఎంత వ్రతిభావంతులైనా.. ఈ కీకార ణ్యంలో యుద్ధపటాలాలు, గూఢచారులు ఇక్కడిదాకా రావడం కష్టం. జరిగేపని కాదు.

అప్పుడు గుర్తొచ్చాడు నానప్పశెట్టి. చివ్వున లేచి నిలుచుంది. "నానప్పశెట్టి వచ్చాడా ఇక్కడికి?" గట్టిన ఉరిమినట్లు అరచి అడిగింది వాళ్లను.

వాళ్లు మళ్లీ అయోమయంగా చూశారు.వాళ్లకు ప్రపంచజ్ఞానం లేదు. రాజ్యాలు తెలుసు.. మహారాజులు తెలుసు. సైన్యం తెలుసు. యుద్ధాలు, పోరాటాలు, చంపుకోవడాలు తెలుసు కానీ కుట్రలు కుతంత్రాలు తెలియవు. యుద్ధాలలో పాల్గొనడం, ఎవరిని చంపాలో చెబితే వాళ్లను చంపడానికి శాయశక్తులా పోరా డటం మాత్రమే వాళ్లకు తెలుసు. వజ్రాలు, వైఢూర్యాలు, రాజ్యాలు భూములు వాళ్లకు అక్కరలేదు. అవన్నీ వాళ్లకు దొరకవచ్చు. కానీ వేళకు అన్నం దొరకదు. ఒంటికి ఇంత బట్ట దొరకదు. అవి ఇస్తే చాలు. ఎవరినైనా చంపడా నికి ఆ పోరాటంలో చావడానికి సిద్ధమైన జీవితాలు వాళ్లవి.

ఎవరో నానప్పశెట్టికి వాళ్లను అప్పగించాడు. ఆయన కవ్వలకు అప్పగించి ఆమెతో వెళ్లాలని,ఆమె చంపమన్న వాళ్లను చంపాలని చెప్పాడు. అంతే.. ఆమె చెప్పినట్లు చేస్తూ ఆమె వెంట పయనిస్తున్నారు.

తిమ్మప్ప, గౌరయ ఆ బృందంతో ఉన్నా వాళ్లిద్దరూ నానప్పశెట్టి మనుషులు.

ఆమె ఆలోచనలు తిరిగి తిరిగి నానప్పశెట్టి వద్దే ఆగిపోతున్నాయి.

ఏమైనా చేయడానికి అవకాశం ఉన్నవాడు నానప్పశెట్టి మాత్రమే అనే నిర్ధారణకు వచ్చింది కవ్వల. వాడు తనను చూసి చొంగ కార్చు కుంటున్నాడని గుర్తించింది కాని దేవగిరి రాజ్య సేనానులంటే వాడికి భయమని.అందుకే అడిగినవన్నీ సమకూర్చాడని సరిగానే గుర్తించింది కానీ వాడు కుటిల మనస్కుడు అని, తన బందీగా ఉన్నది కాకతీయరాజ్య ప్రభువు అని తెలిస్తే వాడు పరిస్థితిని తనకు లాభదాయకంగా మార్చుకోగలడు అని ఇప్పుడు గుర్తించింది. గణపతిదేవుని నానప్ప తన నియంత్రణలోకి తీసుకుంటే జరిగే అనర్థాలు ఎంత దారుణంగా ఉంటాయో ఆమెకు అవగతమైంది.జరిగే పరిణా మాలు ఊహిస్తే వణుకు పుడుతోంది.

కాకతీయ మహాసైన్యం, నానప్ప ఏమైపోతారో కానీ ఆమెకు తన పగ మాత్రమే ముఖ్యం..

(సశేషం)

డిజైనర్ కావలెను

జాగృతి వారపత్రికలో పనిచేయుటకు గ్రాఫిక్ డిజైనర్ కావాలి. ఫొటో షాప్, పేజీ మేకర్‌లో పేజీలు డిజైన్ చేసిన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం. తెలుగు టైపింగ్ వచ్చి ఉండాలి. డిగ్రీ/ఇంటర్మీడియట్ పాసైనవారు అర్హులు. ఎంపికైన అభ్యర్థి హైదరాబాద్‌లోని కాచిగూడలో గల మా కార్యాలయంలో పనిచేయాల్సి ఉంటుంది. జీతం: రూ.16,000/- నుంచి రూ.20,000/- (ప్రతిభను బట్టి). ఆసక్తి గల అభ్యర్థులు jagritiweekly@gmail.com కు పూర్తి బయోడేటాను పంపించండి.

వివరాలకు: 9959991304

ట్రంప్‌కు సుప్రీంకోర్టు

అమెరికా సుప్రీంకోర్టు 6-3 మెజారిటీతో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన 'బర్త్‌రైట్ సిటిజన్‌షిప్' (జన్మహక్కు పౌరసత్వం) నియంత్రణ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను కొట్టివేసింది. జూన్ 30, 2026 నాటి ఈ తీర్పు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వలస విధానాలకు చట్టపరమైన ఎదురుదెబ్బగా నిలిచింది. అమెరికా రాజ్యాంగంలోని 14వ సవరణ ప్రకారం అమెరికా గడ్డపై జన్మించిన ప్రతి బిడ్డకు యాంత్రికంగా పుట్టుకతోనే పౌరసత్వం లభిస్తుందని సుప్రీంకోర్టు పునరుద్ఘాటించింది. తల్లిదండ్రులు చట్టవిరుద్ధంగా లేదా తాత్కాలిక వీసాలపై అమెరికాలో నివసిస్తున్నప్పటికీ, వారి పిల్లలు అమెరికా భూభాగంలో పుడితే వారు పౌరసత్వానికి పూర్తిగా అర్హులని ప్రధాన న్యాయమూర్తి జాన్ రాబర్ట్స్ స్పష్టం చేశారు. రాజ్యాంగం కల్పించిన ఈ పౌరసత్వ హక్కును కేవలం ఒక అధ్యక్షుడి కార్యనిర్వాహక ఉత్తర్వు ద్వారా రద్దుచేయడం లేదా సవరించడం సాధ్యంకాదని కోర్టు తేల్చిచెప్పింది.

విదేశీ దౌత్య అధికారులు, శత్రు దేశాల సైనికుల పిల్లలకు మాత్రమే ఈ జన్మహక్కు పౌరసత్వం వర్తించదు. రెండవసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ట్రంప్ అమెరికా వలస చట్టాలను కఠినతరం చేయాలని చూశారు. ఆయన ప్రధాన ఎన్నికల హామీలలో ఒకటైన 'అక్రమ వలసల నిరోధానికి' ఈ తీర్పు పెద్ద బ్రేక్ వేసింది. యుఎస్ వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ ఈ 14వ సవరణను ప్రపంచంలోనే అత్యంత అధ్వాన్నమైన ఇమ్మిగ్రేషన్ విధానంగా గతంలో విమర్శించారు. తాజా తీర్పుతో వారి రాజకీయ, పరిపాలనా వ్యూహాలకు కోర్టు చెక్ పెట్టినట్టయింది. ఈ తీర్పు అమెరికాలో తాత్కాలిక వీసాలపై (హెచ్-1బి వంటివి) నివసిస్తున్న లేదా స్థిరపడిన లక్షలాది మంది భారతీయులకు, ముఖ్యంగా ఐటీ ఉద్యోగుల కుటుంబాలకు ఒక పెద్ద ఊరట నిచ్చిందనడంలో ఎంతమాత్రం సందేహం లేదు. వారి పిల్లల భవిష్యత్తు పౌరసత్వ భద్రతపై ఉన్న ఆందోళనలు తొలగిపోయాయి.

నవంబర్ ఎన్నికలపై ప్రభావం

సుప్రీంకోర్టు తీర్పు రానున్న నవంబర్ ఎన్నికల కోసం డొనాల్డ్ ట్రంప్, రిపబ్లికన్ పార్టీ అనుసరించే వ్యూహాలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చు. కోర్టులో ఎదురుదెబ్బ తగిలినప్పటికీ, ఈ అంశాన్ని తమకు అనుకూలంగా మార్చుకోవడానికి ట్రంప్ సరికొత్త ప్రణాళికలతో సిద్ధమవుతున్నాడు. రాజ్యాంగ సవరణ అవసరం లేకుండానే, కాంగ్రెస్ (అమెరికా పార్లమెంట్) ద్వారా కొత్త చట్టాన్ని తీసుకువచ్చి జన్మహక్కు పౌరసత్వాన్ని నియంత్రిస్తామని ఆయన ఓటర్లకు హామీ ఇస్తున్నారు. నవంబర్ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి పూర్తి మెజారిటీ ఇస్తేనే ఇది సాధ్యమవు తుందంటున్నారు. ఈ తీర్పును ట్రంప్ ఒక వైఫల్యంగా కాకుండా, తమ మద్దతుదారులను రెచ్చగొట్టే ఆయుధంగా వాడుకుంటున్నారు! "న్యాయ స్థానాలు సరిహద్దులను, దేశ భద్రతను కాపాడలేక పోతున్నాయి" అని ప్రచారంతో, వలస వ్యతిరేక ఓటర్లను భారీగా పోలింగ్ బూత్‌లకు రప్పించడానికి రిపబ్లికన్ పార్టీ దీనిని ఉపయోగించుకోనుంది. అమెరికా ఎన్నికల్లో గెలుపోటములను నిర్ణయించే 'స్వింగ్ స్టేట్స్'లో స్వతంత్ర ఓటర్లతో పాటు విద్యావంతులైన రిపబ్లికన్ ఓటర్లు ఉన్నారు. కోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ ట్రంప్ చేస్తున్న తీవ్ర వ్యాఖ్యలు ఈ తటస్థ ఓటర్లను దూరం చేయవచ్చు. రాజ్యాంగ నిబంధనలను ట్రంప్ గౌరవించడం లేదనే డెమొక్రాట్ల ప్రచారానికి ఇది బలం చేకూరుస్తుంది. ఈ తీర్పు చట్టబద్ధంగా నివసిస్తున్న భారతీయ-అమెరికన్లు, హిస్పానిక్‌లు, ఇతర ఆసియా దేశాల వలసదారులకు పెద్ద ఊరటనిచ్చింది. డెమొక్రాటిక్ పార్టీ నాయకులు సహజంగానే ఈ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించారు. ట్రంప్ విధానాలు రాజ్యాంగ విరుద్ధమని నిరూపించడానికి వారు ఈ తీర్పును ఎన్నికల ప్రచారంలో ప్రధానంగా వాడుకుంటున్నారు. మొత్తంగా చూస్తే, ఈ తీర్పు ట్రంప్ ఇమ్మిగ్రేషన్ ఎజెండాకు చట్టపరమైన అడ్డంకిగా మారినప్పటికీ, నవంబర్ ఎన్నికల ప్రచారంలో దీనిని "వలసల నియంత్రణ వర్సెస్ రాజ్యాంగ రక్షణ" అనే అతిపెద్ద రాజకీయ యుద్ధంగా మార్చడానికి ఇరుపక్షాలు సిద్ధమవుతున్నాయి.

భావజాల యుద్ధం

ఎన్నికల్లో ఈ అంశం కేవలం చట్టపరమైన వివాదంగా మిగిలిపోకుండా, అమెరికా భవిష్యత్తును నిర్ణయించే ఒక భావజాల యుద్ధంగా మారిపోయింది. డొనాల్డ్ ట్రంప్, రిపబ్లికన్ పార్టీ ఈ తీర్పును చూపించి, "ఓపెన్ బోర్డర్" (రక్షణ లేని సరిహద్దులు) విధానాల వల్ల అమెరికాకు ముప్పు పొంచి ఉందనే భయాన్ని ఓటర్లలో పెంచుతున్నారు. అక్రమంగా దేశంలోకి వచ్చేవారు ఈ జన్మహక్కు పౌరసత్వాన్ని (యాంకర్ బేబీస్) ఒక లొసుగులా వాడుకుంటున్నారని, దీనిని అడ్డుకోవడానికి తమకు ఓటు వేయాలని ట్రంప్ గట్టిగా ప్రచారం చేస్తున్నారు. డెమొక్రాట్లు ఈ తీర్పును ప్రజాస్వామ్య విజయంగా అభివర్ణిస్తున్నారు. 14వ సవరణ అనేది అమెరికా పునాది అని, అమెరికా ఎప్పుడూ వలసదారులను ఆదరించే దేశమని, ట్రంప్ ధోరణి ఉపాధి కోసం వచ్చే కష్టజీవుల హక్కులను కాలరాస్తోందని వారి వాదన. ఈ రాజకీయ యుద్ధం కేవలం అధ్యక్ష ఎన్నికలనే కాకుండా, అదే సమయంలో జరిగే అమెరికా కాంగ్రెస్ ఎన్నికలను కూడా తీవ్రంగా

మరో షాక్!

ప్రభావితం చేయనుంది. చట్టాలు చేసే అధికారం ఏ పార్టీకి దక్కుతుందనేది ఈ ప్రచారంపైనే ఆధారపడి ఉంటుంది.

ట్రంప్ 'ప్లాన్-బి' చట్టం అసాధ్యం

డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించిన 'ప్లాన్-బి' చట్టం (సాధారణ పార్లమెంట్ చట్టం ద్వారా జన్మహక్కు పౌరసత్వాన్ని రద్దు చేయడం) ప్రస్తుతం అసాధ్యమనే చెప్పాలి. సుప్రీంకోర్టు తాజా చారిత్రిక తీర్పు తర్వాత ఈ వ్యూహం దాదాపు మూసుకుపోయినట్టేనని మెజారిటీ రాజ్యాంగ నిపుణులు అంటున్నారు. సుప్రీం కోర్టులోని 6గురు న్యాయమూర్తులలో 5 గురు ఈ జన్మహక్కు పౌరసత్వం అనేది 14వ రాజ్యాంగ సవరణ పరిధిలోకి వస్తుందని స్పష్టంగా తీర్పు నిచ్చారు. అమెరికా చట్టాల ప్రకారం రాజ్యాంగంలో ఉన్న ఒక హక్కును కేవలం పార్లమెంట్‌లో ఒక సాధారణ చట్టం ఆమోదించి మార్చడం కుదరదు. దానికి కేవలం రాజ్యాంగ సవరణ మాత్రమే ఏకైక మార్గం. ఒకవేళ ట్రంప్ నిజంగానే రాజ్యాంగాన్ని సవరించాలి అనుకుంటే, అందుకు అమెరికా పార్లమెంట్‌లోని ఇరు సభలలో మూడింట రెండువంతుల మెజారిటీ కావాలి. ఆ తర్వాత అమెరికాలోని మొత్తం 50 రాష్ట్రాలలో కనీసం మూడువంతుల రాష్ట్రాలు (38 రాష్ట్రాలు) దీనిని ఆమోదించాలి. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో రిపబ్లికన్లకు అంత మెజారిటీ రాకపోవచ్చు. ట్రంప్ ప్లాన్-బికి జస్టిస్ బ్రెట్ కావానాఫ్ ఇచ్చిన ప్రత్యేక నోట్ ఆధారం. ఆయన తన తీర్పులో "ఇది రాజ్యాంగ ఉల్లంఘన కాదు, కేవలం ప్రస్తుతం ఉన్న ఇమ్మిగ్రేషన్ ఫెడరల్ చట్టాల ఉల్లంఘన మాత్రమే, కాబట్టి కాంగ్రెస్ చట్టాన్ని మార్చవచ్చు" అనిపేర్కొన్నారు. మిగిలిన అయిదుగురు న్యాయమూర్తులు ఇది నేరుగా రాజ్యాంగ ఉల్లంఘనే అని తేల్చారు. కాబట్టి రేపు కాంగ్రెస్ చట్టం తెచ్చినా, కోర్టు మళ్లీ 5-4 మెజారిటీతో దానిని కొట్టేస్తుంది. ఒకవేళ ఈ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ గెలిచినా వారికి స్వల్ప మెజారిటీ మాత్రమే వచ్చే అవకాశం ఉంది. అమెరికా సెనేట్‌లో ఏదైనా వివాదాస్పద చట్టం పాస్ అవ్వాలంటే 60 ఓట్ల మెజారిటీ అవసరం. డెమొక్రాట్లు దీనిని అడ్డుకుంటారు కనుక చట్టం కాకపోవచ్చు. అందువల్ల ట్రంప్ చెప్పున్న 'ప్లాన్-బి' అనేది రాజకీయంగా ఓటర్లను ఆకర్షించడానికి, నవంబర్ ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీకి ఓట్లు వేయించుకోవడానికి ఒక ప్రచార అస్త్రం మాత్రమే.

అమెరికాలో ప్రస్తుతం 12 లక్షలమందికి పైగా భారతీయులు గ్రీన్ కార్డ్ కోసం దశాబ్దాలుగా వేచి చూస్తున్నారు. లీగల్ ఇమ్మిగ్రేషన్ (హెచ్-1బి వీసా) ద్వారా వచ్చి దేశానికి సేవలందిస్తున్న తమను కాకుండా, అక్రమ వలసదారులకు డెమొక్రాట్లు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనే అసంతృప్తి కొంతమంది భారతీయ వలసదారులలో ఉంది. ఈవర్గం ట్రంప్ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. అమెరికాలో అత్యధిక సగటు వార్షిక ఆదాయం ఉన్న సంపన్న సమాజం భారతీయులదే.

కింగ్ మేకర్స్‌గా భారతీయ-అమెరికన్ ఓటర్లు!

రాబోయే నవంబర్ ఎన్నికల్లో భారతీయ-అమెరికన్ ఓటర్లు అత్యంత కీలకమైన 'కింగ్ మేకర్స్'గా మారబోతున్నారు. అమెరికా జనాభాలో వీరు దాదాపు 52 లక్షల మంది ఉండగా, అందులో 26 లక్షల మందికి పైగా ఓటు హక్కు ఉంది. భారతీయ-అమెరికన్ ఓటర్లలో దాదాపు మూడో వంతు (1/3) మంది ఎన్నికల ఫలితాలను మార్చే పెన్సిల్వేనియా, జార్జియా, నార్త్ కరోలినా, మిచిగాన్ వంటి 'స్వింగ్ స్టేట్స్' లోనే నివసిస్తున్నారు. ఇక్కడ ఉన్న లక్షలాది భారతీయ ఓట్లు ఏ పార్టీ వైపు మొగ్గు చూపితే ఆ పార్టీయే విజయం సాధిస్తుంది. తాజా సర్వేల ప్రకారం (రాబోయే ఎన్నికల మూడ్ ఆధారంగా), ఇప్పటికీ 46%-50% మంది భారతీయ ఓటర్లు డెమొక్రాటిక్ పార్టీ వైపు ఉన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ద్వారా తమ పిల్లల జన్మహక్కు పౌరసత్వానికి ఎటువంటి ఇబ్బంది లేకపోవడాన్ని వారు స్వాగతించారు.

రిపబ్లికన్ పార్టీకి పెరిగిన భారతీయుల మద్దతు

గతంతో పోలిస్తే రిపబ్లికన్ పార్టీ (డొనాల్డ్ ట్రంప్) వైపు మొగ్గు చూపే భారతీయుల సంఖ్య 16% నుండి దాదాపు 28%-31%కి పెరిగింది. పౌరసత్వం పొంది, అమెరికాలో స్థిరపడిన ధనిక భారతీయ వ్యాపారవేత్తలు, ఐటీ నిపుణులు, ట్రంప్ ప్రతిపాదిస్తున్న పన్ను తగ్గింపులు, ఆర్థిక విధానాలు, కఠినమైన శాంతిభద్రతల వైపు ఆకర్షితులవుతున్నారు. భారతీయ సంతతి నేతలు ట్రంప్ పక్షాన నిలవడం కూడా రిపబ్లికన్లకు కలిసి వస్తోంది.

అమెరికాలో ప్రస్తుతం 12 లక్షలమందికి పైగా భారతీయులు గ్రీన్ కార్డ్ కోసం దశాబ్దాలుగా వేచి చూస్తున్నారు. లీగల్ ఇమ్మిగ్రేషన్ (హెచ్-1బి వీసా) ద్వారా వచ్చి దేశానికి సేవలందిస్తున్న తమను కాకుండా, అక్రమ వలసదారులకు డెమొక్రాట్లు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారనే అసంతృప్తి కొంతమంది భారతీయ వలసదారులలో ఉంది. ఈవర్గం ట్రంప్ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. అమెరికాలో అత్యధిక సగటు వార్షిక ఆదాయం ఉన్న సంపన్న సమాజం భారతీయులదే. ఇరు పార్టీల ఎన్నికల ప్రచారాలకు మిలియన్ల డాలర్ల ఫండ్స్ ఇవ్వడంలో భారతీయ-అమెరికన్లు ఇప్పుడు అగ్రస్థానంలో ఉన్నారు. సుప్రీంకోర్టు తీర్పు తర్వాత, తమ కుటుంబాల భద్రతను కోరుకునే సాధారణ భారతీయ ఓటర్లు డెమొక్రాట్ల వైపు నిలిచేలా కనిపిస్తున్నప్పటికీ, ధనిక వర్గం ట్రంప్ వైపు మొగ్గు చూపుతోంది. ఏదేమైనా, నవంబర్ ఎన్నికల తుది ఫలితాలను నిర్ణయించడంలో భారతీయ ఓట్లు అత్యంత కీలకం కాబోతున్నాయి.

"యాంకర్ బేబీస్" వివాదం

అమెరికాలో అక్రమంగా లేదా తాత్కాలిక వీసాలపై వచ్చే వలసదారుల పిల్లలను ఉద్దేశించి డొనాల్డ్ ట్రంప్ '2015 నుండి ఉపయోగిస్తున్న "యాంకర్ బేబీస్" అనే పదం వివాదాస్పదమైంది. సుప్రీం తీర్పు వెలువడిన తర్వాత (జూలై 2026) నార్త్ డకోటాలోని మెడోరాలో మాట్లాడిన ట్రంప్ ''14వ రాజ్యాంగ సవరణ అనేది కేవలం అంతర్యుద్ధం తర్వాత విముక్తి పొందిన ఆఫ్రికన్ బానిసల పిల్లలకు పౌరసత్వం ఇవ్వడం కోసం మాత్రమే ఉద్దేశించింది. కానీ దీనిని దుర్వినియోగం చేస్తున్నారు" అని వాదించారు. ట్రంప్ ప్రభుత్వం ఈ తీర్పు తర్వాత సరికొత్త ఆంక్షలను ప్రతిపాదిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఒక ఇంటర్వ్యూలో తాను ''యాంకర్ బేబీస్''అనే పదాన్ని కచ్చితంగా వాడుతానని, తన దృష్టిలో ఇది సరైన పదం అని తేల్చిచెప్పారు. అమెరికాలో స్థిరపడటానికి తల్లిదండ్రులు వేసే ఒక "యాంకర్" (ఆసరా) లాగా పసిపిల్లలను చిత్రీకరించడం, ఆ పిల్లలను మనుషులుగా కాకుండా ఒక వస్తువులా చూడటమేమిటని హక్కుల సంఘాలు మండిపడుతున్నాయి.

జమలాపురపు విఠల్‌రావు
సీనియర్ జర్నలిస్ట్

భోజశాల తీర్పుకు

భోజశాల కేసులో మధ్యప్రదేశ్ హైకోర్టు ఒక చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది. ఆ ప్రదేశం వాగ్దేవికి అంకితమైన హిందూ ఆలయమని ప్రకటించింది. అక్కడ పూజలు చేసే ప్రత్యేక హక్కును హిందువులకు కల్పించింది. ఈ తీర్పును ఇవ్వడంలో రామ జన్మభూమి కేసు (అయోధ్య తీర్పు)లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రధానంగా చేసుకుంది. రామ జన్మభూమి కేసులో (న్యాయస్థాన రికార్డులలో చట్టపరమైన ప్రతినిధుల ద్వారా ఎం. సిద్ధిఖ్ వర్సెస్ మహంత్ సురేష్ దాస్ & ఇతరులుగా నమోదైనది) సుప్రీంకోర్టు తీర్పు నుండి వెలువడిన 10 సూత్రాలను హైకోర్టు న్యాయ మూర్తులు గుర్తించారు. వాటిని వివరించారు. ఎందుకంటే, సంబంధిత పక్షాలన్నీ ఏదో ఒక సందర్భంలో ఈ తీర్పునే ప్రాతిపదికగా తీసుకు న్నాయి. ఆ సూత్రాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

1. ఇలాంటి కేసును గణితపరమైన నిశ్చయం లేదా సహేతుకమైన సందేహానికి అతీతమైన రుజువుతో బేరీజు వేయరాదు. కానీ న్యాయస్థానాలు అంగీకరించాల్సిన ప్రమాణం సంభావ్యత (Probability) ప్రాబల్యం. ఇది సివిల్ విచారణలలో కూడా ఆమోదించిన ప్రమాణం.

2. కట్టడం ఆధ్యాత్మికత పరిపూర్ణతను నిర్ధారించడం కోసం ఆధునిక న్యాయస్థానాలు విచారణ చేపట్టరాదు. బదులుగా విశ్వాసం, నమ్మకం, ఆరాధన, దానధర్మాల కొనసాగింపు, దానం స్వభావం, అది శాశ్వతంగా ఉందా లేదా, ధార్మిక ఉపయోగం, ఆరాధకుడి ప్రవర్తన, చారిత్రక వాదన, ధార్మిక విశ్వాసం కొనసాగింపు, సుస్థిరతకు సంబంధించిన సాక్ష్యాలను నిర్ధారించేలా విచారణ ఉండాలి.

3. దైవాన్ని, దానధర్మాల ద్వారా సంక్రమించిన ఆస్తిని, దాని వెనుక ఉన్న పవిత్ర ఉద్దేశ్యాన్ని పరిరక్షించడమే ఆధునిక న్యాయస్థానాల పరమ లక్ష్యం. అపరిచితుడి నుండి దైవం ప్రయోజనాల పరిరక్షణకు సంస్థాగతమైన చర్యలు చేపట్టేందుకు భక్తులకు అనుమతి ఇవ్వవచ్చు.

4. దైవానికి ఒక హిందువు చేసే దానం పవిత్రతను కలిగి ఉంటుంది. అది సార్వత్రికమైనది, అనంతమైనది, సర్వవ్యాపకమైనది. దానిని భౌతిక లేదా చట్టపరమైన హద్దులతో బంధించలేము. విగ్రహం ధ్వంసమైనా కాకపోయినా, పూర్తిగా లేకపోయినా, దేవదాయంతో చట్టబద్ధమైన యజమాని (శ్రీరాముడు) ద్వారా ఆ పుణ్యకార్యం కొనసాగుతూనే ఉంటుంది. ఎందుకంటే, చట్టం రక్షించేది భౌతికమైన విగ్రహాన్ని కాదు, నిరంతర ఆరాధన అనే అంతర్లీనమైన పుణ్యకార్యాన్ని. ఆధునిక న్యాయ స్థానాలకు పుణ్యకార్యాన్ని పరిరక్షించడం అత్యవసరం. నిరంతర ఆరాధన ద్వారా అంకితభావపు ఉద్దేశ్యాన్ని నెరవేర్చడమే లక్ష్యంగా ఉండాలి, తద్వారా భక్తులు ప్రార్థన ద్వారా ఆధ్యాత్మిక పరిపూర్ణతను పొందగలరు. హిందూ విగ్రహాల విషయంలో, చట్టబద్ధమైన సాధికారత విగ్రహానికి కాకుండా, విగ్రహంలో అవతరించిన దైవాన్ని నిరంతరం ఆరాధించాలనే అంతర్లీన పుణ్యకార్యానికి ఇవ్వడం జరుగుతుంది. హిందూ భక్తుల విశ్వాసం, నమ్మకం వారి మనస్సాక్షికి సంబంధించిన వ్యక్తిగత విషయం. అటువంటి పవిత్రమైన ఉద్దేశ్యాలకు ప్రాధాన్యత, భద్రత కల్పించడానికి, అటువంటి నమ్మకాలు నదుద్దేశంతో ఉన్నాయో లేదో నిర్ధారించడానికి చేసే ప్రాథమిక పరిశీలనకు మించి వారి దృఢ విశ్వాసాల బలాన్ని గానీ, వారి నమ్మకాల హేతుబద్ధతను గానీ న్యాయస్థానం పరిశీలించాల్సిన అవసరం లేదని తీర్పు చెప్పింది.

5. విశ్వాసం, నమ్మకం అత్యంత ప్రాముఖ్యమైనవిగా గుర్తించింది. అయితే, వాటిని ఎల్లప్పుడూ ప్రత్యక్ష పత్రరూప సాక్ష్యాలతో నిరూపించలేమని, అలాగే అవి ఎల్లప్పుడూ లౌకిక తర్కానికి కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదని కూడా న్యాయస్థానాలు గుర్తించాలి. విశ్వాసం, నమ్మకం అనేవి విశ్వసించే వారే. వ్యక్తిగత పరిధిలో ఉంటాయి. వాటి యథార్థతను గ్రంథ వ్యాఖ్యానం లేదా హేతుబద్ధమైన పరిశీలనతో పరీక్షించలేమని న్యాయస్థానం స్పష్టం చేస్తుంది. పరీక్ష వాస్తవాలకు సంబంధించినదిగా ఉండాలి కానీ హేతుబద్ధతకు కాదు. విశ్వాస విషయాలలో సాక్ష్యం లేకపోవడాన్ని విశ్వసించేవారికి ప్రతికూలంగా పరిగణించకూడదు. యాజమాన్య హక్కులను నిర్ధారించేటప్పుడు విశ్వాసం, నమ్మకంలో సుస్థిరత, నిరంతరత అనేవి పరిగణించదగిన అంశాలు. ఒక ధార్మిక శాఖ ఆధ్యాత్మిక ప్రపంచంలోని ఒక నిర్దిష్ట వాస్తవం అస్తిత్వాన్ని స్థిరంగా, నిరంతరంగా విశ్వసిస్తుంది. అలాంటి విశ్వాసం చేసే వాదనను రికార్డులోని ఇతర సంబంధిత ఆధారాల ద్వారా బలపరచినట్టయితే, అప్పుడు న్యాయస్థానాలు పోటీ విశ్వాసాల బలాన్ని పోల్చి విషయాన్ని నిర్ణయించ కూడదు. అంతేకాకుండా ఆ నమ్మకం యథార్థతను అంచనా వేయాలి.

6. అధికారిక గెజెట్‌లు లేదా గెజెటియర్‌లు అగ్రాహ్యమైనవి లేదా అసంబద్ధమైనవి కానప్పటికీ, వాటిని న్యాయస్థానానికి చారిత్రక నేపథ్యాన్ని అందించడానికి పరిగణించవచ్చు. వాటిని ఇతర ఆధారాలతో బలపరిచినప్పుడు అవి నిర్ధారణ విలువను కూడా కలిగి ఉండవచ్చు. అయినప్పటికీ, వాటిని యాజమాన్య హక్కు, ధార్మికమైన స్వభావం, చట్టపరమైన అర్హత లేదా వివాదాస్పద చారిత్రక వాస్తవానికి నిశ్చయాత్మకమైన

రుజువుగా పరిగణించలేము. వాటిలోని విషయాలను సమకాలీన పత్రాలు, అధికారిక రికార్డులు, పురావస్తు ఆధారాలు, పార్టీల ప్రవర్తన, ఇతర పరిసర పరిస్థితులు సహా మొత్తం రికార్డుతో సరిపోల్చి నిశితంగా పరిశీలించాలి.

7. పరస్పరం పోటీపడే ధార్మిక వర్గాల మధ్య తలెత్తే ఇలాంటి వివాదాలలో, ఆధునిక న్యాయస్థానాలు అధికారిక ప్రభుత్వ రికార్డులను అంచనా వేయడంలో అయోధ్య తీర్పు ఒక మార్గదర్శిగా నిలుస్తుంది. అధికారిక వివరణలు, పరిపాలనా నామకరణం, ప్రభుత్వ ఉత్తర ప్రత్యుత్తరాలు, సమకాలీన అధికారిక రికార్డులు, ఒక వివాదాస్పద ప్రదేశాన్ని దాని ధార్మికపరమైన లేదా చారిత్రక సంబంధం ఆధారంగా స్థిరంగా గుర్తించినప్పుడు, అవి గణనీయమైన సాక్ష్య విలువను కలిగి ఉండవచ్చు. అటువంటి సమాచారం దానంతట అదే యాజమాన్య హక్కును లేదా తుది

అయోధ్య స్ఫూర్తి

చట్టపరమైన స్వరూపాన్ని నిర్ధారించకపోవచ్చు. కానీ అది ఇతర పత్రరూప, చారిత్రక, పురావస్తు, ఆరాధనకు సంబంధించిన సాక్ష్యాలను గణనీయంగా బలపరచగలదు.

8. హిందూ పక్షం వారు భూమికి న్యాయపరమైన సాధికారత రూపంలో లేదా ముస్లిం పక్షం వారు వివాదాస్పద ఆస్తి మొత్తంపై వినియోగ వక్ఫ్ రూపంలో ప్రస్తావించిన అంతర్గత ధార్మిక సిద్ధాంతాలను ఇతర వర్గం స్థిరపరుచుకున్న ధార్మిక హక్కులను స్వయంచాలకంగా ఉంచుకోవడం అవసరం. ఆర్డర్ 26 రూల్ 10(2) ప్రకారం, కమిషనర్ చేపట్టిన నివేదిక, సాక్ష్యం "దావాలో సాక్ష్యంగా ఉండాలి" , "రికార్డులో భాగంగా ఉండాలి" అని కోర్టు పేర్కొంది. ఒక న్యాయస్థానం నిపుణుడిగా వ్యవహరించి, కమిషనర్ విస్తృతమైన నివేదికను తోసిపుచ్చడం సురక్షితం కాదు. కమిషనర్ నిజాయితీ, అప్రమత్తత ప్రశ్నించడానికి తావు లేనివి. కమిషనర్ తన పనిని ఎంతో శ్రద్ధగా, శ్రమతో పూర్తి

నాశనం చేసే విధంగా అంగీకరించలేమని అయోధ్య తీర్పు స్పష్టం చేస్తుంది. రామ జన్మభూమి అనే భూమియే ఒక న్యాయపరమైన వ్యక్తి అనే వాదనను, అలాగే వివాదాస్పద ఆస్తి మొత్తం వినియోగ వక్ఫ్ కిందకు వస్తుందనే వాదనను కూడా కోర్టు తిరస్కరించింది. ఎందుకంటే, అటువంటి గుర్తింపు అదే ఆస్తిపై పోటీ పడుతున్న హిందూ ధార్మిక హక్కులను హరించివేసి ఉండేది.

9. ఏఎస్ఐ అనేది గుర్తింపు పొందిన విశ్వసనీయత, నైపుణ్యం కలిగిన సంస్థ, ఇలాంటి లక్షణాలు ఆధునిక న్యాయస్థానాలకు లేవు. కాబట్టి దాని నివేదికలకు తగిన విలువ ఇవ్వాలి. రామ జన్మభూమి కేసులో నివేదికను మూల్యాంకనం చేయకపోవడంలో హైకోర్టు అనుసరించిన విధానాన్ని సుప్రీంకోర్టు సమర్థించలేదు. అయినప్పటికీ, దాని పద్ధతి, నిర్ధారణలపై వచ్చిన విమర్శలను దృష్టిలో చేసిన తీరు నివేదికలో ప్రతిబింబిస్తుంది. ఏదేమైనా, అటువంటి నిపుణుల అభిప్రాయాన్ని న్యాయస్థానం వడపోసి, మూల్యాంకనం చేయాలి. దానిని స్వతహాగా అంతిమ నిర్ణయంగా పరిగణించరాదు. ఆధునిక న్యాయస్థానాలు తమ ముందున్న వివాదాన్ని అంచనా వేయడానికి పాటించాల్సిన మరో సూత్రం ఏమిటంటే, బహుళ విభాగాలు, అంతర్-విభాగ విధానాలను కలిగి ఉన్న పురావస్తు శాస్త్రమే, అటువంటి నిపుణులు తయారుచేసిన నివేదికకు బలం చేకూరుస్తుంది. దానిని బలహీనమైన సాక్ష్యంగా ముద్ర వేయరాదు. కనుగొన్న విషయాల అంచనాను సంపూర్ణ సత్యం ఆధారంగా కాకుండా, సంభావ్యతల (Probabilities) ప్రాబల్యం అనే సూత్రాన్ని వర్తింపచేయాలి. సంభావ్యతల ప్రాబల్యాన్ని ఆమోద యోగ్యమైన ప్రమాణంగా వరిగణించాలి. వివాదాస్పద భవనానికి సొంత పునాది లేకుండా, ఇప్పటికే ఉన్న గోడలపై నిర్మించినప్పుడు, లేదా ప్రస్తుత అంతస్తు అంతకుముందున్న భవనం అంతస్తుకు సరిగ్గా పైన ఉన్నప్పుడు, బలవంతపు కూల్చివేతకు సంబంధించిన నిర్ధారణలు ఊహాజనితమైనవి కావచ్చు. న్యాయస్థానం నివేదికను మొత్తంగా చదవాలి. దానిలోని నిర్ధారణలను సందర్భోచితంగా అంచనా వేయాలి. అభ్యంతరాలను వాస్తవికంగా పరిగణించాలి .తీసుకున్న నిర్ధారణలకు రికార్డులో ఉన్న ఆధారాలు మద్దతు ఇస్తున్నాయో లేదో నిర్ధారించాలి.

10. వివాదం ధార్మికపరమైన స్వభావం, చారిత్రక ఉపయోగం, ఆరాధన కొనసాగింపు, లేదా రక్షిత లేదా వివాదాస్పద ధార్మికపరమైన ప్రదేశంపై పోటీ వాదనలకు సంబంధించినది అయినప్పుడు, ఒక నిర్దిష్ట ధర్మానికి చెందిన పూర్వ-ఉనికి నిర్మాణాన్ని ప్రదర్శించే ధార్మికపరమైన మూలాంశాలు, కళ, వాయిద్యాలు, శిల్పాలు, శాసనాలు, వాస్తు భాగాల పురావస్తు ఆధారాలు అధిక సాక్ష్య విలువను కలిగి ఉండవచ్చు. అందువల్ల, ధార్మికపరమైన చిహ్నాలు, వాటి స్థానం, అటువంటి చిహ్నాలను అవతలి పక్షం గుర్తించడం వంటివి కలిసి, కేవలం అమూర్త (ఆకారంలేని) విశ్వాసాన్ని మాత్రమే కాకుండా, వాస్తవ ధార్మికా రాధన, కొనసాగింపును కూడా బల పరుస్తాయని అయోధ్య తీర్పు గుర్తించింది. ఒక నిర్దిష్ట సందర్భంలో, పై నిర్మాణం కూల్చివేతకు గురైనా లేదా నాశనమైనా లేదా ధార్మికపరమైన మార్పిడికి నోచుకున్నప్పటికీ విశ్వాసంలో స్థిరత్వానికి సుప్రీంకోర్టు అధిక విలువను ఆపాదిస్తుంది.

భోజశాల విషయాన్ని హిందువులకు అనుకూలంగా నిర్ణయించడంలో అయోధ్య కేసులో సుప్రీంకోర్టు తీర్పు చూపిన అసాధారణ ప్రభావాన్ని మధ్యప్రదేశ్ హైకోర్టు ముగింపు వ్యాఖ్యలు చక్కగా వివరిస్తాయి. అది ఇలా పేర్కొంది: వివాదాస్పద ప్రాంతం స్వభావాన్ని నిర్ధారించడానికి, అయోధ్య కేసులో సుప్రీంకోర్టు నిర్దేశించిన పైన పేర్కొన్న 10 సూత్రాలను మనం దృష్టిలో ఉంచుకోవాలి" అని హైకోర్టు పేర్కొంది.

ఎ. సూర్యప్రకాశ్
మాజీ చైర్మన్, ప్రసారభారతి



జీవనపర్యంతం భారత్ ఐక్యత, పురో

జూలై 6.. జాతీయవాదం, నిస్వార్థ సేవా భావాలను ఆచరించే ఎంతోమందికి ఒక ప్రత్యేకమైన రోజు. 'భారతమాత' పట్ల అచంచలమైన అంకిత భావానికి, ధైర్యసాహసాలకు శాశ్వత నిదర్శనంగా నిలిచిన డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ 125వ జయంతిని మనం ఈ సందర్భంగా స్మరించుకుంటున్నాము. ఆధునిక భారతదేశంలో మేధస్సు, ప్రజాసేవ, నైతిక నిబద్ధతల అద్భుత కలయికకు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీలా నిలిచిన నాయకులు చాలా తక్కువ మంది మాత్రమే ఉన్నారు. యువ శ్యామ్ ప్రసాద్ సురక్షితమైన, సుఖవంతమైన జీవితాన్ని సులభంగా అందించగల పరిస్థితులలో జన్మించారు. ఆయన తండ్రి సర్ అశుతోష్ ముఖర్జీ తన కాలంలోని అగ్రశ్రేణి విద్యావేత్తలలో, మేధావులలో ఒకరు. అయినప్పటికీ విధి ఆయన ముందు విశేషాధికారాల మార్గాన్ని ఉంచినప్పటికీ, ఆయన మనస్సాక్షి ఆయనను త్యాగం, జాతీయసేవ వైపు నడిపించింది. వలసవాదం, మతతత్వం, మానవతా సవాళ్లు ఇంకా మరెన్నో విషయాలలో తన కాలంలోని కల్లోలాలకు తాను మౌన ప్రేక్షకునిగా ఉండలేనని ఆయన దృఢంగా విశ్వసించారు. ఈ ప్రయాణంలో ఆయన పసిబిడ్డను, ఆ తర్వాత భార్యను కోల్పోవడం వంటి తీవ్రమైన వ్యక్తిగత విషాదాలను చవిచూశారు. అయినప్పటికీ ఈ విషాదాలు ఆయన సంకల్పాన్ని మరింత బలపరిచి, సేవ చేయాలనే ఆయన అచంచలమైన నిబద్ధతను దృఢపరిచాయి.

డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ప్రజా జీవితాన్ని అన్నింటికంటే మిన్నగా నిర్వచించిన ఆదర్శం ఏదైనా ఉందంటే అది భారతదేశ సమగ్రత. దేశ విభజన సమయంలో తలెత్తిన సంక్షోభ పరిస్థితుల్లోనూ, పశ్చిమ బెంగాల్ భారతదేశంలో అంతర్భాగంగానే ఉండేలా చూడటంలో ఆయన దృఢంగా నిలిచారు. కొన్నేళ్ల తర్వాత అదే దృఢ విశ్వాసం ఆయనను జమ్మూ కాశ్మీర్ వైపు నడిపించింది. కారాగారవాసం ఆయన సంకల్పాన్ని సడలించలేదు. ఏకాంతవాసం ఆయనను కుంగదీయలేదు. ఏ ప్రజల ప్రయోజనాల కోసం అయితే ఆయన పోరాడారో, వారికి దూరంగా, నిర్బంధంలోనే ఆయన జీవితం అకస్మాత్తుగా ముగిసింది. ఒక వ్యక్తి చేసే అంతిమ త్యాగం రాజకీయాలకు అతీతంగా నిలిచి, జాతీయ స్మృతిలో శాశ్వత స్థానాన్ని సంపాదించుకుంటుంది. డాక్టర్ ముఖర్జీ చివరి ప్రయాణం అటువంటి ఘట్టమే. తనకు నమ్మకం ఉన్న ఒక ఆశయం కోసం డాక్టర్ ముఖర్జీ తన ప్రాణాలను త్యాగం చేశారని ఆచార్య వినోబా భావే పేర్కొన్నారు. ఆ తర్వాత ఎన్నో ఏళ్లకు, 2019లో ఆర్టికల్ 370, 35(A) రద్దు కావడం అనేది ఆయన త్యాగానికి అత్యంత సముచితమైన నివాళిగా నిలిచింది.

డాక్టర్ ముఖర్జీ భారతదేశానికి, భారతీయ విలువలకు ప్రథమ స్థానం ఇచ్చారు. ఆనాటి సాంప్రదాయ ఆలోచనా విధానాలను ధిక్కరించే సంస్థలను నిర్మించడం, వ్యవస్థలను పెంపొందించడం ద్వారా ఆయన దీనిని సాధించారు. ఆయన కలకత్తా విశ్వవిద్యాలయానికి అతి పిన్న వయస్కుడైన వైస్ ఛాన్సలర్ అయ్యారు. తనదైన ప్రత్యేక శైలిలో, ఆయన దేశభక్తితో కూడిన, భవిష్యత్ దృష్టితో కూడిన సానుకూల మార్పులను తీసుకువచ్చారు. విద్యావేత్తల సదస్సులో ప్రసంగిస్తూ "కాబోయే గుమాస్తాలను, తక్కువ జీతాలు పొందే సిబ్బందిని ఉత్పత్తి చేసే కర్మాగారాలుగా విద్యా సంస్థలను చూడటం సరికాదు. పురపాలక సంస్థలు, కేంద్ర, రాష్ట్ర చట్టసభల వంటి మన స్వయం పరిపాలనా సంస్థలకు నాయకత్వం వహించగల, అలాగే ఆర్థిక, వాణిజ్య, పారిశ్రామిక రంగాల వంటి వివిధ రంగాలలో వ్యవహారాలను నడిపించగల సామర్థ్యం ఉన్న విద్యార్థులను మనం తయారు చేయాలి" అని ఆయన అన్నారు.

ఆయన నాయకత్వంలో కలకత్తా విశ్వవిద్యాలయం గ్రంథాలయ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, విజ్ఞాన శాస్త్రాలలో పరిశోధనను ప్రోత్సహించడం, పురావస్తువుల అధ్యయనాన్ని ప్రోత్సహించడం, వ్యవసాయంలో కోర్సులను స్థాపించడం వంటి విశిష్టమైన ప్రయత్నాలను చేపట్టింది. ఆయన క్రీడలు, ఉపాధ్యాయ శిక్షణ, విద్యార్థుల సంక్షేమం వంటి రంగాలపై దృష్టి సారించారు. విద్యార్థులు, పూర్వ విద్యార్థులలో ఆత్మ గౌరవ భావాన్ని నింపడానికి, జనవరి 24వ తేదీని విశ్వవిద్యాలయ వ్యవస్థాపక దినోత్సవంగా జరుపుకునే ఆచారాన్ని ప్రారంభించారు. విశ్వవిద్యాలయం కోసం ఒక పాటను రచించమని ఆయన గురుదేవ్ టాగోర్‌ను కోరారు.

ఆయన జీవితం తర్వాతి దశలో 'భారతీయ జనసంఘ్'ను స్థాపించాలని నిర్ణయించుకున్నప్పుడు ఆయనలోని ఆ స్ఫూర్తికి మరో ఉదాహరణ కనిపిస్తుంది. కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం సర్వవ్యాప్తమై ఉన్న ఆ కాలంలో, మన సాంస్కృతిక మూలాలకు కట్టుబడి ఉంటూనే భారతదేశ ప్రగతి కోసం గళమెత్తే ఒక ప్రత్యామ్నాయ శక్తి అవసరం ఎంతైనా ఉందని ఆయన భావించారు. ఆ పార్టీకి 'దీపం' (మట్టి ప్రమిద) చిహ్నంగా ఉండటం ఎంతో సముచితం. ఒక చిన్న దీపం చూడటానికి సామాన్యంగా అనిపించినప్పటికీ, తన పరిధిని దాటి ఎంతో దూరం వరకు చీకటిని పారదోలే శక్తి దానికి ఉంటుంది. జనసంఘ్ తన క్రియాశీలక కాలంలోనూ, ఆ తర్వాత కూడా సరిగ్గా అదే పనిని చేసింది.

భారతదేశపు మొట్టమొదటి పరిశ్రమల, సరఫరాల శాఖ మంత్రిగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ పదవీకాలం, అభివృద్ధిపై ఆయనకున్న అవగాహన, అసాధారణమైన సమగ్రత, మానవతా దృక్పథం కలిగిన ఒక రాజనీతిజ్ఞుడిని వెల్లడిస్తుంది. కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశానికి గౌరవాన్ని, అవకాశాలను, విశ్వాసాన్ని పునరుద్ధరించే సాధనంగా ఆయన పరిశ్రమను చూశారు. ఆయన సంపద సృష్టిని, విలువ జోడింపును గౌరవించారు. దామోదర్ వ్యాలీ కార్పొరేషన్, సింద్రీ ఫెర్టిలైజర్ ప్లాంట్ వంటి మార్గదర్శకమైన కార్యక్రమాలు, పటిష్టమైన పారిశ్రామిక విధానం ద్వారా ఆధునిక పారిశ్రామిక భారతదేశానికి పునాదులు వేస్తూనే, భారతదేశపు సాంప్రదాయ బలాలు నిర్లక్ష్యం కాకుండా ఆయన

ఏకకాలంలో చూసుకున్నారు. చేనేత, కుటీర పరిశ్రమలు, కళాకారులు, వస్త్ర కార్మికులు ఆయనలో అంతే నిబద్ధత కలిగిన సమర్థకుడిని కనుగొన్నారు.

ఇక్కడ నేను ఒక వ్యక్తిగత అనుభవాన్ని పంచుకోవాలనుకుంటున్నాను. స్వయంసమృద్ధి అనే స్పష్టమైన లక్ష్యంతో డాక్టర్ ముఖర్జీ స్థాపించడానికి కృషి చేసిన సింద్రీ ప్లాంట్‌ను దశాబ్దాల తరబడి దేశాన్ని పాలించిన వారు విస్మరించారు. దాని పునరుద్ధరణలో తోడ్పడే అవకాశం మా ప్రభుత్వానికి లభించడం నాకు ఎంతో గౌరవంగా అనిపిస్తోంది. ఆ కార్యక్రమానికి హాజరు కావడం నిజంగా నాకు అత్యంత ప్రత్యేకమైన క్షణాలలో ఒకటిగా నిలిచింది.

భారతదేశ నాగరిక సంప్రదాయం ఎప్పటినుంచో సంభాషణలను, చర్చలను ప్రోత్సహిస్తూ వస్తోంది. డాక్టర్ ముఖర్జీ ఈ ప్రజాస్వామ్య స్ఫూర్తికి ప్రతిరూపంగా నిలిచారు. తొలిదశలో దేశ నిర్మాణ కార్యం రాజకీయ విభేదాలకు అతీతమైనదని విశ్వసించి ఆయన పండిట్ నెహ్రూ మంత్రివర్గంలో చేరారు. ఆయన చిత్తశుద్ధితో, నిర్మాణాత్మక స్ఫూర్తితో సేవ చేశారు. కానీ, జాతీయ ప్రాముఖ్యత గల ప్రశ్నలకు భిన్నమైన మార్గం అవసరమని భావించినప్పుడు, ఆయన గౌరవప్రదంగా పదవిని

గతికి అంకితం

విడిచిపెట్టి, దేశానికి అవసరమని తాను భావించిన రాజకీయ కార్యకలాపాలకు నిండు మనసుతో అంకితమయ్యారు.

75 సంవత్సరాల క్రితం భావ ప్రకటనా స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడి అన్నట్టుగా మొదటి సవరణను పండిట్ నెహ్రూ తీసుకువచ్చారు. దానిని తీవ్రంగా విమర్శించిన వారిలో ఒకరిగా డాక్టర్ ముఖర్జీ ఉన్నారు. కాంగ్రెస్ ఏమి చేయగలదో ఆయన పూర్తిగా అర్థం చేసుకున్నారు. ఆయన అంచనా సరైనదని నిరూపితమైనది. 75 సంవత్సరాల క్రితం మొదటి సవరణను తీసుకువచ్చిన వారే 1975లో అత్యవసర పరిస్థితిని విధించారు. 50 సంవత్సరాల క్రితం 42వ సవరణ చట్టాన్ని తీసుకువచ్చారు. ఇది మరోసారి ఉదార ప్రజాస్వామ్య విలువల మూలాలపై దెబ్బకొట్టింది.

డాక్టర్ ముఖర్జీ తన మానవతా ప్రయత్నాలతో కూడా ప్రత్యేక గుర్తింపు పొందారు. 1943లో బెంగాల్‌లో అత్యంత విషాదకరమైన కరవు సంభవించినప్పుడు బాధితులకు సేవ చేయడంలో డాక్టర్ ముఖర్జీ పూర్తిగా నిమగ్నమయ్యారు. ప్రజలకు ఆహారం అందించడానికి అనేక క్యాంటీన్లు, సహాయ కేంద్రాలు తెరిపించేలా ఆయన చూశారు. ఒకవైపు తన ప్రజల దుస్థితి చూసి ఆయన తీవ్రంగా చలించిపోగా, మరోవైపు వలస పాలకుల సున్నితత్వం లేని వైఖరి ఆయనకు తీవ్ర అసహ్యం కలిగించింది. ఆయన 'పంచాషెర్ మన్వంతర్' అనే పుస్తకాన్ని కూడా రాశారు, అందులో తన ఆవేదనను వ్యక్తం చేశారు. 1942లో మేదినీపూర్‌ను ఒక పెను తుపాను తాకినప్పుడు అక్కడ సాధారణ పరిస్థితులను పునరుద్ధరించడానికి ఆయన చేసిన ప్రయత్నాలు విస్తృతంగా ప్రశంసలు అందుకున్నాయి.

కోల్‌కతాలోని ఒక కళాశాలలో యువతను ఉద్దేశించి ప్రసంగిస్తూ "మీరు ఏ పని చేపట్టినా, దానిని శ్రద్ధగా, క్షుణ్ణంగా, చక్కగా చేయండి. ఏ పనినీ సగంలో గానీ, అసంపూర్తిగా గానీ వదిలిపెట్టవద్దు. మీరు మీ అత్యుత్తమ కృషిని అందించేంత వరకు సంతృప్తి చెందవద్దు" అని డాక్టర్ ముఖర్జీ పిలుపునిచ్చారు. భారతదేశం వికసిత్ భారత్ లక్ష్యం వైపు పురోగమిస్తున్న తరుణంలో, ఆయన గాఢంగా విశ్వసించిన బలమైన, ఐక్యమైన, ఆత్మవిశ్వాసం గల, కరుణామయమైన భారతదేశాన్ని నిర్మించడానికి ప్రతిరోజూ కృషి చేయడమే మనం ఆయనకు అర్పించగల అత్యుత్తమ నివాళి. నేటి యువతను చూసినప్పుడు వారు ఈ సందర్భానికి తగినట్లుగా నిలబడి, కచ్చితంగా అదే చేస్తారనే నమ్మకం నాకు ఉంది.

– నరేంద్ర మోదీ, భారత ప్రధానమంత్రి

డాక్టర్ ముఖర్జీ సంకల్పం మోదీ హయాంలో సాకారం

భారతదేశంతో కశ్మీర్ విలీనం కోసం డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అత్యున్నత త్యాగం చేశారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. ముఖర్జీ 125వ జయంతిని పురస్కరించుకొని జులై ఆరవతేదీన కోల్‌కతాలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రసంగిస్తూ నెహ్రూ–లియాఖత్ ఒప్పందానికి నిరసనగా ఆయన దేశపు మొట్టమొదటి కేంద్ర మంత్రివర్గం నుండి రాజీనామా చేశారని పేర్కొన్నారు. భారతదేశ విధానాలు దేశ ఆశయాలను, మూల విలువలను ప్రతిబింబించాలని డాక్టర్ ముఖర్జీ దృఢంగా విశ్వసించేవారని తెలిపారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మరణానంతరం 63 ఏళ్లకు, ఆయన 125వ జయంతి సందర్భంగా కోల్‌కతాలో 125 అడుగుల ఎత్తైన భారీ విగ్రహానికి శంకుస్థాపన జరిగిందని అమిత్ షా తెలిపారు. డాక్టర్ ముఖర్జీ స్థాపించిన, ఆయన సిద్ధాంతాల ఆధారంగా నడిచే పార్టీ నేడు బెంగాల్‌లో అధికారంలో ఉన్న తరుణంలో, ఆ రాష్ట్రంలో ఆయన వారసత్వానికి దక్కాల్సిన గౌరవం లభిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమం కేవలం డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ విగ్రహానికి శంకుస్థాపన మాత్రమే కాదని, 'సోనార్ బంగ్లా' (బంగారు బెంగాల్) సంకల్ప సాకారానికి కూడా ఇది ఒక పునాది అని పేర్కొన్నారు. డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారీ విగ్రహంతో పాటు, భారతదేశ

భద్రతపై పరిశోధన కోసం అంకితమైన 'శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ ఇన్‌స్టిట్యూట్'ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.గురుదేవ్ రవీంద్రనాథ్ ఠాగూర్, రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, మహర్షి అరవిందో, నేతాజీ సుభాష్ చంద్ర బోస్, రాజా రామ్మోహన్ రాయ్ ఆశించిన 'నవ చైతన్యవంతమైన బెంగాల్' స్వప్నాన్ని సాకారం చేసే ప్రక్రియ నేడు ప్రారంభమైందని తెలిపారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించడం ద్వారా పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఆయనను గౌరవించిందని అన్నారు. డాక్టర్ ముఖర్జీ తన జీవితమంతా తన ఆదర్శాలను ఆచరణలో పెట్టడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. భారతీయ జనసంఘ్‌ను స్థాపించడం ద్వారా, దేశంలోని జాతీయవాద శక్తులన్నింటినీ ఏకం చేసి, సాంస్కృతిక జాతీయవాదానికి నాంది పలికే ఒక విత్తనాన్ని డాక్టర్ ముఖర్జీ నాటారని పేర్కొన్నారు. డాక్టర్ ముఖర్జీ నాటిన ఆ విత్తనం నేడు దేశవ్యాప్తంగా విస్తరిస్తూ, వర్ధిల్లుతున్న ఒక మహా వృక్షంగా ఎదిగిందని అన్నారు. డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ స్థాపించిన సంస్థ, దేశ భౌగోళిక విస్తీర్ణంలో దాదాపు మూడింట రెండు వంతుల ప్రాంతంలోనూ, జనాభాలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మంది విషయంలోనూ తన విధానాలకు అనుగుణంగా పాలన సాగిస్తోందని తెలిపారు. ఆర్టికల్ 370ని తొలగించడం ద్వారా డాక్టర్ ముఖర్జీ సంకల్పాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నెరవేర్చారని అన్నారు. నేడు కశ్మీర్ భారతదేశంలో అంతర్భాగంగా మారిందని అమిత్ షా తెలిపారు. ★

తెలుగు రాజులేలిన శ్రీలంకకు

ఆంధ్రుల సాంఘిక చరిత్రలో సురవరం ప్రతాపరెడ్డి తన పీఠికలో "పాశ్చాత్యులు నేటివరకు వ్రాసిన చరిత్రలు, రాజుల చరిత్రలు, ఎనిమిదవ హెన్రీకి ఏడ్గురు భార్యలనియు, ముప్పైయేండ్ల యుద్ధం అముక తిథులందు జరిగెననియు, 1748 హిందూస్థానీ చరిత్రలో ప్రసిద్ధియనియు, క్యాతరీన్ రష్యా చక్రవర్తినికి ఎందరు భర్తలుండిరనియు చరిత్రలో మరిచిపోకుండా వ్రాయుదురు. వాటివల్ల మనకేమి లాభము?" మరి మనకేమి కావాలంటే మన తాతముత్తాత లెట్టివారై యుండిరో మన అవ్వలు ఎట్టి సొమ్ములు దాల్చిరో, మన పూర్వులే దేవతలను గొలిచిరో, ఏ విశ్వాసము కలిగియుండిరో, ఏ ఆటపాటలతో వినోదించిరో... క్షామాదీత బాధలు కలిగినప్పుడెటుల రక్షణము చేసుకొన్నారు, జాడ్యాలకే చికిత్సలు పొందిరో, ఎట్టి కళలు ప్రీతి కలవారై యుండిరో, ఏఏ దేశాలతో వ్యాపారం చేశారో తెలుసుకొనుటకు మనకు కుతూహలముండును. అల్లా ఉద్దీన్ ఖిల్జీ, ఔరంగజేబు, అసఫ్‌జా చరిత్రల కంటే మన చరిత్రలు ఏమాత్రము తక్కువైనవా? మనము వారివలె ఘోరాలు చేసినవారము కాము. కాన బహుశ మనమే మెరుగేమో!" కాబట్టి సాంఘిక చరిత్ర, మానవచరిత్ర. అది మన సొంత కథ!

"జగమునేలిన తెలుగు, గోదావరి నుండి జావా దాకా" అనే పుస్తకాన్ని డా॥ డి.పి.అనురాధ రాశారు. దానిలో మగాడు, ఒక్కలప్ప, నూకరాజు, సన్నరాజు, వెంకటరంగమ్మ అనేవి సాధారణమైన పేర్లు కావంటారు. మయన్మార్, థాయిలాండ్, వియత్నాం, ఇండోనేషియా, శ్రీలంకను ఒకప్పుడు ఏలిన రాజులు, రాణులు, ఈ పేర్లు, ఆయాదేశాలలో ప్రాచీన రాజ్యాలకు తెలుగునేలతో దగ్గర సంబంధం ఉందనడానికి గట్టి సాక్ష్యాలన్నారు. శ్రీలంకలో తొలి, మలిరాజ్యాలు తెలుగువారివే. మయన్మారులో తటోను, హంసావతి, మర్తబాన్ రాజ్యాలు, థాయిల్యాండ్‌లో ద్వారావతి, హరిపుంజాయి, వియత్నాంలోని చంపారాజ్యం, ఇండోనేషియాలోని తరుమనగరం, శైలేంద్రమాతరం రాజ్యాలలో తెలుగువారి ఆనవాళ్లు నేటికీ స్పష్టంగా ఉన్నాయి. అక్కడ ప్రాచీన లిపికి మూలం మన తెలుగు నేలే. శిల్పానికి ప్రేరణ అమరావతి. కాంబోడియాలో ప్రసిద్ధి చెందిన అంగ్‌కోర్‌వాట్ ఆలయంలో అమరావతి శిల్పానికి విస్తృతరూపం కనిపిస్తుంది. శ్రీలంకలో తెలుగురాజ్యాల గురించి ఈ వ్యాసంలో ప్రస్తావిస్తాను.

"మహావంశము" శ్రీలంక చరిత్రకు సంబంధించిన ఒక గొప్ప చారిత్రక గ్రంథం. దీనిని క్రీ॥శ॥ 5 లేక 6వ శతాబ్దంలో "మహానామ" అనే బౌద్ధ సన్యాసి పాళీ భాషలో పద్యరూపంలో రాశాడు. ఇది ప్రపంచంలోనే సుదీర్ఘమైన, నిరంతర చారిత్రక రికార్డులలో ఒకటి. ఇందులో క్రీ॥పూ॥ 6వ శతాబ్దం నుండి 1815 వరకు జరిగిన రాజకీయ, మత, సాంస్కృతిక విశేషాలు నమోదు చేశారు. మౌర్య సామ్రాజ్యాధినేత అశోకుడి కుమారుడు మహేంద్రుడు, కుమార్తె సంఘమిత్ర శ్రీలంకకు వెళ్ళి బౌద్ధమతాన్ని ఎలా వ్యాప్తిచేశారో ఈ గ్రంథం ద్వారా తెలుస్తుంది.

శ్రీలంక 2500 ఏళ్లనాటి గొప్ప సాంస్కృతిక వారసత్వం కలిగున్న ప్రాంతం. భారతదేశంలోని తమిళప్రాంతంతో వారికి సన్నిహిత సంబంధాలున్నాయి. భారత్ నుండి వలసవచ్చిన "విజయుడు" సింహళ రాజ్యానికి పునాది వేశాడు. క్రీ॥పూ॥ 3వ శతాబ్దంలో భారత్ నుండి వచ్చిన అశోకుని కుమారుడు "మహింద" ద్వారా బౌద్ధమతం ప్రవేశించింది. అనూరాధపురం, పొలన్నరువ వంటి ప్రాచీన రాజధానుల నిర్మాణం, చక్కటి సాగునీటి వ్యవస్థను ఈ రాజులు అభివృద్ధి చేశారు.

శ్రీలంక చరిత్ర ప్రకారం విజయుడు శ్రీలంకను పాలించిన మొదటిరాజు. సింహళరాజ్య స్థాపకుడు. మహావంశము, శ్రీలంక పురాణ గ్రంథాల ప్రకారం ఆయన వంగదేశీయుడు (బెంగాల్) లేదా లాటదేశం (గుజరాత్)కు చెందిన రాకుమారుడు. తండ్రి సింహబాహుడు, తల్లి సింహసీవలి. అతడి తండ్రి పేరు మీదగానే సింహళ దేశానికి ఆ పేరు వచ్చింది. సింహబాహుడు తన కుమారుని, అతని 700 మంది అనుచరులను దేశం నుండి బహిష్కరించాడు. గౌతమబుద్ధుడు క్రీ॥పూ॥ 543లో పరినిర్వాణం చెందినరోజునే విజయుడు శ్రీలంకలోని "తంబపన్ని" తీరానికి చేరాడు. స్థానిక యక్ష తెగకు చెందిన "కువేణి" అనే యువతిని వివాహం చేసుకుని, ఆమె సహాయంతో అక్కడి ఇతర తెగలను ఓడించి, తంబపన్నిని రాజధానిగా చేసుకొని పాలన ప్రారంభించాడు. వారికి జీవహట్టా (కుమారుడు) దిసాలా (కుమార్తె) అనే ఇద్దరు పిల్లలు జన్మించారు. విజయుడు తన సామ్రాజ్యవ్యాప్తిని కాంక్షించి దక్షిణ భారతంలోని పాండ్య రాకుమార్తెను వివాహం చేసుకున్నాడు. దీనితో విజయుని శపించి కువేణి ఆత్మహత్య చేసుకుంది. ఈమె బిడ్డల సంతతీ శ్రీలంక అడవుల్లో జీవించే "వెద్దా" అనే గిరిజనులని నమ్ముతారు. కువేణి శాపం కారణంగానే విజయునకు వారసులు జన్మించ లేదు. దీనితో, అతని మేనల్లుడు "పండువాసుదేవుడు" రాజయ్యాడు. ఇతడు అనూరాధపురాన్ని రాజధానిగా చేసుకున్నాడు. చక్కటి ఇంజనీరింగ్ నైపుణ్యం గలవాడు. అతడు అనూరాధ పురంలో తాగునీటి వ్యవస్థను అభివృద్ధి చేసి, "అభయవాపి" అనే చెరువును నిర్మించాడు. అనంతరం దేవానాంప్రియతిస్స రాజయ్యాడు. ఇతడు అశోకునికి సమకాలికుడు. అశోకుని కుమారుడు మహేంద్రుడు, కుమార్తె సంఘమిత్ర ఈ సమయంలోనే శ్రీలంకకు వెళ్లి బౌద్ధమత వ్యాప్తిని చేశారు. అక్కడ ఎన్నో బౌద్ధ స్తూపాలను (దాగోబా) నిర్మించారు. కానీ, చోళరాజు ఎల్లాలన్ సింహళ రాజును ఓడించి, అనూరాధ పురాన్ని ఆక్రమించాడు.

శ్రీలంకలోని నీటిపారుదల (చెరువుల) వ్యవస్థ – ఒక ఇంజనీరింగ్ అద్భుతమని (హైడ్రాలిక్ సివిలైజేషన్) ఇంజనీర్లు కొనియాడతారు. ప్రాచీన రాజులు వర్షపు నీటిని నిల్వచేసి, వ్యవసాయానికి ఉపయోగించుకోవడం ప్రపంచంలోనే పేరు గాంచింది. పొడి వాతావరణం ఉండే ఉత్తర, తూర్పు లంక మైదాన ప్రాంతాలను సస్యశ్యామలం చేయడానికి ఈ అద్భుత వర్షపు నీటి వ్యవస్థను సృష్టించారు. తరువాత వచ్చిన రాజులు నదుల ప్రవాహానికి అడ్డంగా భారీమట్టికట్టలను వేసి, మైళ్ళ పొడవున కృత్రిమ చెరువు లను నిర్మించారు. రాజు మహాసేనుడు 'మన్నేరియా' అనే చెరువుతోపాటు,16 పెద్దచెరువులను నిర్మించారు. అలాగే 'యోధుల బిసవక్కులమ' చెరువును త్రవ్వించాడు. చెరువులో నీటి ఒత్తిడిని నియంత్రిస్తూ, కాలువలోనికి అవసరమైన మేరకే నీటిని విడుదలచేసే ఒక ప్రత్యేకమైన స్లూయిస్ గేటు సాంకేతికతను వారు కనిపెట్టారు. ఆధునిక డ్యామ్‌లలో వాడే వాల్వ్ పద్ధతికి మూలం ఇదే.

బౌద్ధ మతం విషయానికొస్తే, అశోకుని కుమార్తె, కుమారుడు అక్కడకు చేరుకునే సమయానికి రాజు దేవానాంప్రియ తిస్స శ్రీలంకను పాలిస్తున్నాడు. దేవానాంప్రియ తిస్స వేటకు వెళ్లగా మిహింతలే అనే కొండ దగ్గర మహిందుడు కలిశాడు, మహిందుడు రాజు బుద్ధి కుశలతలు పరీక్షించి, తరువాత బుద్ధుని బోధనలు వినిపించాడు. ఆ బోధనలకు ముగ్ధుడై దేవానాం ప్రియ తిస్స బౌద్ధాన్ని స్వీకరించాడు. తరువాత బౌద్ధం శ్రీలంక అధికార మతమైంది.

శ్రీలంకలోని మహిళలకు బౌద్ధదీక్ష ఇవ్వడానికి అశోకుని కుమార్తె సంఘమిత్ర శ్రీలంక చేరుకుంది. ఆమె శ్రీలంకకు వస్తూ బుద్దుడికి జ్ఞానోదయం అయిన

గయ లోని పవిత్ర మహాబోధివృక్షం కుడి కొమ్మను వెంట తీసుకువచ్చింది. ఆ కొమ్మను అనూరాధపురం లోని మహామేఘవన తోటలో నాటారు. నేటికి పూజలందుకుంటున్న ప్రపంచంలోనే అతి పురాతనమైన వృక్షం ఇదే.

బుద్ధుని బోధనలు మౌఖికంగా ప్రచారంలో ఉండేవి. కాని కీ॥పూ॥ 1వ శతాబ్దంలో శ్రీలంకలోని "మాతలే అలువిహారే" గుహలలో తొలిసారి ఈ బోధనలను తాళపత్రాలపై పాలీ భాషలో గ్రంథస్తం చేశారు. ఇవే త్రిపిటకాలు. ఇది ప్రపంచ బౌద్ధ చరిత్రలోనే అత్యంత కీలకమైన ఘట్టం.

శ్రీలంకలో నాణ్యమైన మసాలాదినుసులు (అసలైన దాల్చిన చెక్క, మిరియాలు, యాలకులు, జాపత్రి వంటివి) దొరుకుతాయి. ఇక్కడి దాల్చిన చెక్క చౌకైన కాసియా రకంలా కాక మృదువుగా, సులభంగా చుట్టడానికి వీలుగా, తియ్యగా సున్నితమైన రుచిని కలిగి వుంటుంది. అలాగే సిలోన్ బ్లాక్ పెప్పర్ (సిలోన్ మిరియాలు) ప్రపంచ మార్కెట్‌లో ప్రీమియం గ్రేడు.

ఇదే ఆయుధం

సిలోన్ లవంగాలు, (పెద్ద మొగ్గలు) నూనె తీయడానికి ప్రసిద్ధి.

శ్రీలంకలోని కాండీ రాజ్యాన్ని పాలించిన నాయక రాజులు తెలుగు మూలాలున్న వారు (కమ్మ / బలిజ వంశం). రాజకుటుంబమే విలువైన మసాలా దినుసుల వ్యాపారం చేసేది. దాల్చినచెక్క ఒక వ్యూహాత్మక ఆయుధం (హార్మోజ్ ఇరాన్‌కు వ్యూహాత్మక ఆయుధంలా). ప్రపంచంలోనే అత్యుత్తమ నాణ్యత గల దాల్చిన చెక్క కేవలం ఇక్కడే దొరికేది.

యూరోప్ దేశాలలో దీనికి బంగారమంత డిమాండు ఉండేది. దీనిపై డచ్‌వారి కన్నుపడింది. నాయకరాజులు డచ్ వారికి దాల్చిన చెక్క ఇచ్చి బదులుగా ఆధునిక తుపాకులు, మందుగుండు సామాగ్రి, విదేశీ వస్తువులు పొందేవారు. డచ్‌వారు ఆ దాల్చిన చెక్కను ప్రపంచ మార్కెట్టుకు తీసుకుపోయి గుత్తాధిపత్యంతో అమ్ముకుని, స్థానిక రాజును వ్యాపారం చేయనియ్యకుండా రకరకాల ఆంక్షలు విధించి, వేధించేవారు. (ఆర్థిక దిగ్బంధనం). డచ్ వారికి తెలియకుండా మసాలా దినుసులను ప్రపంచ మార్కెట్‌కు చేర్చడానికి కాండీ రాజులు, మరక్కాయర్ అనే ముస్లిం జాతివారిని, చెట్టియార్ అనే వ్యాపారవేత్తలను తమ రాయల్ ఏజెంట్లుగా నియమించుకున్నారు. దాల్చినచెక్కను సేకరించడం, శుద్ధి చేయడం కోసం రాజులు "చాలాహ" అనే ఒక ప్రత్యేక కులవర్గాన్ని ఉపయోగించారు. వీరు రాజుల ప్రత్యక్ష పర్యవేక్షణలో పనిచేసేవారు. వీరికి ప్రతిఫలంగా రాజులు పన్నుల మినహాయింపు, సాగు చేసుకోవడానికి భూములను ఇచ్చేవారు.

డచ్ ఈస్ట్ ఇండియా కంపెనీ వారి ఆంక్షలను దాటి మసాలా దినుసులను భారతదేశంలోని మద్రాసు (చెన్నై), కిలకరై, నాగపట్టణం, తూత్తుకుడి రేవులకు చేర్చేవారు, అక్కడ నుండి మసాలా దినుసులు అరబ్ దేశాలకు ఎగుమతి అయ్యేవి. డచ్‌వారి ఆంక్షల నుండి బయలు పడటానికి బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీతో కాండీరాజులు వ్యాపార ఒప్పందాలు చేసుకోవడానికి మద్రాసు గవర్నర్‌తో రాయబారాలు నడిపి వారి వలలో పడ్డారు.

శ్రీలంక దాల్చిన చెక్కను ప్రపంచమార్కెట్టుకు చేర్చడానికి పాక్ జలసంధి నుండి చిన్న పడవల్లో

తమిళనాడు తీరానికి చేర్చేవారు, తరువాత మన్నార్ అఖాత మార్గం ద్వారా శ్రీలంకలోని పుట్టాలం కుదరమలై రేవు నుండి తమిళ నాడులోని తూత్తుకుడి కాయల్పట్టణం రేవులకు పంపేవారు. ఇక్కడ నుండి ముత్యాలు, శంఖాలు కూడా ఎగుమతి చేసేవారు. తూర్పు తీరమార్గం శ్రీలంక తూర్పు తీర రేవులు తిరుకోణమలి, బట్టికలోవా నుండి ఆంధ్రలోని మచిలీపట్నం, మద్రాసులోని నాగపట్నం లకు సరుకు చేర్చేవారు. రహస్య లాండింగ్ పాయింట్ల ద్వారా నదీముఖద్వారాలకు సరుకు వచ్చేది.

కాండీ రాజ్యాన్ని పాలించిన నాయకరాజులు మసాలా దినుసులు, ఇతర వస్తువులు, అంతర్జాతీయ వ్యాపారంపై విధించిన సుంకాలు, పన్నులు విధానం అత్యంత కఠినంగా, వ్యూహాత్మకంగా ఉండేది. డచ్, బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీల ఆర్థిక దోపిడీని అడ్డుకోవడానికి రాజులు అమలు పరిచిన కస్టమ్స్ డ్యూటీ ఉండేది. కాండీ సామ్రాజ్యానికి తీరప్రాంతాల్లోని వలస రాజ్యాలకు మధ్య వున్న సరిహద్దుల వద్ద రాజులు కడవత్ అన్న పేరుతో భద్రతా చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. విదేశీ వ్యాపారులు రాజముద్ర, లేదా రాజు అనుమతి పత్రం లేకుండా వీటిని దాటడం అసాధ్యం.

కాండీ రాజుల అధీనంలోగల పుట్టాలం, తిరుకోణమలి, బట్టికలోవ వంటి రేవులకు వచ్చే ప్రతీ విదేశీ ఓడపై కస్టమ్స్ డ్యూటీ విధించేవారు. ఈ వసూలు బాధ్యతను దక్షిణ భారతదేశస్తులైన మరక్కాయర్, శెట్టి వ్యాపారులకు అప్పగించారు. రాజుల అనుమతి లేకుండా దాల్చిన చెక్క, మిరియాలు, యాలకులు, అక్రమంగా సరిహద్దులు దాటిస్తే విదేశీయులకు లేదా స్థానికులకు కఠినమైన శిక్షలు. దీనివల్ల వలస రాజ్యాలవారు కాండీ కస్టమ్స్ చట్టాలకు లోబడి వ్యాపారంచేయక తప్పలేదు.

అంతర్జాతీయ మార్కెట్లో మసాలా దినుసులు అమ్ముకున్న తరువాత తిరిగి వస్తూ మచిలీపట్నం నెల్లూరు, తమిళనాడులోని కోరమండల్ తీరప్రాంతాల నుండి పట్టు, జరీ వస్త్రాలు, సామాన్య ప్రజలకోసం నూలు బట్టలు తెచ్చే వారు. నెల్లూరు నుండి ఉప్పు తెచ్చేవారు. దీనితో బ్రిటిష్ వారికి కన్నుకుట్టింది.

కాండీ సామ్రాజ్యాన్ని పాలించిన చివరి తెలుగురాజు విక్రమరాజసింహపై బ్రిటిష్ వారు కుట్రలు పన్ని, స్థానికులలో రాజుకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయించారు. 1815 ఫిబ్రవరిలో అతడిని ఖైదుచేసి భారత్‌లోని వెల్లూరు కోటకు తరలించారు. విక్రమ రాజసింహను, అతని నలుగురు భార్యలను వెల్లూరులో "కండ్యన్ మహల్" అనే భవనంలో ఖైదు చేశారు. అది నేటికీ వెల్లూరు కోటలో ఉంది. వారికి జీవనభృతి కోసం ప్రత్యేక పెన్షన్ కూడా ఏర్పాటుచేశారు. ఆయన 1832 జనవరి 20న ఆ భవనంలోనే మరణించారు. ఆయన జ్ఞాపకార్థం వెల్లూరులోనే పాలార్ నది ఒడ్డున (ముత్తు మండపం వద్ద) ఆయన పార్థివ దేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. నేటికి అక్కడ ఆయన జ్ఞాపకార్థం ఒక సమాధి ఉంది.

ఈ విధంగా శ్రీలంకను పాలించిన తెలుగు రాజవంశం కథ భారతదేశంలో వెల్లూరు కోటలో ముగిసింది. ఆంధ్ర కమ్మ లేదా నాయకరాజులు శ్రీలంక (కాండీరాజ్యం) మధ్య ఉన్న చారిత్రక మసాలా వ్యాపారం ముగిసింది. వారు కమ్మవారే అని నిర్ధారించే చారిత్రక ఆధారం లేక పోలేదు. అయితే ఇది పరిశోధనాంశం.

డా. కాశింశెట్టి సత్యనారాయణ
విశ్రాంత ఆచార్యుడు

విశ్వాసం కోల్పోతున్న

గ్రామసభల్లో ప్రజల భాగస్వామ్యం తగ్గిందా? ముఖ్యంగా యువత, మహిళలు వాటిపట్ల ఆసక్తి చూపడం లేదా? అవునని అంగీకరించక తప్పదు. ఇటీవల నీతి ఆయోగ్ విడుదల చేసి జాతీయ అధ్యయన నివేదిక దిగ్భ్రాంతి కలిగించేలా ఉంది. గ్రామసభల్లో మితిమీరిన రాజకీయ జోక్యం, పాలనాపరమైన అవినీతి, సమస్యలకు పరిష్కారం లభించకపోవడం, జవాబుదారీతనం , ప్రాతినిధ్యం లోపించడం.. ఇలా ఒకటేమిటి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. మరి ప్రజల్లో గ్రామసభల పట్ల నమ్మకం పెంచడం ఎలా? దీనికి కూడా పరిష్కార మార్గాలను సూచించింది ఈ నివేదిక.

ప్రపంచంలో అత్యధిక సంఖ్యలో గ్రామీణ ప్రజలు ఉన్నది భారతదేశంలోనే. దాదాపు 65శాతం మంది గ్రామాల్లో నివసిస్తున్నారు. సంఖ్యాపరంగా చూస్తే దాదాపు 93 కోట్లకు పైగా ప్రజలు పల్లెటూళ్లలో జీవిస్తున్నారు. అత్యధికులు వ్యవసాయం, గ్రామీణ ఆధారిత పనుల్లో ఉపాధి పొందుతున్నారు. దేశ ఆహార స్వయంసమృద్ధిని కాపాడటంలో గ్రామీణ ప్రాంతాల పాత్ర అత్యంత కీలకమైనది. అందుకే మహాత్మాగాంధీ 'గ్రామాలే దేశానికి వెన్నెముక' అన్నారు. భారతదేశ ఆత్మ గ్రామాల్లోనే నివసిస్తోందని, అవి అభివృద్ధి చెందితేనే దేశం నిజమైన ప్రగతి సాధిస్తుందని ఆయన బలంగా చెప్పేవారు.

దురదృష్టవశాత్తు మన దేశంలోని చాలా గ్రామాలు కనీస మౌలిక వసతుల విషయంలో వెనుకబడి ఉన్నాయి. ఇప్పటికీ కొన్ని గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యాలు లేవు. పారిశుద్ధ్య సమస్య తీవ్రంగా ఉంది. సురక్షితమైన తాగునీరు అందరికీ అందుబాటులో లేదు. ఆస్పత్రుల్లో డాక్టర్లు, మందులకు, సౌకర్యాలకు కొరత ఉంది. ప్రభుత్వ పాఠశాలలు ఉన్నా నాణ్యమైన విద్య అందడం లేదు. రైతులకు రుణ వసతి, గిట్టుబాటు, మద్దతు ధరల విషయంలో ఎప్పుడూ ఇబ్బందులే ఉన్నాయి. ఇంటర్నెట్ సౌకర్యం పెరిగినా, ఆన్‌లైన్ సేవలను పూర్తిగా వాడుకోలేకపోతున్నారు. విద్యుత్ సరఫరా సరిగ్గా లేక వ్యవసాయం, చిన్న పరిశ్రమలు దెబ్బతింటున్నాయి. వీటిని పరిష్కరించడంలో గ్రామ పంచాయతీలకన్నా ప్రజల భాగస్వామ్యం ముఖ్యం.

ప్రజలకు దూరమైన సభలు

గ్రామసభల తీరుతెన్నులపై జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీ రాజ్ సంస్థ దేశ వ్యాప్తంగా ఒక సర్వే నిర్వహించింది. దీనికి సంబంధించిన నీతి ఆయోగ్ నివేదికను రూపొందించి. ఇటీవల విడుదల చేసింది. ప్రజలు గ్రామ సభలకు ఎందుకు హాజరు కావడం లేదో తెలుసుకోడానికి దేశంలోని 26 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని 400 గ్రామపంచాయతీలలో 7,790 మంది అభిప్రాయాలను సేకరించారు. వీరిలో దాదాపు 94% మందికి గ్రామసభల గురించి తెలిసినప్పటికీ, వారిలో 47 %మంది మాత్రమే సంవత్సరానికి ఒకటి లేదా రెండు సభలకు హాజరవుతున్నారు.

దాదాపు 55.5% మంది ప్రజలు తమ దైనందిన జీవనోపాధి, వ్యవసాయ పనుల కారణంగా గ్రామ సభలకు హాజరు కాలేకపోతున్నారు. ముఖ్యంగా మహిళలు (13.40%), వృద్ధులు (15.80%), యువత (16.73%), వలస కుటుంబాల (17.61%) హాజరు అత్యల్పంగా ఉన్నట్లు తేలింది. బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీల ప్రాతినిధ్యం తక్కువగా ఉంది.

సభల తీరుపై నిరాశ

గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాలకు సరైన ఫలితాలు కనిపించకపోవడం, చర్చలు పునరావృతం కావడం, ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్ల ప్రజల్లో నిరాశ పెరిగింది. రాజకీయ జోక్యం, జవాబుదారీతనం లేకపోవడం, పారదర్శకత లోపించడంపై 45.5% మంది ఆందోళన వ్యక్తం చేయగా, 41.9%మంది స్పష్టమైన ఫలితాలు రావడంలేదని తెలిపారు. 33.4% మంది చర్చలు పునరావృతమవుతూ లాంఛనప్రాయంగా మారుతున్నాయని తెలిపారు. 16.2% మంది అవగాహన, సమాచార మార్పిడి సమస్యలను, 9.9% మంది ఆసక్తి లేకపోవడాన్ని గ్రామసభ సమావేశాలకు హాజరుకాకపోవడానికి కారణాలుగా పేర్కొన్నారు.

గ్రామసభలకు హాజరైనా మాట్లాడటంలో ఇబ్బంది ఉందని తెలిపిన వారు 35.8% మంది కాగా, 17.4% మంది నాయకులు, అధికారుల పట్ల భయాన్ని వ్యక్తంచేశారు. 17.2% మంది పలుకుబడి ఉన్నవారే చర్చలలో ఆధిపత్యం చెలాయిస్తారని పేర్కొన్నారు. 9.05% లింగ వివక్ష, 6.6% కుల వివక్షల కారణాలుగా చెప్పారు. ఎగువ కులాల ఆధిపత్యం ఎక్కువగా ఉండటం వల్ల ఎస్సీ,ఎస్టీ సామాజిక వర్గాలకు చెందినవారు తమ సమస్యలను సరిగ్గా వ్యక్తపరచలేకపోతున్నారు. మహిళా సర్పంచుల్లో 82% మంది గ్రామసభలు తమపట్ల సానుకూలంగా లేవని అభిప్రాయపడ్డారు.

కాగా, స్థానిక అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సమస్యలపై చర్చించడానికి గ్రామసభకు గ్రామస్థులు ఇప్పటికీ విలువ ఇస్తున్నారని ఈ అధ్యయనంలో తేలింది. సమావేశ తేదీలు అందరికీ ముందే తెలిసినప్పటికీ, గ్రామసభల్లో హక్కులు, నిర్ణయాలు తీసుకునే విధానాలపై పౌరులకు అవగాహన లోపించింది.

నివేదిక ఇచ్చిన సూచనలు

రాజ్యాంగంలోని ఆర్టికల్ 243ఎ ప్రకారం గ్రామసభ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రభావితం చేసే అంశాలను సూచించింది. స్థానిక పాలనలో కీలకమైన గ్రామ సభలు కేవలం ప్రజల హాజరీ నమోదుకే పరిమితం కాకుండా నమ్మదగినవిగా, ప్రజా సమస్యలను పరిష్కరించేవిగా ఉండాలని తెలిపింది. స్థానిక సమస్యల పరిష్కారంలో పౌరులు భాగస్వామ్య మయ్యేలా విధానపరమైన మార్పులు చేపట్టాలని సిఫార్సు చేసింది. గ్రామసభలు అభివృద్ధిని ప్రభావితం చేయగలవని, సమస్యలను పరిష్కరించగలవని, నిర్ణయాల అమలును స్పష్టంగా కనిపించేలా చేయ గలవని ప్రజలు విశ్వసించినప్పుడు, భాగస్వామ్యం అత్యధికంగా ఉంటుందని కూడా ఈ అధ్యయనం వెల్లడించింది.

ప్రజావిశ్వాసాన్ని పునరుద్ధరించడానికి గత తీర్మానాల సమీక్ష, అమలు పురోగతి, ఫిర్యాదుల పరిష్కారం అవసరమని సూచించింది. అలాగే ఆరోగ్యం, వ్యవసాయం, విద్య, సంక్షేమ పథకాలకు సంబంధించిన శాఖల అధికారులు సమావేశాలలో క్రమం తప్పకుండా పాల్గొనాలని కూడా పిలుపునిచ్చింది. గ్రామసభ అధికారాలు, సంక్షేమ

గ్రామసభలు

హక్కులు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలు, జీపీడీపీ ప్రక్రియలు, సామాజిక తనిఖీ యంత్రాం గాలు, భాగస్వామ్య బాధ్యతలు, స్థానిక ప్రజాస్వామ్య జవాబుదారీతనం వంటి అంశాలను వివరించే పుస్తకాలను స్థానిక భాషల్లో ముద్రించి పంపిణీ చేయాలని సూచించారు.

సమన్వయం అవసరం

గ్రామసభను కేవలం ప్రభుత్వ పథకాలు, ఇళ్లు లేదా పెన్షన్ల లబ్ధిదారులను ఎంపిక చేసే స్థలంగానే చాలామంది ప్రజలు భావిస్తున్నారు. రోజువారీ కూలీలు, వలస కార్మికులు, మహిళలు, యువత, ఎస్సీ- ఎస్టీ వర్గాలు, బలహీన వర్గాలు, యువత, మారుమూల, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల భాగస్వామ్యాన్ని పెంపొం దించడానికి ప్రత్యేక ప్రయత్నాలు చేయాలని సిఫార్సు చేసింది. వారి కోసం వర్గాల వారీగా సభలు నిర్వహించాలని పేర్కొంది. పంచాయతీ అధికారులు గ్రామసభల నిర్వహణకు కనీసం రెండు రోజుల ముందే ప్రజలకు పూర్తిస్థాయి సమాచారం అందించాలి.

కృత్రిమ మేధస్సువంటి సాంకేతికతను ఉపయోగించి, జాతీయ స్థాయిలో, టెలివిజన్, రేడియో, పాఠశాలలు, స్వయం సహాయక బృందాలు, సోషల్ మీడియా ద్వారా గ్రామసభ అవగాహన ప్రచారాన్ని ప్రారంభించాలని ప్రతిపాదించింది. సమావేశాల గురించి గ్రామస్తులకు తెలియజేయ డానికి లౌడ్‌స్పీకర్, డప్పులు కొట్టడం అత్యుత్తమ మార్గమని సూచించింది. దీనిని 42.9%మంది ఇష్టపడ్డారు. ఇంటింటి ప్రచారాలకు 17.1% మంది మొగ్గుచూపగా, 15.8% మంది సమాచారాన్ని వ్యాప్తి చేయడానికి వాట్సాప్ గ్రూపులను ఇష్టపడ్డారు.

రాజకీయ జోక్యమే ప్రధాన కారణం

గ్రామసభలు బలహీనపడటానికి ఆర్థిక స్వయంప్రతిపత్తి లేకపోవడం, రాజకీయ జోక్యం, పాలనాపరమైన అవినీతి, చట్టాలపై ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడం, అధికారాల వికేంద్రీకరణ సక్రమంగా జరగకపోవడం ప్రధాన కారణాలు.

గ్రామసభ ఆమోదం లేకుండానే అధికారులు నిధులు ఖర్చు చేయడం, పనుల మంజూరులో పారదర్శకత లోపించడం జరుగుతున్నాయి. ఇందుకు కారణం గ్రామ పంచాయతీలకు సొంత ఆదాయ వనరులు నామమాత్రంగానే ఉండటమే. ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యుల కంటే రాజకీయపార్టీలు, ఎమ్మెల్యేలు, ఎంపీల జోక్యం ఎక్కువైంది. గ్రామ స్థాయిలో జరగాల్సిన పనులను వారే నిర్ణయిస్తున్నారు. దీనివల్ల గ్రామసభల తీర్మానాలకు విలువ లేకుండా పోతోంది. నిధుల కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై ఆధారపడాల్సి వస్తుంది.

రాష్ట్రాల్లో అధికార పార్టీకి అనుకూలంగా లేని పంచాయతీలకు నిధులు సకాలంలో విడుదల కావు. దీనివల్ల ప్రతిపక్ష సర్పంచులు ఉన్న గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడుతోంది. పార్టీరహితంగా జరగాల్సిన పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలు నేరుగా జోక్యం చేసుకుంటున్నాయి. దీనివల్ల గ్రామాల్లో గ్రూపు రాజకీయాలు పెరిగి, గ్రామసభల్లో సామరస్యం దెబ్బతింటోంది.

గ్రామ సభ అంటే ఏమిటి?

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243(బి) ప్రకారం గ్రామసభ అంటే ఆ పంచాయితీలోని ప్రత్యక్ష ప్రజాస్వామ్య వేదిక. వాటి ప్రధాన విధులు–

1. అభివృద్ధి ప్రణాళికలు: గ్రామానికి అవసర మైన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను చర్చించి ఆమోదించడం, 2. పారదర్శకత, పర్యవేక్షణ: గ్రామ పంచాయతీ చేసే ఖర్చులు, వార్షిక బడ్జెట్, ఆడిట్ నివేదికలను పరిశీలించి, నిధుల వినియోగాన్ని పర్యవేక్షించడం, 3. లబ్ధిదారుల ఎంపిక: ప్రభుత్వ పథకాలకు అర్హులైన పేదలు లేదా లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపికచేయడం, 4 సామాజిక తనిఖీ : జరుగుతున్న అభివృద్ధి పనుల నాణ్యతను తనిఖీ చేయడం.

గ్రామసభ ఆ గ్రామంలోని ఓటర్లందరి సభ. ఇది శాసనసభలా వ్యవహరిస్తూ నిర్ణయాలు తీసుకుంటుంది. గ్రామ పంచాయతీ సదరు గ్రామ సభలోని ఓటర్లు ఎన్నుకున్న సర్పంచ్, వార్డు సభ్యులతో కూడిన కార్యనిర్వాహక కమిటీ. గ్రామసభలు సాధారణంగా సంవత్సరానికి కనీసం 2 నుండి 4 సార్లు సమావేశమవుతాయి.

ప్రాచీన భారతంలో గ్రామసభలు

వేల సంవత్సరాల క్రితమే భారతదేశ చరిత్రలో ఈ వ్యవస్థను చూడవచ్చు. మూడున్నర వేల సంవత్సరాల క్రితమే గ్రామసభల నిర్మాణం, వాటి అధికారాలు, పనితీరు అద్భుతంగా ఉండేవి. అవి పూర్తి స్వయంప్రతిపత్తితో పని చేసిన చిన్నపాటి గణతంత్ర వ్యవస్థలు. రాజులు, రాజ్యాల సరిహద్దులు మారినా గ్రామాల్లోని ఈ పాలనావ్యవస్థ వేల సంవత్సరాల పాటు చెక్కు చెదరకుండా కొనసాగింది. గ్రామాల్లో స్థానిక నిర్ణయాల కోసం సభ, సమితి, విధాత పేర్లతో అనుభవజ్ఞులైన పెద్దలతో కూడిన మండలులు పనిచేసేవి. గ్రామపెద్దను 'గ్రామణి' అని పిలిచేవారు. ఈ సభల్లో సామాజిక, రాజకీయ సమస్యలను చర్చించి, వివాదాలను పరిష్కరించే వారు. కౌటిల్యుడి అర్థశాస్త్రంలో గ్రామపెద్దల మండలి గురించి ప్రస్తావించారు. మౌర్యుల కాలంలో గ్రామాధికారిని 'గ్రామిక', గుప్తుల కాలంలో 'గ్రామపతి' అనేవారు. వీరు గ్రామ సభ సహాయంతో భూముల కేటాయింపు, పన్నుల వసూలు, రహదారులు, చెరువుల మరమ్మతులను పర్యవేక్షించే వారు. మౌర్యుల కాలంలో గ్రామపాలనపై రాజుల జోక్యం చాలా తక్కువగా ఉండేది.

చోళులకాలం నాటి గ్రామసభలు అత్యున్నత శిఖరానికి చేరాయి. తమిళనాడులోని 'ఉత్తర మేరూరు శాసనం' ప్రకారం గ్రామ సభ సభ్యులను 'కుడవోలై' (లాటరీ పద్ధతి) ద్వారా ఎన్నుకునేవారు. పోటీ చేసే అభ్యర్థుల పేర్లను తాటి ఆకులపై రాసి కుండలో వేసేవారు. ఒక చిన్న బాలుడి చేత ఆకులను తీయించి విజేతలను ప్రకటించేవారు. గ్రామసభ సభ్యత్వం కోసం ప్రయత్నించే అభ్యర్థికి సొంత ఇల్లు ఉండాలి, వేదాలపై అవగాహన ఉండాలి, వయసు 35–70 ఏళ్ల మధ్య ఉండాలి, పన్నులు సరిగ్గా చెల్లించి ఉండాలి. అవినీతికి పాల్పడినా, తప్పుడు లెక్కలు చూపించినా వారిని, వారి బంధువులను ఎన్నికల నుండి శాశ్వతంగా బహిష్కరించేవారు. గ్రామసభలకు పూర్తి న్యాయాధికారాలు ఉండేవి. చిన్న చిన్న దొంగతనాలు, భూ వివాదాలు, సివిల్, క్రిమినల్ కేసులను గ్రామసభలే విచారించి తీర్పులు ఇచ్చేవి. రాజుకు చెల్లించాల్సిన పన్నులను గ్రామసభే సేకరించి ప్రభుత్వ ఖజానాకు పంపేది. కరవులు, వరదలు వచ్చినప్పుడు పన్ను మినహాయింపులు ఇచ్చే అధికారం కూడా గ్రామసభలకే ఉండేది.

క్రాంతిదేవ్ మిత్ర
సీనియర్ జర్నలిస్ట్

మూర్తీభవించిన

నిండైన విగ్రహం. అమిత నిగ్రహశాలి. నుదుటన పెద్దబొట్టు. మందస్మిత మోము. స్ఫురద్రూపిత్వం. కళ్లలో తీక్షణతో కూడిన వాత్సల్యం. అచ్చ తెనుగు పంచెకట్టు. భుజాల చుట్టూ ఉత్తరీయం. మాతృభాషలోని వివిధ యాసల్లో స్పష్టమైన ఉచ్చారణ. ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండేతత్వం. ఆదర్శ ఆచార్యుడు (ప్రొఫెసర్). వృత్తి, ప్రవృత్తులకు సమన్యాయం. సంఘకార్యమంటే శ్వాస. విద్యాభారతి అఖిల భారత అధ్యక్షులుగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు ప్రాంత కార్యవాహగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలకు (క్షేత్ర) సంఘచాలక్‌గా అనేక సంవత్సరాలు సంఘకార్యానికి మార్గదర్శనం చేశారు. ఆ సలక్షణ సమన్వితులే ఆచార్య చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి.

కృష్ణాజిల్లా వానపాముల గ్రామంలో సెప్టెంబర్ 9,1928న సుబ్రహ్మణ్యశాస్త్రి (సుబ్బన్న) జన్మించారు. ఉపాధ్యాయుడైన తండ్రి వీరావధానిగారు నూజీవీడు ఎస్ఆర్ఆర్ ఉన్నత పాఠశాలకు బదిలీ కావడంతో సుబ్బన్న అక్కడే ప్రాథమిక విద్యను అభ్యసించారు. గుంటూరు ఏసీ కళాశాల, విజయవాడ ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదివారు. 1942లో ఆర్ఎస్ఎస్‌లో చేరి నియమిత స్వయంసేవక్‌గా, కార్యకర్తగా పనిచేయడం ప్రారంభించారు. శాస్త్రిగారు చదువుకు విరామం ప్రకటించి ప్రచారక్‌గా వెళ్లారు. ఎనిమిదేళ్లు ప్రచారక్‌గా పనిచేసి, తిరిగి ఉన్నత విద్యను అభ్యసించారు. వీరు స్వర్ణ పతక విజేత. ఆచార్య కేవీ రామనరసింహం పర్యవేక్షణలో 'తెలుగు సామెతలు – నుడికారాలు' అనే అంశంపై సిద్ధాంత వ్యాసం సమర్పించి డాక్టరేట్ పొందారు. ఫెలోషిప్‌పై కేంద్ర ప్రభుత్వంలో మూడేళ్లు పనిచేశారు. బోధన అంటే మక్కువ గల ఆచార్య శాంతమ్మ విజయనగరంలోని ఒక విశ్వవిద్యాలయంలో నేటికీ పాఠాలు చెబుతున్నారు.

శాస్త్రిగారు విశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో ట్యూటర్‌గా తాత్కాలిక ప్రాతిపదికపై ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించి, లెక్చరర్‌గా, రీడర్‌గా, ప్రొఫెసర్‌గా, విభాగాధిపతిగా సేవలు అందించారు. ఆయన పర్యవేక్షణలో అనేక సిద్ధాంత వ్యాసాలు వెలువడ్డాయి.

వారు ఏకసంథాగ్రాహి. ధారణాశక్తి అమోఘం. విషయాన్ని విశ్లేషణాత్మకగా చెప్పేవారు. పురాణేతిహాసల పట్ల మంచి పట్టున్న ఆయన వివిధ అంశాలపై పెద్ద సంఖ్యలో రచనలు చేశారు. 'భారతము–భారతీయ భావనమైక్యము' అనే అంశంపై పరిశోధన పత్రాలు వెలువరించారు. ఉపనిషత్తులు, వేదాలు, పురాణాల గురించి వివరించి చెప్పేవారు.

సంఘమే ఊపిరిగా

కుటుంబ జీవితానికంటే సంఘ కార్యానికి పెద్దపీట వేసే వ్యక్తుల్లో శాస్త్రిగారు ముందు వరుసలో నిలిచారు. వారు చివరి దశలో అనారోగ్యానికి గురై నిలబడలేని స్థితిలో కూడా ప్రతిరోజు ఆటోలో వస్తూ గంటసేపు శాఖలో ఉపస్థితులైన ఆదర్శ స్వయంసేవక్. చివరికి శాఖకు రాలేని స్థితిలో మంచానికి పరిమితమైన, అంవశయ్యపై భీష్ముని వలె ఎపాండవులకు ధర్మసూక్ష్మాలు బోధించినట్లు తజన దగ్గరకు వచ్చిన కార్యకర్తలకు వారు వెలిబుచ్చిన సందేహాలను బట్టి తగిన మార్గదర్శనం చేసిన మహాతపస్వి. విశ్వవిద్యాలయంలో అధ్యాపకత్వాన్ని కొనసాగిస్తూనే, సంఘ కార్యానికి జీవితంలో అత్యధిక కాలం వెచ్చించారు. వృత్తి, ప్రవృత్తుల ప్రభావం ఒకదానిపై ఒకటి పడకుండా సమన్వయంతో నిర్వహించారు.సంఘ కార్యంపై దశాబ్దాల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. 'దేశసేవ అంటే జీవితాన్ని వృథా చేయడం కాదు' అన్న వీరసావర్కర్ సూక్తిని ఆచరణలో చూపిన మహోన్నత మూర్తి.

అత్యున్నత వ్యక్తిత్వం

పెద్ద,చిన్న భేదం లేకుండా,నమస్కారానికి ప్రతి నమస్కారంగా రెండు చేతులు జోడించేవారు. మధురంగా,ఆత్మీయంగా మాట్లాడడం, ఒకసారి పరిచయమైన వారిని ఎన్నేళ్ల తరువాతైనా పేరుతో పలకరించేంత జ్ఞాపకశక్తి వారి ప్రత్యేకత. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఎవ్వరిని నొప్పించి ఎరుగరు..'వినదగు నెవ్వరు చెప్పిన...' అన్నట్లు శ్రద్ధగా ఆలకించి, వారి భావాలను మన్నించేవారు. తన అభిప్రాయాలను ఎదుటివారికి బలవంతంగా ఆపాదించేవారు కాదు.తమకు ఇష్టమైన విషయాలు కాకుండా ఎదుటివారికి నచ్చే వాటిని ముచ్చటించే వారు. ఒకరి లోపాలను మరొకరి వద్ద ప్రస్తావించే వారు కాదు. అవసరమైతే తమ అభి ప్రాయాలను స్పష్టంగా చెప్పేవారు. అనేక విషయాలను ఎంతో సౌమ్యంగా, నొప్పించని రీతిలో చమత్కారంగా వివరించేవారు.

ఎమర్జన్సీలో అరెస్టయినప్పుడు విశాఖ జైలును కూడా విజ్ఞాన నిలయంగా మార్చారు. అక్కడ అనేక అంశాలపై చర్చోపచర్చలు నిర్వహించేవారు. అక్కడి డిటెన్యూలను పరీక్షించడానికి వచ్చిన కేజీహెచ్ వైద్యనిపుణుడు రామయ్య చెట్టి, 'ఓహో! మీరు ఇక్కడే ఉన్నారా?

ఆదర్శం 'చిలుకూరి'

అయితే..మీరు నరకాన్ని కూడా స్వర్గంగా మార్చగలరు' ('Oh, you are here? Then you can make heaven out of hell') అన్న మాటలు శాస్త్రిగారి వ్యక్తిత్వాన్ని ఆవిష్కరిస్తాయి.

'సమాజం మనకు ఏమి ఇచ్చిందనే దాని కంటే,సమాజానికి మనం ఏమి ఇవ్వగలం?'అని ప్రశ్నించుకోవాలన్నది శాస్త్రిగారి భావన. అలా 'మానవసేవే మాధవసేవ'గా విశాఖపట్నంలోని స్వగృహాన్ని వివేకానంద మెడికల్ ట్రస్ట్‌కు విరాళంగా ఇచ్చారు. తృప్తికి మించిన సంపద లేదనే సూక్తిని అక్షరాల పాటించిన ఆయన నిత్యసంతోషి. ఎదుటి వారికి సుఖాలను తప్ప దుఃఖాన్ని పంచకూడదనే మనస్తత్వం. బాధాకరపరిస్థితుల్లో ఉన్నప్పుడు కూడా 'ఎలా ఉన్నారు?' అని ప్రశ్నిస్తే, వెంటనే 'ఎక్స్‌లెంట్' అని బదులు ఇచ్చేవారు.'అంతబాధలోనూ అలా ఎలా చెప్పారు?' అంటే 'వాళ్లకు మాత్రం కష్టాలు ఉండవా? మన కష్టాలు కూడా చెప్పి మళ్లీ వాళ్లను బాధ పెట్టాలా?' అనేవారు.అనారోగ్యం (నరాల వ్యాధి)తో పడకకే పరిమితమై కూడా, దానిని 'రాజభోగం'గా తమపై తాము చెణుకులు వేసుకున్న స్థితప్రజ్ఞులు. పైగా తనను చూడవచ్చిన వారి కుటుంబసభ్యుల బాగోగులు వాకబు చేసేవారు. ఎన్నో సంగతులను గుర్తు చేసేవారు. నాటి కార్యవహ, ప్రస్తుత సర్ సంఘ్‌చాలక్ మోహన్ భాగవత్, వారిని చూడడానికి వెళ్లినప్పుడు 'శ్రీకృష్ణుడు కుచేలుని ఇంటికి వస్తున్నట్లుగా ఉంది' అన్నారు. దానికి భాగవత్‌జీ 'కాదు...కాదు...శ్రీకృష్ణుడు సాందీపని ఆశ్రమానికి వచ్చాడు'అని బదులిచ్చారు.

ఆదర్శ గురువు

ఆంధ్ర విశ్వకళాపరిషత్‌లో చదివిన వారు శాస్త్రిగారి శిష్యులమని చెప్పు కోవడం ఉన్నతంగా, అదృష్టంగా భావించేవారు. (ఈ వ్యాసకర్త 1978-80లో వారి వద్ద శిష్యరికం చేశాడు).'ఏ గురువు శిష్యులకు అన్యాయం చేయదని మా గురువు రామనరసింహం గారు చెబుతుండేవారు' అనడంలోనే వారి శిష్య వాత్సల్యం వ్యక్తమయ్యేది. అదే సమయంలో వారి క్రమశిక్షణ, సమయపాలన కఠినంగా ఉండేది. విశ్వవిద్యాలయం ప్రాంగణంలో తమ కారు తగిలి ఒక వ్యక్తి గాయపడినప్పుడు, కారు నడుపుచున్న తన అర్ధాంగిపైనే కేసు నమోదు చేయాలని పోలీసులను కోరిన నిజాయతీ వారి సొంతం.

విద్యాలయానికి ఆలస్యంగా వెళ్లేవారు కాదు. ఎప్పుడైనా కొద్దిపాటి ఆలస్యంగా వెళ్లినా హాజరు పట్టీలో సంతకం చేసేవారు కాదు. అలా అని ఖాళీగా కూర్చోరు. పరిశోధకులకు సూచనలు చేయడమో, చెప్పబోయే పాఠం గురించి అదనపు సమాచారం సేకరించడమో చేసేవారు. విద్యార్థులు ఆకతాయితనంగా వ్యవహరించినా మందలించక, తమ వ్యవహారశైలితో చక్కదిద్దేవారు.ఉదాహరణకు- ముందు తరగతులు (పీరియడ్‌ల) ఖాళీగా ఉండి, చివరి పీరియడ్ వారు చెప్పవలసి వచ్చినప్పుడు, విద్యార్థులు ఉండలేక వెళ్లిపోయిన సందర్భాల్లో ఖాలీ బల్లలకు బోధించేవారు. ఆ తరువాత వీలునుబట్టి అదే పాఠాన్ని విద్యార్థులకు చెప్పేవారు. ఈ వైనం వినడానికి వింతగా అనిపించవచ్చుకానీ, క్రమశిక్షణ, సమయపాలన తరగతి గది నుంచే ప్రారంభం కావాలన్నది శాస్త్రిగారి భావన. కేవలం పాఠ్యాంశాలనే కాకుండా, వ్యక్తిత్వ వికాసాన్ని అన్వయించి చెప్పేవారు.'రోమ్‌లో రోమన్‌లా ఉండు' అన్నట్లు వ్యవహరించేవారు. విద్యాలయంలో చదువు గురించి, ఇంటికి వెళితే వ్యక్తిగత అంశాల గురించి ముచ్చటించేవారు. ఆటవిడుపులో పిల్లలతో కలిసి పోయేవారు. 'మన కాలం మహర్షి'గా మన్ననలు అందుకున్న ఆ మహనీయుడు 81వ ఏట (మే 15,2009)న శివసాయుజ్యం పొందారు.

డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

తాండూరు: ఏకలవ్య గ్రామీణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జూలై 2న జింగుర్తి గ్రామంలో శ్రీ సింధూర గణపతి దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన మహోత్సవం జరిగింది. విరల్ ఆశ్రమం (మధ్యప్రదేశ్) స్వామిజీ శ్రీశ్రీశ్రీ నరసింహ విజయేంద్ర సరస్వతి, ఆర్ఎస్ఎస్ అఖిల భారత కార్యకారిణి సభ్యులు భాగయ్య ప్రతిష్ఠాపనలో పాల్గొన్నారు.

ఆర్ఎస్ఎస్‌కు చట్టబద్ధతపై ఖర్గే వాదన

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సభ్యుడు దాఖలు చేసిన క్రిమినల్ పరువు నష్టం ఫిర్యాదు విచారణ యోగ్యం కాదని కర్ణాటక హోంమంత్రి ప్రియాంక్ ఖర్గే చేసిన వాదనను బెంగళూరులోని ఒక ప్రత్యేక న్యాయస్థానం తిరస్కరించింది. ఆర్ఎస్ఎస్ తప్పనిసరి సభ్యత్వ జాబితాలతో కూడిన నమోదిత సంస్థ కానందున, దాని వ్యక్తిగత సభ్యులకు పరువు నష్టం దావా వేయడానికి చట్టపరమైన అర్హత లేదని ఖర్గే వాదించారు. తేజస్ ఆర్ఎస్ఎస్ సభ్యుడని గానీ, స్వయంసేవకుడినని గానీ నిరూపించుకోవడానికి ఎలాంటి పత్ర సాక్ష్యాలను సమర్పించలేదని, అందువల్ల అతను ఫిర్యాదును కొనసాగించడానికి అర్హత ఉన్న 'బాధితుడు' కాదని ఖర్గే వాదించారు. అయితే, మంత్రి ప్రియాంక్ ఖర్గే చేసిన ఈ వాదన ఏమాత్రం నిలబడదని, యోగ్యత లేనిదని న్యాయస్థానం జూన్ 27 నాటి తన ఉత్తర్వులో తోసిపుచ్చింది. ఖర్గేతోపాటు కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ హారిస్ నలపాద్‌లపై ఆర్ఎస్ఎస్ వాలంటీర్ ఏ తేజస్ దాఖలు చేసిన క్రిమినల్ పరువు నష్టం కేసును ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ సందీప్ పాటిల్ విచారించారు.

ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు (ఖర్గే, నలపాద్) తమ ప్రకటనలు, ప్రసంగాలు, చర్యలలో ఆర్ఎస్ఎస్, దానితో సంబంధం ఉన్న వ్యక్తులకు వ్యతిరేకంగా అవమానకరమైన, పరువు తీసే, అభ్యంతరకరమైన పదజాలాన్ని ఉపయోగించారని ప్రత్యేక న్యాయమూర్తి జస్టిస్ సందీప్ పాటిల్ పేర్కొన్నారు. "నిందితులు ఒకే సమయంలో సమర్థించడాన్ని, ఖండించడాన్నీ అనుమతించలేం. ఒకవైపు, వారు ఆర్ఎస్ఎస్, దాని సభ్యులను ప్రస్తావిస్తూ చేసిన తమ ప్రకటనలను సమర్థించుకోవడానికి ప్రయత్నిస్తూ, మరోవైపు కేవలం ఫిర్యాదు కొనసాగకుండా చేయడానికి అటువంటి సభ్యుల ఉనికినే నిరాకరిస్తున్నారు," అని కోర్టు తన ఉత్తర్వులో పేర్కొంది.

ఆర్ఎస్ఎస్‌తో సంబంధం ఉన్న వ్యక్తులు నిర్వహించే కార్యకలాపాలను అడ్డుకోవడానికి, పరిమితం చేయడానికి లేదా వాటిలో జోక్యం చేసుకోవడానికి నిందితులు ప్రయత్నించారని వారి ప్రవర్తనే వెల్లడిస్తోందని, "అటువంటి వ్యక్తులను, వారి సామూహిక కార్యకలాపాలను లక్ష్యంగా చేసుకున్నందున, ఆ సంస్థలో ఏ సభ్యుడూ లేదని, తత్ఫలితంగా ఏ వ్యక్తి కూడా ఫిర్యాదు చేయలేదని నిందితులు ఇప్పుడు వాదించలేరు" అని కోర్టు తన ఉత్తర్వులో తెలిపింది.

ఈ సందర్భంగా మాతృభూమి ఇలస్ట్రేటెడ్ వీక్లీ, ఇతరులు వర్సెస్ పి. గోపాలన్‌కుట్టి, అదర్స్ కేసులో

11 ఏళ్ల డిజిటల్ ఇండియా.. 107 కోట్ల కనెక్టివిటీ..

ప్రజా జీవితంతో ముడిపడిన అనేక కార్యకలాపాల్లో పారదర్శకత, వేగమే ప్రధాన లక్ష్యాలుగా భారత ప్రభుత్వం జులై 01, 2015న ప్రారంభించిన "డిజిటల్ ఇండియా" పథకం అంచనాలను మించి అడుగులేస్తోంది. దశాబ్దాకాలం కిందట ప్రారంభమైన "డిజిటల్ ఇండియా" సాధించిన ఘనవిజయాలను నెమరువేసుకుందాం...

గత దశాబ్ద కాలంలో భారతదేశ డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాలు) అపూర్వమైన రీతిలో విస్తరించాయి. ఇంటర్నెట్ కనెక్షన్లు 107 కోట్లకు పైగా దాటగా, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (UPI) ప్రతిరోజూ దాదాపు 75 కోట్ల లావాదేవీలను ప్రాసెస్ చేస్తోందని ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ కార్యదర్శి ఎస్. కృష్ణన్ తెలిపారు. బ్రాడ్‌బ్యాండ్ చందాదారుల సంఖ్య దాదాపు 100 కోట్లకు పెరగడం, ప్రభుత్వం తోడ్పాటు ఇస్తున్న డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ప్రజలు విస్తృతంగా వినియోగిస్తుండడం భారతదేశ డిజిటల్ పర్యావరణ వ్యవస్థ సాధించిన వేగవంతమైన వృద్ధికి చిహ్నం.

ప్రభుత్వ డిజిటల్ పత్రాల నిల్వ ప్లాట్‌ఫారమ్ అయిన 'డిజిలాకర్' ప్రస్తుతం 70 కోట్లకు పైగా వినియోగదారులను కలిగి ఉంది. దేశంలో డిజిటల్ చెల్లింపుల రూపురేఖలను మార్చేసిన యుపిఐ అంతర్జాతీయ గుర్తింపును పొందింది. ప్రభుత్వ లెక్కల ప్రకారం, ఇప్పటికే తొమ్మిది దేశాలు యుపిఎఐ ఆధారిత వ్యవస్థలను స్వీకరించాయి, భవిష్యత్తులో మరిన్ని దేశాలు స్వీకరించవచ్చు.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో జరుగుతున్న అంతర్జాతీయ పరిణామాలను కూడా భారత ప్రభుత్వం నిశితంగా గమనిస్తూ స్వదేశీ ఎఐ నమూనాలు, సాంకేతిక సామర్థ్యాల అభివృద్ధికి మద్దతిస్తోంది. డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డిబిటి) విధానం కింద ప్రస్తుతం 323 పథకాల ద్వారా, నేటివరకు రూ. 51.5 లక్షల కోట్లకు పైగా నిధులను ప్రభుత్వం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి బదిలీ చేసింది. దీనివల్ల నిధుల దుర్వినియోగం (లీకేజీలు) తగ్గి, సంక్షేమ పంపిణీలో సమర్థత పెరిగింది.

2014 నుండి భారతదేశ ఎలక్ట్రానిక్స్ ఉత్పాదక రంగం భారీ మార్పుకు గురైంది. అప్పట్లో మన దేశం అత్యధిక శాతం స్మార్ట్‌ఫోన్లను దిగుమతి చేసుకునేది. కానీ నేడు, భారతదేశపు ప్రధాన ఎగుమతి విభాగాలలో ఒకటిగా స్మార్ట్‌ఫోన్ల రంగం ఆవిర్భవించింది. ఎలక్ట్రానిక్స్ తయారీలో దేశీయ విలువ జోడింపు గణనీయంగా పెరిగింది, అలాగే సెమీకండక్టర్ రంగంలో ప్రభుత్వ ప్రయత్నాలు వేగం పుంజుకుంటున్నాయి. ఇప్పటివరకు 12 సెమీకండక్టర్ ప్రాజెక్టులకు ఆమోదం లభించగా, 'సీజీ సెమీ' సంస్థ ఏర్పాటు చేస్తున్న సెమీకండక్టర్ కేంద్రం సేవలందించేందుకు సిద్ధంగా ఉంది. డిజిటల్ సాంకేతిక రంగంలో స్వయం సమృద్ధి సాధించడంపై ప్రభుత్వం మరింతగా తన దృష్టిని కేంద్రీకరిస్తోంది. ★

తిరస్కరణ

కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును కూడా ప్రత్యేక న్యాయస్థానం ప్రస్తావించింది. ఈ తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. అందులో ఆర్ఎస్ఎస్ ఒక నిర్దిష్టమైన, నిర్ణీతమైన, గుర్తించదగిన వ్యక్తుల సమూహమని, దాని సభ్యునికి పరువు నష్టం ఫిర్యాదు చేయడానికి అవసరమైన అర్హత (లోకస్ స్టాండీ) ఉంటుందని కోర్టు పేర్కొంది.

''ఫిర్యాదుదారుడు (తేజస్) అటువంటి నిర్దిష్టమైన, గుర్తించదగిన సంస్థ (ఆర్ఎస్ఎస్)లో సభ్యుడైనప్పుడు, పరువు నష్టం కలిగించే ప్రకటనలో అతని పేరును ప్రత్యేకంగా ప్రస్తావించనంత మాత్రాన అతను 'బాధితుడు' కాదనలేం. అటువంటి సభ్యునికి భారతీయ న్యాయసంహిత, 2023లోని సెక్షన్ 356 కింద శిక్షార్హమైన నేరానికి సంబంధించి ఫిర్యాదును దాఖలు చేయడానికి, కొనసాగించ డానికి తగినంత చట్టపరమైన ప్రయోజనం, లోకస్ స్టాండీ (దావా వేసే అర్హత) ఉంటుంది'' అని కోర్టు తెలిపింది.

'వ్యక్తి' అనే పదాన్ని విస్తృతమైన, సమగ్రమైన రీతిలో నిర్వచించే భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 2(26)ను ప్రస్తావిస్తూ, చట్టం ప్రకారం ఒక వ్యక్తుల సమూహాన్ని గుర్తించడానికి, అధికారిక సభ్యత్వం, రిజిస్ట్రేషన్ లేదా అనుబంధానికి సంబంధించిన పత్రరూప రుజువు వంటి ఏ ఆవశ్యకతనూ చట్టం ముందస్తు షరతుగా నిర్దేశించలేదని కోర్టు వివరించింది. ''పరువు నష్టం కేసులో విచారణ సారాంశం, ఆ సమూహం చట్టబద్ధంగా నమోదు అయిందా లేదా ప్రతి వ్యక్తి అధికారిక సభ్యత్వ కార్డును కలిగి ఉన్నారా? అనే దాని గురించి కాదు. ఆరోపణలకు గురైన ఆ సంస్థ స్పష్టమైన, గుర్తించదగిన సమూహంగా ఉందా లేదా అనే దాని గురించే'' అని ప్రత్యేక న్యాయస్థానం పేర్కొంది.

ఫిర్యాదును కొనసాగించడానికి ఫిర్యాదుదారుడి యోగ్యతకు సంబంధించి ఒక నిర్ధారణకు రావడం తొందరపాటు అవుతుందని, తనను బాధితుడిగా పేర్కొనడానికి గల అధికారం, ప్రాతినిధ్య సామర్థ్యం లేదా మరే ఇతర ఆధారానికి సంబంధించిన సాక్ష్యాలను సమర్పించడానికి అతనికి అవకాశం ఇచ్చిన తర్వాతే దానిని సముచితంగా పరిగణించ

వచ్చని ధర్మాసనం తన ఉత్తర్వులో తేల్చి చెప్పింది. ''పరువు నష్టం కలిగించాలనే ఉద్దేశం లేదు'' అనే వాదన కూడా విచారణ సమయంలో సాక్ష్యం, తీర్పు అవసరమయ్యే విషయమేనని ధర్మాసనం తన ఉత్తర్వులో పేర్కొంది. నిందితుడు ఉద్దేశపూర్వకంగా, జ్ఞానంతో, దురుద్దేశంతో, లేదా సదుద్దేశంతో వ్యవహరించాడా లేదా అనే ప్రశ్నను ఇరుపక్షాలు సాక్ష్యాలు సమర్పించిన తర్వాత మాత్రమే నిశ్చయంగా నిర్ధారించవచ్చు.'' అని వ్యాఖ్యా నించింది.

అపూర్వమైన పేలోడ్లతో నింగికెగరనున్న విక్రమ్-1

భారతదేశ ప్రైవేటు అంతరిక్ష విప్లవం అద్భుతమైన ఒక మైలురాయికి సిద్ధమవుతోంది. రానున్న వారాల్లో శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి స్కైరూట్ ఎయిరోస్పేస్‌కు చెందిన విక్రమ్ 1 రాకెట్ నింగికి ఎగిసినప్పుడు, అది కేవలం భారత్‌లో తొలిసారి ప్రైవేటుగా రాకెట్‌ను వృద్ధిచేసి, కక్ష్యలోకి ప్రవేశపెట్టే ప్రయత్నం మాత్రమే కాదు, గతంలో దేశీయ రాకెట్లు అంతరిక్షంలోకి తీసుకెళ్లని వస్తువులైన వజ్రాలు, బంగారాన్ని అది తీసుకువెళ్లనుంది. ఇది ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టడానికి అభివృద్ధి చేసిన అతి చిన్న రాకెట్, ప్రయోగవాహనం. ఆగమన్ అన్న పేరుతో చేపట్టిన ఈ తొలి మిషన్ జులై 12 నుంచి ఆగస్టు 4 మధ్య సాకారం కానుంది.

ప్రధానంగా అధునాతన కార్బన్ కాంపోజిట్ నిర్మాణాలను ఉపయోగించి, స్కైరూట్ ప్రత్యేకతగా ప్రసిద్ధి చెందిన 3డి-ప్రింటెడ్ రాకెట్ ఇంజిన్‌లను పొందుపరిచి నిర్మించిన ఈ వాహనం, 350 కిలోగ్రాముల వరకు పేలోడ్‌లను లో భూకక్ష్యలోకి ప్రవేశపెట్టడానికి రూపొందించారు.

కళాకారుడు అజయ్‌కుమార్ మత్తేవాడ 18 కారెట్ల బంగారంతో రూపొందించిన మీనియేచర్ రాకెట్, అందులో భారత్‌లోని మూడుతరాలకు చెందిన దార్శనిక శాస్త్రవేత్తలైన సర్ సి.వి.రామన్, డా॥ విక్రమ్‌సారాభాయ్, డా॥ఎ.పి.జె. అబ్దుల్ కలాం ఉన్న శిల్పాన్ని అంతరిక్షంలోకి పంపనున్నారు. ఈ శిల్పాలు బియ్యం గింజకన్నా చిన్నవి. కాస్మిక్ బ్లూమ్ అన్న ప్రత్యేక పేలోడ్‌లో కళాత్మకంగా

రూపొందించిన వజ్రాల ఆభరణాలు వెళ్లనున్నాయి.

ఇవి ఒక ఎత్తుకాగా, కాస్మోసెర్వ్ స్పేస్ 'ఎంబ్రేస్' పేరుతో రూపొందించిన పేలోడ్ అత్యంత విశిష్టమైనది. భవిష్యత్తులో అంతరిక్షంలోని శకలాలను తొలిగించేందుకు అభివృద్ధి చేసిన రోబోటిక్ ఆర్మ్ వ్యవస్థ పనితీరును ప్రదర్శించనుంది. అంతరిక్షంలో అది పని చేసే సమయంలో అది విక్రమ్-1కు అనుబంధంగా ఉంటుంది. వీటితో పాటుగా గ్రహ స్పేస్ నుంచి జర్మనీకి చెందిన డిక్యూబ్డ్ నుంచి పేలోడ్‌లను విక్రమ్ 1 తీసుకువెళ్లనుంది.

ఇది ఒక బిలియన్ డాలర్ల అంతరిక్ష సంస్థ ఆశయాలను, కొత్త తరం పారిశ్రామికవేత్తల కలలను, భారతదేశపు శాస్త్రీయ దిగ్గజాలకు నివాళిని, తొలిసారిగా కళాత్మకమైన వజ్రాలను, బంగారాన్ని ఒక భారతీయ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి తీసుకువెళుతోంది. ఒకవేళ మిషన్ ఆగమన్ విజయవంతమైతే, అది భూమికి ఆవల భారతదేశ ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలకవచ్చు.

కథ

సైన్స్ ఫిక్షన్

ప్రశాంత సముద్రం. చంద్రగ్రహం. Mare Tranquillitatis. -8.5-డిగ్రీస్N 31.4డిగ్రీస్ E.

చంద్రుని మధ్య భాగంలో ఉన్న విశాలమైన మైదానం ఇది. సముద్రం కాదు. చంద్ర ఉపరితలమే. పూర్వం భూమి నుంచి వచ్చిన అపోలో మిషన్ అంతరిక్ష నౌకలు ఇక్కడే దిగి పరిశోధన చేసి వెళ్లి పోయేవి. ఇక్కడి నుంచి సుమారు రెండు వేల కిలోమీటర్ల దూరంలో ఉన్నది అమృతా కాలనీ. ఇది చంద్రుడి దక్షిణ ధ్రువం దగ్గరగా షాకిల్టన్ క్రేటర్ సమీపంలోవుంది. లాటిట్యూడ్ 89.67.S 129.78E. క్రేటర్ అంటే ఒక పెద్ద గొయ్యి అనుకోవచ్చు. దీని అంచు సూర్యకాంతితో ధగధగా మెరిసిపోతూ ఉంటుంది. క్రేటర్ లోపల చీకటిగా ఉంటుంది. చంద్రుని దక్షిణ ధ్రువప్రాంతంలో ఈ షాకిల్టన్ క్రేటర్ దగ్గర సంవత్సరం పొడుగునా సూర్యకాంతి పడుతూ ఉంటుంది కూడా. అందువల్ల ఇక్కడ సౌరశక్తితో విద్యుత్ శక్తిని నిరంతరంగా చేసుకోవచ్చు. చంద్ర మధ్యభాగంలో అయితే 15 రోజులు పగలు 15 రోజులు రాత్రి. అక్కడ అలా కుదరదు. ఇదికాక దక్షిణ ప్రాంతంలో క్రేటర్ల అడుగున గల మంచును కరిగించి ఆక్సిజన్ తయారు చేసుకోవచ్చు. కాలనీకి నీటి సరఫరా చేసుకోవచ్చు. ఈ కారణాల వల్లే ఇక్కడ భారతదేశపు అమృతా కాలనీ ఏర్పడింది. కాలనీలో కొన్ని నివాసాలు చంద్రుని నేలపైన కొన్ని నేల కింద నిర్మితమయ్యాయి. "సోలార్ కోర్"అని పిలిచే సూర్యశక్తి నుంచి విద్యుత్‌శక్తి తయారయ్యే సౌరశక్తి కేంద్రాన్ని, దానిలోని ప్యానల్స్‌ని మేజర్ ఆదిత్య పరిశీలిస్తున్నాడు.

"మళ్లీ ఎనర్జీ లెవల్స్ బాగా తగ్గాయి. కనీసం 25 శాతం శక్తిని ఎవరో తీసుకుంటున్నారు." బిగ్గరగా అన్నాడు ఆదిత్య. సోలార్ ఆరే 7, (Solar Array7) నుంచి ఎవరో ఈ శక్తిని దొంగతనం చేస్తున్నారేమో!

"ఎస్ మాస్టర్! ఇది మొదటిసారి కాదు. నాలుగోసారి.ఇలా అయితే అమృతా కాలనీలో మనకి ఒక సంవత్సరంలో పూర్తిగా ఎనర్జీ తగ్గిపోతుంది, పనులు జరగవు" యాంత్రిక స్వరంతో అంది లూనా.

ఇది స్త్రీ ఆకారంలోని కృత్రిమ మేధ.అన్ని లెక్కలనూ పరిశీలిస్తూ అన్ని మానిటర్లు పరిశీలించి చూస్తూ ఉంటుంది.సలహాలు ఇస్తుంది. ప్రణాళికలు రచిస్తుంది. కాలనీ వాసులందరినీ గుర్తు పట్టగలదు. కంట్రోల్ రూమ్ షాకిల్టన్ క్రేటర్‌కి దగ్గరగా సుమారు ఏభై కిలోమీటర్ల లోపు ఉంది.బరువుగా ఉన్న లోహపు తలుపుని పాస్ వర్డ్ ఉన్న కంప్యూటర్ కార్డుతో తెరిచి తీసుకుని లోపలికి వచ్చింది కెప్టెన్ రోహిణి.

వస్తూనే "ఆదుర్దాగా ఉంది. టెక్నీషియన్ మీరా కనబడటం లేదు. నలభై ఎనిమిది చంద్ర స్టాండర్డ్ టైం గంటల నుంచి ఆమె జాడ లేదు. మన భారత్

చంద్రుడిపై నీడలు

డాక్టర్ చిత్తర్వు మధు

హీలియం మైనింగ్ ప్లాంట్ వైపు వెళ్లినట్లు మాత్రం లాగ్‌బుక్‌లో ఉంది. ఆమె ఎక్కడ ఉందో ఎలా కనిపెట్టాలో! ఏమైందో!" గబగబా మాట్లాడింది.

"నేను మానవ శరీర ఉష్ణోగ్రత సంకేతాలు ఎక్కడెక్కడ ఉన్నాయో అన్ని క్రేటర్‌లలో వెదుకుతాను."

ల్యూనా అంది.

అన్ని జీవరాశులకు శరీరం నుంచి వేడి ఎర్రని బింబాలుగా థర్మల్ సిగ్నల్స్ ఉత్పత్తి అవుతూ ఉంటాయి. వాటిని కనిపెట్టడానికీ, వాటి గురించి తెలుసుకోవడానికీ చంద్రుడి దట్టమైన క్రేటర్ నీడల్లో థర్మల్ సిగ్నల్ కనిపెట్టడం చాలా అవసరం. దీనినే 'బయోలూమినిసెన్స్' అంటారు. మేజర్ ఆదిత్య, కెప్టెన్ రోహిణి ,కృత్రిమ మేధ ల్యూనా...మీరా జాడ కోసం, శరీర ఉష్ణోగ్రత తరంగాల జాడల కోసం మానిటం లలో పరిశీలించసాగారు.

* * *

2075వ సంవత్సరం. సాధారణ శకం.

చంద్రుడి మీద మానవ ఆవాసాలు ఏర్పడటమే కాదు,విపరీతంగా అభివృద్ధి కూడా చెందాయి.ఈ అభివృద్ధి కి కారణం వ్యాపార ప్రయోజనాలు కావచ్చు. కొన్ని నివాసాలు చంద్రుడి ప్రశాంత సముద్రం మధ్యనా, కొన్ని నివాసాలు చంద్రుడి దక్షిణ ధ్రువం దగ్గరా ఏర్పడ్డాయి. 2030- 35 ప్రాంతాల్లో అమెరికా ప్రభుత్వపు నాసా, 'ఆర్టెమిస్' అనే కార్యక్రమంలో చంద్రుడి మీద కాలనీలు ఏర్పరిచింది. ప్రైవేట్ కంపెనీలైన స్పేస్‌ఎక్స్ లాంటివి కూడా చంద్రుడి మీద నివాస కాలనీలు బాగా అభివృద్ధి చేశారు. దీనికి కారణం భూమి మీద ఖనిజాల నుంచి వచ్చిన ఇంధనాలు (fossil fuels)వాటివల్ల వచ్చే శక్తి తగ్గిపోతుండటం, వాతావరణ కాలుష్యంతో భూమి పరిస్థితులు దారుణంగా మారిపోవడం కూడా. చంద్రుడిపై విరివిగా కాలనీలు ఏర్పడడానికి మరో కారణం, సౌరశక్తి వినియోగం ఎలా చేసుకోవాలో అనే సాంకేతికతలో విప్లవాత్మకమైన అభివృద్ధి జరగటం ఒకటి అని చెప్పవచ్చు. షాకిల్టన్ క్రేటర్ గల దక్షిణ ధ్రువం దగ్గర సూర్యుడి కాంతి ఎప్పుడూ ఆగకుండా పడుతూ ఉంటుంది. చంద్రుడి మధ్య ప్రాంతాల్లో అయితే 15 రోజులు పగలు, 15రోజులు చీకటి పెరిగిన రాత్రి. అందువల్ల కొంత ఇబ్బంది ఉంది.ధ్రువ ప్రాంతంలో అయితే నిరంతరంగా ప్రసరించే సూర్య కిరణాల నుండి విద్యుచ్ఛక్తి తయారు చేసుకుని కాలనీలలో అవసరాలకు ఉపయోగించు కోవచ్చు. అందువల్లనే ఈ క్రేటర్ దగ్గర కాలనీలు ఎక్కువగా ఏర్పరచుకున్నారు. సూర్యకాంతి నుంచి శక్తిని తయారు చేసుకొనే ఒక 'బేసిక్ యూనిట్' ని 'ఫొటోవోల్టాయిక్' సెల్ అంటారు. ఇలాంటి సెల్స్ ఎన్నో కలిస్తే ఒక సౌర ఫలకం, "సోలార్ ప్యానెల్" ఏర్పడుతుంది. ఎన్నో ఇలాంటి సోలార్ ప్యానెళ్లు కలిపి "సోలార్ ఆరే (Array)'అంటే సౌర విద్యుత్ ఉత్పత్తి సముదాయాలు తయారు చేసే టెక్నాలజీ అభివృద్ధి అయింది. ఇలాంటి ఎన్నో సౌరశక్తి సముదాయాలు కలిసి ఒక "సోలార్ కోర్"అనే మహా సౌర విద్యుత్ కేంద్రం తయారు చేసినవాడు భారత శాస్త్రజ్ఞుడు ఆదిత్య.

ఇదివరకు ఇతర దేశాలు ఇక్కడ కాలనీలు తయారుచేసుకున్నా అభివృద్ధి చెందిన దేశాలు అమెరికా, చైనా, రష్యాతో పాటు భారతదేశం కూడా ఇక్కడ స్వంతంగా అమృతాకాలనీ ఏర్పాటు చేసుకోడానికి ముఖ్య కారణం ఆదిత్య రూపొందించిన ఈ టెక్నాలజీనే. 2030-50 సంవత్సరాల మధ్యలో అమృతాకాలనీలో సోలార్ కోర్ ఏర్పరిచాడు. దీని వల్ల చంద్రుడి మీద పడే సూర్యకిరణాల నుంచి సంవత్సరం పొడుగునా నిరంతరంగా విద్యుత్ వస్తూనే ఉంటుంది. ప్రపంచ దేశాల మధ్య అంగీకారం, పొందిన 'లూనార్ ఎకార్డ్' అనే ఒప్పందం కింద అన్ని దేశాలతో పాటు భారతదేశం కూడా అమృతాకాలనీని ఏర్పరచుకొంది. ఈ ఒప్పందం ప్రకారం చంద్రగ్రహంమీద ఏ ప్రాంతంలో ఎవరు ముందు అడుగు పెడితే ఆ ప్రాంతం వారి అధీనంలోకి వస్తుంది. అమృతాకాలనీని ఆ ఒప్పందం కిందనే ఏర్పరచుకున్నారు.

ఈ కాలనీకి ఈ మధ్యనే కెప్టెన్ రోహిణి కూడా వచ్చింది. జీవశాస్త్ర నిపుణురాలు. ఈమె చంద్రుడి మట్టిలో జీవ రాశులున్నాయేమోననే అంశంపై అధ్యయనం చేస్తోంది. ఇంతకీ చంద్రుని మీద ఈ కాలనీల వల్ల ఉపయోగాలేమిటి? ముఖ్యమైన ఉపయోగం...హీలియం-3 అనే మూలక వాయువుని చంద్రుని నేలలోని గనుల్లో నుంచి తవ్వి తీయటం. చంద్రుడి మట్టిని 'రిగోలిథ్' అంటారు. హీలియం-3 మూలకం నుంచి శుభ్రం చేసి దానిని ఘన పదార్థ స్థితిలో, వెండి తాపడం పూసిన "సీల్ వేసిన స్టీల్ కంటైనర్లు భూమికి రెండు నెలలకొకసారి అంతరిక్ష సామాన్ల నౌకలలో ఎగుమతి చేస్తారు. ఈ సరకుల నౌకలు ప్రశాంత సముద్రంలోని లాంచ్ ప్యాడ్ల నుంచి బయలుదేరి రెండు రోజులలో భూమికి చేరుకుంటూ ఉంటాయి. హీలియం-3 ఎంతో ఖరీదైనది. ఇదీ, డ్యుటీరియం అనే మరో మూలకం కలిస్తే ఫ్యూజన్ టెక్నాలజీ వల్ల ఎంతో శక్తి వెలువడుతుంది. ఈ శక్తిని భూమిలో అనేక పరిశ్రమలకు ఫాసిల్ ఫ్యూయల్ అంటే శిలజ ఇంధనాలైన పెట్రోలియం, సహజవాయువు, విద్యుత్ శక్తి బదులు వాడుకోవచ్చు. ఇది ఎంతో ఖరీదైన

మూలకం. చంద్రునిపైన కొన్నివేల టన్నుల రెగోలిత్ ఉంది. "ఏ దేశం ముందు చంద్రుడి మీద కాలు పెడితే ఆ ప్రాంతం వారిది కాబట్టి వారు దాన్ని హీలియం-3 తవ్వకాలకి, ఇతరత్రా అంతరిక్ష పరిశోధనా ప్రయోజనాలకోసం కూడా ఉపయోగించుకోవచ్చు." అనే చంద్రగ్రహ అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం భారతదేశం తనకు చెందిన ఈ ప్రాంతంలో అమృతా కాలనీని నిర్మించుకుంది.

ఇంతకీ మేజర్ ఆదిత్య 2060 నుంచి సోలార్ కోర్ కేంద్రాన్ని పర్యవేక్షించే శాస్త్రజ్ఞుడిగా పని చేస్తున్నాడు. ఈ సౌరశక్తిని, గనులు తవ్వే యంత్రాలు, (అంటే lunar excavators), చంద్రుడి ఉపరితలం మీద ప్రయాణించే రోవర్ వాహనాలు, సరుకుని అంతరిక్ష నౌకలలోకి చేర్చే పెద్ద పెద్ద వాహనాలు, గతుకులు నిండిన చంద్ర ఉపరితలం మీద దొర్లుకుంటూ వెళ్లే పెద్ద పెద్ద ట్రక్కులూ, వాటిని నడిపే రోబోట్ డ్రైవర్లను పని చేయించటానికి వాడుకుంటారు. పెద్ద క్రేన్లు స్పేస్‌షిప్‌లలో సరుకులు లోడ్ చేయడానికి కూడా వాడుతారు. ఈ సౌరశక్తి

విశాలమైన చంద్రుడి ఎడారిలాంటి ఏకాంతం. కాలనీల బయట గోతులు, రాళ్లు, కొండలు నిండి ఉంటాయి. చంద్రుడిపై నీడలలో గతుకులలో సాగిపోయే ట్రక్కులను చూస్తూ ఆకాశంలో ఉదయిస్తున్న మాతృగ్రహం భూమి ఉదయాస్తమయాల్ని, నక్షత్రాల్ని, చూస్తూ రోజులు నెలలు గడిచిపోవాలి. మళ్లీ డ్యూటీ ముగించి భూమి నుంచి మరొక జట్టు వచ్చేదాకా అంకిత భావంతో కర్తవ్యం నిర్వహిస్తారు. దీనిని మానవజాతికీ భారతదేశపు శక్తి అవసరాలకీ చేయవలసిన కృషిగా భావిస్తుంటారు.

నంతా ఉత్పత్తి చేసేది సోలార్ కోర్. ఇదే షాకిల్టన్ క్రేటర్ దగ్గర ఉంది. షాకిల్టన్ క్రేటర్ అని పిలిచే ఈ చంద్రుడి పెద్ద కందకం లాంటి గోతిలో ఎల్లప్పుడు సూర్యకాంతి పడుతూ ఉంటుంది. ధ్రువ ప్రాంతం గనుక ఇక్కడ మంచు గడ్డలు కూడా కనుగొన్నారు. ఈ ప్రాంతాల్లోని హిమాన్ని కరిగించి నీరు కూడా ఉత్పత్తి చేసి పైపుల ద్వారా సరఫరా చేస్తున్నారు. నీటి (H2O) నుంచి ఆక్సిజన్ కూడా ఉత్పత్తి చేసి వాడుకోవచ్చు.

ఈ కాలనీ చంద్రుడి నేల అడుగున 3-డీ ప్రింటింగ్ ద్వారా నిర్మించారు. ఇక్కడ అనుక్షణం ఉండే ఉల్కాపాతం, రాళ్ల వర్షం, రేడియో ధార్మికకి రణాలూ, దుమ్ము తుపానులను తట్టుకోవడానికి చంద్రుడి నేల అడుగున కాలనీలు, నివాసాలు నిర్మించడమే మార్గం. చాలా తక్కువగా కొన్ని కాలనీలు మాత్రమే ఉపరితలంలో డోమ్స్ కింద కూడా నిర్మించారు. ఈ డోమ్ లోపల భూమిలో వలెనే ఆక్సిజన్ సరఫరా భూ వాతావరణాన్ని పోలిన ఉదయం, సాయంత్రం, రాత్రి కాంతులను సూచించే కృత్రిమ కాంతి ఉంటాయి.

ఐనా అమృతాకాలనీలో జీవితం అంత తేలిక కాదు. చాలా ధైర్యం, సాహసం, క్రమశిక్షణతో పాటు మనోనిబ్బరం కావాలి. అమృతాకాలనీలో భూగర్భ కాలనీ లలో సుమారు వందమంది దాకా వివిధ రకాల శాస్త్రజ్ఞులు, అంతరిక్ష యాత్రికులు, ఇతర రక్షణ, పారిశుద్ధ్య పనులు చేసే వారు ఉన్నారు. ముఖ్య పరిశోధనా బృందానికి, చంద్రుని దక్షిణ ధ్రువం ప్రాంతంలో ఉన్న షాకిల్టన్ క్రేటర్ దగ్గర చంద్రుడి రెగోలిత్‌లో నిర్మించిన మోడ్యులర్ గృహాల్లో నివాసం. ఒకవైపు పరిశోధనకు, మరోవైపు అనుకోకుండా వచ్చే ఉపద్రవాలకీ, కఠినమైన వాతావరణంలో బతకడానికి మధ్య జరిగే సంఘర్షణే ఇక్కడ ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎప్పుడూ వచ్చే ఉల్కాపాతం, రేడియేషన్ ప్రభావం తగలకుండా గట్టి గోడలు నిర్మించారు. తలుపులకి ఎయిర్ లాకులు ఉంటాయి. లోపల నిద్రించేవారు స్లీపింగ్ బ్యాగులలో నిద్రపోవాలి. గాలీ, నీరూ 99% పరిశుభ్రంగా ధ్రువ ప్రాంతాల్లో మంచు నుంచి తయారై, పంపిణీ అవుతాయి. 'హైడ్రోపోనిక్' అంటే నీటి జల్లులతో పెంచే వ్యవసాయ క్షేత్రాల్లో నుంచి ఎల్ఈడీ లైట్ల వెలుగులో పండించిన ఆల్గే పుట్టగొడుగులు, ఆకుపచ్చని కూరలు ఆహారంగా వాడుకోవచ్చు. ఇదికాక భూమి నుంచి తీసుకొచ్చిన ప్రొటీన్ బార్‌లు, ఇతర నిల్వ చేసిన ఆహార పదార్థాలను కూడా వాడుకుంటారు. వారి నిత్యజీవితం హీలియం-3 మూలకాన్ని గనుల్లోంచి తవ్వటం చుట్టూ తిరుగుతుంది. ఉదయం 6:00 గంటలు చంద్రుడి టైమ్‌కి మేలుకొని అల్పాహారం, తదితర కార్యక్రమాలు ముగించి 'ఎక్సోసూట్లు' వేసుకొని కంట్రోల్ రూములకి వెళ్తారు. టెక్నీషియన్స్ అక్కడ నుంచి మానిటర్లలో కృత్రిమ మేధతో పనిచేసే ఎక్స్‌కవేటర్ అంటే మట్టి తవ్వే యంత్రాలపై రోబోట్‌లతో పర్యవేక్షిస్తారు. కాలనీవాసులు ఎక్కువగా బయట ఉపరితలానికి వెళ్లరు. ఎందుకంటే ఇక్కడ ఉష్ణోగ్రత పగలు 127 డిగ్రీల నుంచి నీడలో -173 డిగ్రీల వరకు ఉంటుంది. అవసరమైతే ప్రత్యేకమైన సూట్‌ను ధరించి వెళ్లాలి. డ్రోనును బాగు చేయడానికి హీలియం శుద్ధి కర్మాగారాలకి పరిశీలనకు మరమ్మతులకి వెళ్లాలి. రోబోట్ డ్రైవర్స్ హీలియం క్యాన్లు నింపుకుని చంద్రుడి మీద ఉన్న అంతరిక్ష వేదిక అంటే ప్రశాంత సముద్రం మధ్య ప్రాంతానికి సుమారు 2000 కిలోమీటర్ల వరకు తీసుకుపోతూ ఉంటారు. అక్కడి నుంచి నెలకొకసారి కార్గో నౌకలు భూమికి లోడ్ తీసుకుని వెళ్తుంటాయి.

సాంఘిక జీవితం బాగానే ఉంటుంది. కానీ తక్కువమందే ఉండటం వల్ల అందరికీ ఒకరి గురించి ఒకరికి తెలుస్తుంది. కాలనీ మధ్యభాగంలో గ్లాస్ డోమ్ కింద చంద్రుడి నేల మీది దృశ్యాలు కనిపిస్తుండగా, మాట్లాడుకుంటూ భోజనాలు చేస్తూ ఉంటారు. ఒకరి అనుభవాలు ఒకరికి కాఫీ తాగుతూ చెప్పుకుంటూ ఉంటారు.

ఎప్పుడైనా వినోదానికి వీఆర్ కళ్లజోడుతో భూమిలోని బీచ్‌ల లాగా, అడవులు, కొండలు లాగా సృష్టించిన దృశ్యాలు చూస్తూ తిరుగుతూ, లేదా ఏమైనా సినిమాలు చూస్తూ, మంచి సంగీతం వింటూ గడుపుతారు. భూమితో సమాచారం 2.5 సెకన్లు ఆలస్యంగా ప్రయాణం అవుతుంది. మానసిక ఆరోగ్యం క్షీణించకుండా కృత్రిమ మేధ కౌన్సెలింగ్ చేస్తూ ఉంటుంది. ఇక్కడ తక్కువ గ్రావిటీ ఉండటం వల్ల ఎముకలు అరిగిపోకుండా తక్కువ భూమ్యాకర్షణ శక్తి ఉండే వ్యాయామశాలలు, అయస్కాంత పాదరక్షలు ఇతర వ్యాయామ సాధనాలు ఉంటాయి.

ఇది ఒక రకమైన విలక్షణమైన జీవితం. ఇక్కడ ఎక్కువ కాలం నివసించే వారికి మనోవ్యాధి రావడానికి చాలా అవకాశం ఉంది. ఎక్కడికీ పారిపోవడానికి వీలు లేదు. విశాలమైన చంద్రుడి ఎడారిలాంటి ఏకాంతం. కాలనీల బయట గోతులు, రాళ్లు,కొండలు నిండి ఉంటాయి. చంద్రుడిపై నీడలలో గతుకులలో సాగిపోయే ట్రక్కులను చూస్తూ ఆకాశంలో ఉదయిస్తున్న మాతృగ్రహం భూమి ఉదయాస్తమయాల్ని, నక్షత్రాల్ని, చూస్తూ రోజులు నెలలు గడిచిపోవాలి. మళ్లీ డ్యూటీ ముగించి భూమి నుంచి మరొక జట్టు వచ్చేదాకా అంకిత భావంతో కర్తవ్యం నిర్వహిస్తారు. దీనిని మానవజాతికీ భారతదేశపు శక్తి అవసరాలకీ చేయవలసిన కృషిగా భావిస్తుంటారు.

"సోలార్ 'ఆరే -7' లో శక్తి క్షీణించి పోతోంది. ఎక్కడో పవర్ లీక్ అయి పోతోంది. ఎంత చెక్ చేసినా తప్పు ఎక్కడో దొరకటం లేదు. సాధారణ పర్యవేక్షణ కోసం ఛాయా క్రేటర్‌కి వెళ్లిన టెక్నిషియన్ మీరా కనబడటం లేదు!" రోహిణి అంది ఆదిత్యతో.

"బయోలుమినిసెన్స్ అంటే జీవరాశుల నుంచి వచ్చే ఒక వెలుగుని ఇన్ఫ్రారెడ్ కిరణాల ద్వారా కనిపెట్టి వెదకవచ్చు" అంది ఏఐ లూనా.

మొత్తం 12, వున్నసోలార్ ఆరేలు (సౌరశక్తి సముదాయాలన్నీ) వెతికింది లూనా.

"నాకేదో అనుమానంగా ఉన్నది.కొన్ని రోజుల క్రితం "సోలార్ ఆరే 5"లో అక్కడక్కడా జీవరాశి ఉష్ణోగ్రత తరంగాలు కనిపించాయి మానిటర్లలో.

అది ఏదో రెగోలిథ్ (చంద్రుని మట్టి)లో ఉన్న క్రిస్టల్స్ ఏమో అనుకున్నాము. మీరా లేనప్పుడు కూడా అక్కడ ఏవో జీవరాశులు తిరుగుతున్నాయి అనిపిస్తోంది'" అంది రోహిణి.

"మరి మీరా?"

మానిటర్స్ అన్నీ వెతికారు. ఛాయా క్రేటర్ దగ్గర నిర్జీవంగా దాని ముఖద్వారం దగ్గర మీరా తల మీది హెల్మెట్ పడిపోయి సూట్లోని శరీరం నేలమీద పడి ఉంది. చుట్టూ బయోలుమినిసెన్స్ లేదు. కృత్రిమమేధ లూనా తెల్లని వెలుగులో మెరిసినా దాని కళ్లలో నీళ్లు విచారభావం కొద్దిగా కనిపించాయి, అనిపించింది. ఎంత యంత్రమైనా దానికి ఎమోషన్స్ ఉన్నాయేమో చెప్పడం కష్టం.

"మీరాని ఎవరో చంపేసారు! ఏదో జీవరాశి సిగ్నల్స్ లోపల సొరంగాలలో ఉన్నాయి. ఇది ఇక్కడే ఎవరైనా మన కాలనీ వాళ్లు చేసి ఉండవచ్చు. లేదా వేరే దేశపు చంద్రకాలనీల వారు ఎవరైనా చేసి ఉండవచ్చు. ఏదైనా శక్తిని దొంగిలించడం మాత్రమే వారి ధ్యేయంగా కనిపిస్తోంది.

రోహిణిలోని జీవశాస్త్ర (బయాలజిస్ట్) జిజ్ఞాస ఒక్కసారి తిరిగి మొదలైంది. ఇలాంటి సిగ్నల్స్ కొన్ని రోజులక్రితం "ఆరే ఫైవ్"లో కనిపించినప్పుడు చంద్రుని రెగోలిత్లోని మెరిసే వస్తువులు ఏమో లోహాలేమో అనుకున్నాను కానీ కాలనీవాసులు అందరూ ఆ సమయానికి లోపలే ఉన్నారు. ఇది నిశ్చయంగా మనకి తెలియని వేరే కాలనీ వాళ్లు కానీ..." తటపటాయించింది.

"లేదా, ఇతర గ్రహం నుంచి వచ్చిన దొంగ కానీ...!" గంభీరంగా అందుకున్నాడు ఆదిత్య.

"ఇది చూడాల్సిందే. ఛాయా క్రేటర్‌కి వెళదాం!" రోహిణీ అప్రయత్నంగా నడుము మీద బిగించిన లేజర్ గన్నును తడుముకుంది. ఛాయా క్రేటర్ ఆరే-7 దగ్గర ఉన్న ఒక లోతైన చీకటి నిండిన క్రేటర్. అక్కడి నుంచే బయోలుమినిసెన్స్ సిగ్నల్స్ వస్తున్నాయి. ఇది చాలా ప్రమాదకరమైన ప్రాంతం. 2062లో ఒక ప్రమాదంలో ఇలానే సోలార్ కోర్ అనే సౌరశక్తి కేంద్రంలో అగ్నిప్రమాదం జరగడం,కొందరు చనిపోవడం గుర్తు వచ్చింది ఆదిత్యకి. అతని గుండె ఆ జ్ఞాపకాలతో వేగంగా కొట్టుకుంది. పెదవులు వణికాయి.

"మనం ముగ్గురం ఛాయా క్రేటర్‌కి వెళ్లాల్సిందే" రోహిణి అంది. ధైర్యంగా ఉన్నట్లు కనిపించిన ఆమె గొంతు వణికింది. కుజగ్రహంలో ఒకసారి తన అన్న కుటుంబం గుర్తు తెలియని గ్రహాంతరవాసుల దాడిలో చనిపోవడం ఆమె ఇంకా మర్చిపోలేదు.

"నేనూ వస్తాను మాస్టర్!" అంది ల్యూనా.

రోవర్ దుమ్ము రేపుకుంటూ ఛాయా క్రేటర్ వైపు దూసుకుని పోయింది.

* * *

మానిటర్స్ అన్నీవెతికారు. ఛాయా క్రేటర్ దగ్గర నిర్జీవంగా దాని ముఖద్వారం దగ్గర పడున్న మీరా తల మీది హెల్మెట్ పడిపోయి సూట్లోని శరీరం నేలమీద పడి ఉంది. చుట్టూ బయోలుమినిసెన్స్ లేదు. కృత్రిమమేధ లూనా తెల్లని వెలుగులో మెరిసినా దాని కళ్లలో నీళ్లు విచారభావం కొద్దిగా కనిపించాయి, అనిపించింది. ఎంత యంత్ర మైనా దానికి ఎమోషన్స్ ఉన్నాయేమో చెప్పడం కష్టం.

ఎప్పుడూ చీకటిగా ఉండే ఛాయా క్రేటర్! క్రేటర్ అంచులో కాంతి, లోపల సొరంగాల్లో చీకటి. అందు వలనే దీనికా పేరు వచ్చింది. (Shadow Crater అంటారు.) దీని ముఖద్వారం నుంచి లోపలికి మెలికలు తిరిగి ఉన్న సొరంగం లాంటి మార్గంలో గ్రావిటీ సూట్లు ఆక్సిజన్ సిలిండర్ కనెక్ట్ అయి ఉన్న మాస్కులు ధరించి నడుస్తున్నారు రోహిణి, ఆదిత్య. ఆ వెనుక కృత్రిమ మేధతో ల్యూనా ఏఐ రోబోట్. ఈ క్రేటర్ లోనే ఉపరితలంలో సోలార్ ప్యానల్లు గ్రహించిన సౌరశక్తి ఈ క్రేటర్ లోపలి వివిధ రకాల జనరేటర్లలో నిక్షిప్తమై ఉంటుంది.

"హా..." అని అరిచింది రోహిణి. ఆమె కాలికి ఏదో తగిలింది. ముగ్గురూ టార్చ్‌లైట్లు వెలిగించి ఫోకస్ చేసి చూశారు.

చలనం లేకుండా పడి ఉన్న మీరా!

"అయ్యో మీరా ఎవరో తనని చంపేశారు."

దూరాన ఏదో అదృశ్య వ్యక్తి పరిగెత్తుకుని వెళ్లిపోతున్న పాదాల చప్పుడు. ఆదిత్య, రోహిణి బయోలుమినిసెన్స్ పరిశోధించే పరికరాలతో క్రేటర్ లోపలికి పరిగెత్తారు. ఏదో తెలియని జీవరాశి?

మరొక గ్రహం నుంచి వచ్చిన జీవో, జంతువో మీరాని చంపేసి పారిపోతూందా? ముగ్గురూ ఆ ఆకారాన్ని వెంబడించి కొద్దిసేపటికి తమ దగ్గర ఉన్న లేజర్ గన్స్‌తో దానిపై ఎర్రటి బుల్లెట్ల వర్షం కురిపించారు. ఎర్రటి దారాల మధ్య చిక్కుకున్న తెల్లటి పెద్ద కీటకంలా ఉన్న ఆ జీవి బందీ అయిపోయి కీచుకీచుమని ఏలియన్ భాషలో ధ్వనులు చేయసాగింది. ఆశ్చర్యంగా దాని ముఖం మీరా ముఖంలానే ఉంది. దాని చేతిలో ఒక పొడుగాటి ట్యూబ్ లాంటి పరికరాన్ని "ఎనర్జీ ప్యానల్స్"కి కనెక్ట్ చేసి వంగి నిలబడి ఉంది.

"నన్ను ఏమీ చేయొద్దు. నేను మీ మనిషిని చంప లేదు. ఆమె ముఖం తాత్కాలికంగా పెట్టుకున్నాను. అంతే! ఆమె బతికే ఉంది. మీరు ఎయిర్ అంబులెన్స్ తెప్పించి ఆక్సిజన్ ఇస్తే బతుకుతుంది." ఈసారి మానవులకి అర్థమయ్యే ఇంగ్లిష్‌లో మాట్లాడింది ఆ జీవి.

"నువ్వు ఎవరు? ఏం చేస్తున్నావ్ ఇక్కడ?"అని అరిచింది గట్టిగా రోహిణి. "మా సోలార్ ఎనర్జీని దొంగిలిస్తున్నావా? ఇందువల్లనే మాకు ఎనర్జీ రిజర్వులు తగ్గిపోతున్నాయి. ఎవరు నువ్వు? ఎక్కడి నుంచి వచ్చావు?"

ఆమె అలా అడుగుతుండగానే ఏ.ఐ లూనా "కాలనీ కంట్రోల్ సెంటర్"కి సందేశం పంపింది. "త్వరగా ఎయిర్ అంబులెన్స్‌లో ఆక్సిజన్, ఎడ్రినలిన్, హైడ్రోకార్టిసోన్ లాంటి ఎమర్జెన్సీ మందులతో డాక్టర్లని పంపండి! మీరా పరిస్థితి సీరియస్‌గా ఉంది."

లేజర్ బంధాల మధ్య చిక్కిన ఆ జీవి హీన స్వరంతో అంది. ఆ గ్రహాంతర జీవి టెక్నాలజీకి ఏ భాష అయినా మాట్లాడే నేర్పు..కష్టమైన విషయం కాదు అని తెలుస్తూనే ఉంది.

"నేను... నా పేరు ధ్రువ. సుదూర కెప్లర్ సిస్టమ్‌లోని క్షైరా అనే గ్రహం మాది. మాకు శక్తినిచ్చే నక్షత్రం కెప్లర్ బి ఆరిపోతోంది. మాకు ఆ నక్షత్ర శక్తి రావడం లేదు. మా గ్రహం అంతా క్రమక్రమంగా చనిపోతోంది. అందుకని ఈ సోలార్ టెక్నాలజీని పరిశీలించి, మా గ్రహంలోని ప్రజలను,పట్టణాలనీ పునరుజ్జీవనం చెయ్యడానికి కుదురుతుందేమో అని మీ ఎనర్జీని తీసుకు వెళుతున్నాను. నాలా మరి కొందరు మా గ్రహవాసులు ఇతర గ్రహాల్లో ప్రత్యామ్నాయ శక్తికోసం, ఉన్న నివాసాలు వెతుకుతున్నారు."

ఆ మాటలు వింటే భారతీయ పురాణాల్లోని ధ్రువ నక్షత్రం గుర్తుకొచ్చింది రోహిణికి. "అబద్దం! నువ్వు ఇక్కడే ఏదో ఇతర దేశపు చంద్రుడి మీది కాలనీ వాసివి!"

ధ్రువ అనే గ్రహాంతర జీవి తన తెల్లని అస్థిపంజరంలోని ఎముకలాంటి చేతులతో అక్కడి శూన్యతలో వర్తులాకారంగా ఊపింది. ఒక హాలో గ్రాములో క్షైరా గ్రహపు దృశ్యాలు కనపడుతున్నాయి. ఆక్సిజన్ మాస్క్ పెట్టారు. ధ్రువ అనే ఆ గ్రహాంతర జీవి ముఖం మళ్లీ వింతైన అస్థిపంజరంలోని కపాలంలా తయారైంది. దాని తలపై రెండు ఏంటెనాలు ఉన్నాయి. తెల్లటి ముఖంలో కనుబొమ్మలు లేని కళ్లు ఎర్రగా మెరుస్తున్నాయి.తెల్లటి అస్థిపంజరం లాంటి దాని శరీరం అంతా ఇప్పుడు దొంగిలించిన శక్తితో ఎర్రటి నీలవుచారల రక్తనాళాలతో మెరుస్తోంది. సెక్యూరిటీ టీమ్ కూడా వచ్చారు.ఈ "ఏలియన్"ని బంధించండి. ఎనర్జీ లీక్ కారణం తెలిసింది. ఈ గ్రహాంతర జీవిపైన మన లాబ్‌లో పరిశోధిద్దామని రోహిణి అన్నది.

* * *

అమృతాకాలనీలో సోలార్ వేట్రిక్స్ లేబొరేటరీలో...

శాస్త్రజ్ఞుడు ఆదిత్య, జీవ విజ్ఞాన పరిశోధకురాలు రోహిణి ఎన్నో చంద్రుని గంటల సమయం బాటు గ్రహాంతర జీవి "ధ్రువ" మీద పరిశోధనలు జరిపారు. దాని శరీరం అంత మెరిసే క్రిస్టల్స్(స్ఫటికాలు) తో నిండి ఉంది. అవి గ్రహాంతర స్ఫటికాలు. భూమి

"మా గ్రహం చనిపోతోంది. మా గ్రహంలో చివరి నగరమే మిగిలి ఉంది. అందుకని కొత్త శక్తి కోసం వెతుక్కుంటూ వచ్చాను. నేను దొంగను కాను. శరణార్థి అనుకోండి. మీ టెక్నాలజీ మాకిస్తే మా క్రిస్టల్ టెక్నాలజీ మీకు ఇస్తాము. ఇద్దరం కలిసి మన గ్రహాలని అభివృద్ధి చేసుకోవచ్చు" అని ప్రార్థిస్తోంది ధ్రువ. అది తన చేయి ఊపి క్షైరా గ్రహంలో మిగిలిన ఆరిపోతున్న నగరం, ఆరిపోతున్న బింబం లాంటి వారి ఎర్రరంగులోని కెప్లర్ 321 నక్షత్ర దృశ్యాలు చూపించింది.

శిథిలమైన భవనాలు, బలహీనంగా కదులుతున్న అస్థిపంజరాల లాంటి ప్రాణులు. నగరాల దీపాలు చాలా మసకగా వెలుగుతూ కనిపించాయి. చెట్లు మాడిపోయి నిశ్చలంగా ఉన్నాయి. గ్రహాంతర జంతువుల కళేబరాలు, బలహీనంగా నడుస్తున్న ప్రాణులూ, శిథిలమైన భవనాలు, ఎండిన పంట పొలాలు, నదులు ఆ గ్రహం చనిపోతున్న నిజాన్ని కళ్ల ముందు చూపించాయి. "ఇది మా గ్రహం.అది మా నక్షత్రం కెప్లర్ -321 ఆరిపోతుండటం వల్ల క్రమంగా శక్తి లేక అంధకారంలో మునిగి పోతోంది. మీ శక్తీ, మీ సాంకేతికతా మాకు కావాలి."

"నువ్వు మా మీరాని గాయపరిచావు. చంపావు. నిన్ను బంధిస్తున్నాం!"

"లేదు. మీ కెమెరాలలో కనపడకుండా ఆమె ముఖాన్ని కొంచెం సేపు పెట్టుకున్నాను. ఆకారం ఇతర జీవుల నుంచి తీసుకుని "షేప్ షిఫ్టింగ్" టెక్నాలజీ మా గ్రహంలో సాధారణంగా ఉండే శక్తి. ఛాయా క్రేటర్‌లోకి మందులతో డాక్టర్, నర్సు పరిగెత్తుకుంటూ వచ్చారు. మీరాకి ఇంజెక్షన్లు ఇచ్చి లోనూ చంద్ర గ్రహంలోనూ మానవాళికి ఎక్కడా పరిచయం లేనివి. భూమి మానవులకి లేని అద్భుత శక్తులు ఆ స్ఫటికాలకి ఉన్నాయి. "భూమిలో సూపర్ మాన్ సినిమాలో తప్ప ఎక్కడా ఇంత శక్తి గల స్ఫటికాలు చూడలేదు" అన్నాడు ఆదిత్య.

"మా గ్రహం చనిపోతోంది. మా గ్రహంలో చివరి నగరమే మిగిలి ఉంది. అందుకని కొత్త శక్తి కోసం వెతుక్కుంటూ వచ్చాను. నేను దొంగను కాను. శరణార్థి అనుకోండి. మీ టెక్నాలజీ మాకిస్తే మా క్రిస్టల్ టెక్నాలజీ మీకు ఇస్తాము. ఇద్దరం కలిసి మన గ్రహాలని అభివృద్ధి చేసుకోవచ్చు" అని ప్రార్థిస్తోంది ధ్రువ. అది తన చేయి ఊపి క్షైరా గ్రహంలో మిగిలిన ఆరిపోతున్న నగరం, ఆరిపోతున్న బింబం లాంటి వారి ఎర్రరంగులోని కెప్లర్ 321 నక్షత్ర దృశ్యాలు చూపించింది. అమృతా కాలనీ డైరెక్టర్ డాక్టర్ రావు ఈ విషయం సీరియస్‌గా తీసుకున్నాడు. ఆ ఏలియన్‌ని నిర్మూలించండి. దాని మాటలు నమ్మలేము. అది మనని మన కాలనీని మాయలు చేసి నాశనం చేస్తుంది."

"ఈ జీవి అద్భుతమైన క్రిస్టల్ టెక్నాలజీ కలిగి ఉంది. మనకి అర్థం కాని శక్తి దాని నుంచి ఉత్పత్తి అవుతోంది. ఆ శక్తిని మనం వాడుకోవచ్చు"రోహిణి వినయంగా రావు గారికి చెప్పింది.

మన "సోలార్ ఎనర్జీ మాడ్యూల్" నుంచి ఆ గ్రహానికి ఒక "క్వాంటం బీమ్" ఏర్పాటుచేసి సౌరశక్తిని పంపవచ్చు. క్వాంటం బీమ్ ఎంత దూరమైనా క్వాంటం టెక్నాలజీతో సౌరశక్తిని కాంతి వేగంతో ఫోటాన్లలో రూపంలో తీసుకుని వెళ్లగలదు. ఖరీదైన వ్యవహారమే.కానీ వాళ్లకు కనీసం ఒక నగరం అయినా మిగులుతుంది" ఆదిత్య అన్నాడు

అతను ఒక సోలార్ పవర్ మాడ్యూల్‌కి మోడల్ తయారు చేసి క్వాంటం బీమ్ ద్వారా సుదూర క్షైరా గ్రహానికి పంపే టెక్నాలజీని ప్రదర్శించాడు.డైరెక్టర్ రావు గారు అయిష్టంగానే దీనికి ఒప్పుకున్నారు. కొన్ని గంటల తరువాత తర్వాత ధ్రువ ఏలియన్ శరీరపు స్ఫటికాలు ఎక్కువ వెలుగుతో మెరిశాయి. అది సృష్టించిన దృశ్యంలోని దూరపు క్షైరా గ్రహపు ఆఖరి నగరంలో లెట్లు మళ్లీ కాంతివంతంగా వెలిగాయి. వాహనాలు నడవ సాగాయి.

ధ్రువ తన గ్రహపు క్రిస్టల్ టెక్నాలజీ చంద్రుడికి పంపి, సరకులను తీసుకువెళ్లే వాహన నౌకలకి పనికొస్తుందని చెప్పింది. క్రిస్టల్ టెక్నాలజీని వాడుకునే యంత్రాలనీ 10 వేల టన్నుల గ్రహాంతర క్రిస్టల్స్ని పంపుతానని వాగ్దానం చేసింది. ఈ టెక్నాలజీ ఆదిత్యకి, రోహిణికే కాకుండా ఇతర భూమి శాస్త్రజ్ఞులకీ కూడా తెలియని కొత్త విషయం. చనిపోయిందనుకున్న టెక్నియన్ మీరా క్రమంగా కోలుకుంది.

ఆమె కేవలం "సస్పెండెడ్ యానిమేషన్లో" అంటే జీవసమాధిలో ఉంది. ఆమె ముఖం తిరిగి ఏర్పడింది. ముందు కోప్పడినా డైరెక్టర్ రావు గారు ఈ సాంకేతిక మార్పిడికి అనుమతిం చారు. ఇది మనకు లాభమే అన్నారు.ఒక వాహన నౌకలో ధ్రువ అనే ఏలియన్ అమృతా కాలనీ నుంచి సైనికులతోనూ, శాస్త్రవేత్తలతోనూ,క్షైరాకి వెళ్లారు. క్వాంటమ్ బీమ్ టెక్నాలజీతో చంద్రుడి అమృతా కాలనీ నుంచి సుదూర క్షైరా గ్రహానికి సౌరశక్తిని పెద్ద ఎత్తున పంపించే విధానం ఆదిత్య ఇంకా అభివృద్ధి చేయసాగాడు. ఇలా రెండు సుదూర నాగరికతలు ఒకటి భూమి ఉపగ్రహం చంద్రుడి మీది అమృత కాలనీ, మరొకటి కెప్లర్ సిస్టమ్‌లోని క్షైరా గ్రహంలోని ఆఖరి నగరం ఐరావతి. ఈ రెండింటి సహకారంతో గ్రహాంతర సహకారానికీ అభివృద్ధికీ మరొక నూతన అధ్యాయం మొదలైంది.

చంద్రుడిపై క్రేటర్లు, రాళ్లు, గతుకులదారులూ 15 రోజుల సూర్యకాంతిలో పొడుగవుతున్న నీడలూ, మళ్లీ జీవరాశికి అవి ఎక్కడున్నా ఏ గ్రహంలో వున్నా సరే,కొత్త ఆశాకిరణాలు అయ్యాయి. ★

భారత 'సుడిగాలి రన్నర్' గురిందర్ వీర్!

మెరుపువేగంతో ముగిసిపోయే 100 మీటర్ల పరుగు విభాగంలో భారత్‌కు మంచిరోజులు వచ్చాయి. 2026 ఆసియా క్రీడలు ప్రారంభానికి ముందే ఇద్దరు మెరుపు రన్నర్లు భారత ట్రాక్ అండ్ ఫీల్డ్‌లోకి సరికొత్త రికార్డులతో దూసుకొచ్చారు.

అథ్లెటిక్స్ (ట్రాక్ అండ్ ఫీల్డ్) పరుగు అంశాలకే తలమానికంగా నిలిచే 100 మీటర్ల పరుగు అంటే క్రీడాభిమానులకు ఉన్నమోజు అంతాఇంత కాదు. ప్రపంచ, ఒలింపిక్స్, కామన్వెల్త్, ఖండాంతర క్రీడల స్థాయిలో మెరుపు వేగంతో సాగిపోయే ఏకైక పరుగు అంశం 100 మీటర్ల రేస్ మాత్రమే. కన్నుమూసి తెరిచే లోగా రేస్ ముగిసిపోతుందా?అన్నట్లుగా సాగే ఈ పోరు పురుషుల, మహిళల విభాగాలలో అమెరికా, కరీబియన్, యూరోపియన్ దేశాల రన్నర్ల ఆధిపత్యమే కొనసాగుతోంది. 100 మీటర్ల దూరాన్ని పురుషుల విభాగంలో కేవలం 9.58 సెకన్ల సమయంలో పూర్తి చేసిన ప్రపంచ రికార్డు జమైకన్ థండర్ ఉసేన్ బోల్ట్ పేరుతోనే ఇప్పటికీ చెక్కుచెదర కుండా ఉంది.ఈ భూఖండంలోనే అత్యంత వేగంగా పరుగెత్తిన వ్యక్తిగా చరిత్ర సృష్టించిన బోల్ట్‌కు 'మానవ చిరుత'అనే ముద్దుపేరు సైతం ఉంది. జెస్సీ ఓవెన్స్, బెన్ జాన్సన్, కార్ల్ లూయిస్, లిన్ ఫోర్డ్ క్రిస్టీ, డోనావాన్ బెయిలీ, మోరిస్ గ్రీన్, అసఫా పావెల్, జస్టిన్ గాట్లిన్ లాంటి దిగ్గజ స్ప్రింటర్లు సాధించలేని రికార్డును బోల్ట్ మాత్రమే తన పేరుతో లిఖించుకొని 100 మీటర్ల పరుగు చరిత్రలో తిరుగులేని మొనగాడిగా నిలిచి పోయాడు. 1968లో 10.03 సెకన్లుగా ఉన్న 100 మీటర్ల పరుగు రికార్డు 9.58 సెకన్లకు చేరటానికి 2008 వరకూ వేచిచూడాల్సి వచ్చింది.

ఆసియా, భారత రన్నర్లు ఎంతెంత దూరం ?

100 మీటర్ల పరుగులో ప్రపంచ, ఒలింపిక్స్ రికార్డులకు ఆసియా రన్నర్లు ఆమడదూరంలో ఉంటే... భారత రన్నర్లు ఎంతగానో వెనుకబడి ఉన్నారు. 100 మీటర్ల పరుగులో అత్యంత వేగవంతమైన రికార్డును జపాన్ రన్నర్ టాకాయోషీ యోషికో 10.3 సెకన్లతో 1935లో నెలకొల్పాడు. రికార్డును 2020 టోక్యో ఒలింపిక్స్‌లో చైనా స్ప్రింటర్ సు బింగ్టియాన 9.83 సెకన్లతో తెరమరుగు చేశాడు. ఆసియా ఫాస్టెస్ట్ రన్నర్ రికార్డు ఇప్పటికీ బింగ్టియాన్ పేరుతోనే ఉంది. ఇక..భారత్‌లో 100 మీటర్ల పరుగు రికార్డులను చూస్తే మనం ఎంతగా వెనుకబడి ఉన్నామో మరి చెప్పాల్సిన పనిలేదు.100 మీటర్ల పరుగులో ఓ భారత రన్నర్ సాధించిన అత్యుత్తమ రికార్డు పంజాబ్‌కు చెందిన గురిందర్ వీర్ సింగ్ పేరుతో ఉంది.

పంజాబ్ బుల్లెట్ గురిందర్ వీర్....

భారత నౌకాదళంలో పెట్టీ ఆఫీసర్‌గా పని చేస్తున్న పంజాబ్ యువకుడు గురిందర్ వీర్ సింగ్ 100మీటర్ల దూరాన్ని10.09 సెకన్లలో పూర్తి చేసి' ఫాస్టెస్ట్ ఇండియన్' రన్నర్‌గా సరికొత్త రికార్డు నెలకొల్పాడు. 100 మీటర్ల పరుగును 10.10 సెకన్ల లోపే పూర్తి చేసిన తొలి భారత, దక్షిణాసియా దేశాల పరుగువీరుడుగా నిలిచాడు.

రాంచీ వేదికగా ముగిసిన 2026 ఫెడరేషన్ కప్ అథ్లెటిక్స్ పురుషుల 100 మీటర్ల పరుగులో గురిందర్ ఈ ఘనత సాధించాడు. హోరాహోరీగా సాగిన సెమీ ఫైనల్ రేస్‌ల్లో ఒడిషా రన్నర్ అనిమేశ్ కుజుర్ 10.15 సెకన్లు, గురిందర్ 10.17 సెకన్ల సమయంతో ఒకేరోజున రెండు సరికొత్త జాతీయ రికార్డులు నెలకొల్పడం ద్వారా ఫైనల్ రేస్ కు అర్హత సాధించారు.

స్వర్ణపతకం కోసం జరిగిన టైటిల్ రేస్‌లో గురిందర్‌కు పోటీనే లేకుండా పోయింది.10.09 సెకన్ల రికార్డుతో చరిత్ర సృష్టించాడు. జాతీయ చాంపియన్ హోదాతో పాటు బంగారు పతకం అందుకొన్న గురిందర్ త్వరలో జరిగే గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్‌కు సైతం అర్హత సాధించగలిగాడు. జపాన్ వేదికగా జరిగే 2026 ఆసియాక్రీడల పరుగులో సైతం భారత్‌కు గురిందర్ ప్రాతినిధ్యం వహించ నున్నాడు.

పంజాబ్‌లో క్రీడానేపథ్యం గల ఓ కుటుంబం నుంచి వచ్చిన గురిందర్ వీర్ 12 ఏళ్ల వయసులోనే ట్రాక్‌లో అడుగుపెట్టాడు. తండ్రి కమల్ జీత్ సింగ్ జాతీయ స్థాయి వాలీబాల్ క్రీడాకారుడు కావడంతో గురిందర్ ప్రేరణ పొందాడు. జలంధర్ కేంబ్రిడ్జ్ స్కూల్‌లో చేరడంతోనే గురిందర్ దిశ మారి పోయింది. అత్యాధునిక శిక్షణతో మెరుగైన రన్నర్‌గా రూపుదిద్దుకొన్నాడు.పంజాబ్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్ అండతో జూనియర్ స్థాయి నుంచే సుడిగాలి రన్నర్‌గా గుర్తింపు తెచ్చుకొన్నాడు. ఆ తరువాత రిలయన్స్ ఫౌండేషన్ స్పోర్ట్స్ డైరెక్టర్, అంతర్జాతీయ శిక్షకుడు జేమ్స్ హిల్లియర్ సలహాలు, సూచనలతో మరింత రాటు దేలాడు. రానున్న ఆసియా క్రీడలు, కామన్వెల్త్ గేమ్స్ 100 మీటర్ల పరుగులో గురిందర్ వీర్ సింగ్ సత్తా చాటుకోడం ద్వారా 2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాలని కోరుకొందాం.!

కృష్ణారావు చాప్పరపు
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

స్వామి వివేకానంద –

ఉత్తిష్ఠత.. జాగృతః.., ప్రాప్యవరాన్ని బోధితః..! లేవండి...! మేల్కొనండి...! లక్ష్యాన్ని సాధించే వరకు విశ్రమించకండి! పరాధీన భారతంలో జాతిజనులను జాగృతంచేస్తూ స్వామి వివేకానంద పూరించిన సమర శంఖారావం ఇది. స్వాతంత్ర్యం సాధించి 80 ఏళ్లవుతున్నా ఆయన సందేశం... ఇప్పటికి కూడా దేశ ప్రజలందరిలో స్ఫూర్తిని రగిలిస్తూనే ఉంది. భావి భారత నిర్మాణం... మన దేశ యువతీ యువకులపైనే ఆధారపడి ఉందని ఆయన అచంచల విశ్వాసం..!

కర్మభూమి, వేదభూమి అయిన భారతదేశంలో జన్మించిన జ్ఞానప్రదాత స్వామి వివేకానంద..! ఆయనది వేదాంత హృదయం..! తనదైన సందేశంతో భారతీయ ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రపంచానికి పరివ్యాప్తం చేశాడు. గురుదేవులు శ్రీరామకృష్ణ పరమహంస ఆయనకు ఈ ఆధ్యాత్మిక అనుభవాలను అందించారు. వాటినే స్వామీజీ.... తన జీవిత సాధనాలుగా, జీవన మార్గంగా ఆచరించి చూపారు. దేశానికే ఆదర్శంగా నిలిచారు.

స్వామి వివేకానందకు యువతపై ఎనలేని అభిమానం. భావిభారత నిర్మాణం ఈ దేశ యువతీ యువకులపైనే ఉందని అచంచల విశ్వాసం. అకర్మణ్యులైన యువకులను మేల్కొల్పడానికి తన శక్తినంతా ధారపోశారు. ఆశిష్ఠో ద్రఢిష్ఠో బలిష్ఠః అను ఉపనిషద్వాణికనుగుణంగా...ఇనుపకండరాలు, ఉక్కునరాలు కలిగిన యువతే భారతజాతికి వెన్నెముక అన్నారు.

దేశభక్తి,త్యాగం,సేవ,మానవత్వం, ఆత్మ విశ్వాసం, స్వాభిమానం, కార్యదీక్ష, దైవంపై విశ్వాసం వంటి సద్గుణాలను యువతలో నెలకొల్పడానికి అహర్నిశం దేశమంతటా పర్యటించారు. స్వీయ సౌఖ్యాలు, ఐహిక భోగభాగ్యాలు వదలుకుని అకుంఠిత కర్తవ్య నిష్ఠతో కార్యరంగంలో అలుపెరగక పని చేయాలంటూ తట్టిలేపి యువతను వివేకవంతులుగా రూపుదిద్దిన మార్గదర్శి వివేకానంద! బాల్యం నుంచి ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొంటూ ధైర్య సాహసాలతో పరిస్థితులను అధిగమించడం వల్లనే దేశవిదేశాలలో భారతీయ ధార్మిక, సాంస్కృతిక పతాకను ప్రతిష్ఠించగలిగాను అని ఆయన అనేవారు. ఆ విధంగా సాహసం... వివేకానందుని ఊపిరిగా ఉండేది.

హిందుత్వమే భారతీయాత్మ, హిందూత్వం మతంకాదు (ఆ తర్వాత కాలంలో సుప్రీంకోర్టు కూడా హిందూత్వం మతం కాదని, ఒక జీవన విధానం అని వెల్లడించింది.) హిందుత్వం భారతీయ సనాతన ధర్మానికి ప్రతీక. దీని ఆధారంగానే జాతీయతను, ఐక్యతను సాధించాలి. ప్రతి ఒక్కరు తాము హిందువులమని గర్వించండి, హిందువులుగా జీవించండి అని స్వామీజీ ఉద్బోధ చేశారు. ఈ నినాదంలో సంకుచితం లేదు, స్వార్థం లేదు... సార్వజనీనత ఉంది. సమరసత ఉంది. అవసరమైతే హిందూత్వ పరిరక్షణకోసం సర్వస్వం సమర్పించ దానికైనా సిద్ధం కావాలంటూ ఆయన ఈ దేశ యువతకు పిలుపునిచ్చారు.

హిందుత్వం లేకపోతే భారతదేశమే లేదు. హిందుత్వం కేవలం భారతీయుల శ్రేయస్సు కోసం మాత్రమే కాదు..., విశ్వమానవ శ్రేయస్సు కోసం ఎంతో అవసరమని చెప్పేవారు. స్వామీజీ చేతిలో హిందుత్వం....., జాతీయ చైతన్యం సాధించే ఒక సాధనం. మొత్తం విశ్వమానవ సమాజ అభ్యున్నతి కోసం, నైతిక తాత్వికస్థాయిని పెంపొందించేందుకు హిందూత్వ భావన ఎంతో ముఖ్యమని వారు చెబుతూ ఉండేవారు.

‘హిందువున్న మాట వినడంతోనే నీలో ఎక్కడలేని శక్తి ఆవిర్భవించి నిన్ను సర్వసమర్థుణ్ణి చెయ్యాలి. అప్పుడే నీవు నిజమైన హిందువువు.

ఏ దేశానికి చెందిన హిందువైనా, ఏ భాష మాట్లాడేవాడైనా నీకు బహిఃప్రాణం కావాలి. అప్పుడే నీవు నిజమైన హిందువువు.

ఏ హిందువు కష్టస్థితి అయినా నీ హృదయాన్ని కరిగించి, నీ కన్నకొడుకే కష్టంలో ఉన్నట్లు నీ చేత భావింప చేయాలి. అప్పుడే నీవు నిజమైన హిందువు.

అంతేకాదు, హిందువుల కోసం ఆ మహాత్ముడు గురుగోవిందసింగ్ వలె ఎటువంటి కష్టాన్నైనా భరించగలగాలి. హిందూ ధర్మ సంరక్షణం కోసం తన నెత్తురు ధారపోసి యుద్ధభూమిలో కన్నబిడ్డల చావును కళ్లారా చూచి, ఎవరికోసం తానీ త్యాగం చేశాడో వాళ్లే తన్ను విస్మరించగా, దెబ్బతిన్న సింహమై ఆ మహానుభావుడు, తన పట్ల కృతఘ్నులైె తన్ను పరిత్యజించిన తన వాళ్లను పల్లెత్తు మాటైనా అనకుండా, ప్రశాంతంగా కార్యరంగం నుండి ఉపసంహరించుకుని దక్షిణానికి వెళ్లిపోయి అక్కడ తనువు చాలించాడు. ఆ ఉత్తమోత్తమ సహన శీలమే నీకు లక్ష్యం కావాలి, అప్పుడే నీవు నిజమైన హిందువు. దేశసేవా కాంక్ష ఉన్న ప్రతి వ్యక్తీ గురు గోవిందసింగ్ కావాలి’ అని స్వామీజీ అనేవారు.

లేవండి! మేల్కొనండి అంటూ నిద్రాణమై ఉన్న భారతజాతిని తట్టిలేపారు. స్వాతంత్ర్య పోరాటానికి రంగం సిద్ధం చేశారు. ఆనాటి జాతీయోద్యమ నేతలందరిలోనూ స్వామిజీ రచనలు, ఉపన్యాసాలు స్ఫూర్తిని నింపాయనడంలో అతిశయోక్తి లేదు.

శతాబ్దాలపాటు మన దేశంపై ముస్లింలు ఆధిపత్యం వహించారు. ఆ తర్వాత ఆంగ్లేయులు వచ్చారు. ద్విజాతి సిద్ధాంతాన్ని పెంచి పోషించారు. అయినా కూడా భారత జాతి చైతన్యరహితంగా, అచేతనంగా ఉండటం స్వామీజీని తీవ్రంగా కలిచివేసేది. భారతీయులు తాము..., ఆత్మనూన్యతా భావంతో, అసమర్థులమని, అవివేకులమని భ్రాంతికి లోనయ్యేలా బ్రిటీష్ పాలకులు చేయాల్సిందంతా చేశారు. ఇక ఈ జాతికి దిక్కెవరు...! ఎవరో వచ్చి తమను ఉద్ధరిస్తారని ...జాతిజనులు ఎదురుచూస్తున్న వేళ...! ఒక మెరుపు..., తేజోపూరితమైన కాంతిపుంజం... భారతజాతి యావత్తును తన ఉపన్యాసాలతో మేల్కొల్పింది. ఆ తేజోపూరిత కాంతియే స్వామి వివేకానంద...! ఆయన వాణి భారత వాణి...! ఆనాడు కురుక్షేత్రంలో... ధర్మ సంస్థాపన కోసం శ్రీకృష్ణ భగవానుడు..., అర్జునుడికి ఉపదేశించి నట్లుగా... స్వామి వివేకానందుడు కూడా...తన ఉపదేశాలతో భారత జాతిని మేల్కొల్పాడు. భారతీయ యువజనులారా!... మీరు సింహాలు..., వీరుల సంతానం, సాహసశౌర్యాలలో... ప్రపంచం మొత్తం మీద మీకు వేరెవరూ సాటిలేరంటూ తనదైన సందేశాలతో దేశ యువతలో చైతన్యం రగిలించారు.

వివేకానంద తన ప్రబోధాలతో.... వేదాలకు వక్ర భాష్యాలు చెప్పిన స్వార్థపరుల నుంచి హిందూ సమాజాన్ని రక్షించారు. ఆంగ్లేయుల పాలనలో గాలివాటంగా బ్రతుకుతున్న హిందుసమాజానికి దిశా నిర్దేశం చేశారు. నాకు దేశం పట్ల ప్రేమను ప్రసాదించింది వివేకానందుడే అని స్వయంగా గాంధీజీ అన్నారు. స్వామీజీ రచనలు తాను విపులంగా చదివానని... ఆయన కారణంగానే తనకు మాతృభూమి భారత్ పై ఉన్న ప్రేమాభిమానాలు వేయి రెట్లుగా వృద్ధి చెందాయని గాంధీజీ చెప్పారు. ఇక భారతదేశం గురించి తెలుసుకోవాలనుకుంటే వివేకానందుడిని అధ్యయనం చేయండని విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. అటు భారత ఆధునిక జాతీయోద్యమానికి ఆధ్యాత్మిక జనకుడు స్వామి వివేకానందుడేనని నేతాజీ పేర్కొన్నారు. స్వామిజీది పౌరుషాన్ని ప్రకటించే వ్యక్తిత్వమని... పోరాడే స్వభావానికి ప్రతిరూపమని ఆయన అన్నారు. స్వామిజీ శక్తి ఆరాధకుడని...బలాన్ని ఉపాసించాలని ఉపనిషత్తుల వాణిని పదే పదే దేశ యువతకు గుర్తు చేశారని... స్వామీజీ ఇప్పుడు జీవించివుంటే నేనాయన పాద పద్మాలపై వాలిపోయేవాడినని నేతాజీ అన్నారు.

భారత స్వాతంత్ర్య ఉద్యమ నాయకాగ్రేసరులు అందరూ తాము వివేకానందుని సందేశాలతోనే ప్రభావితమై...ఉద్యమ రంగంలో దూకామని చెప్పారు. కొంతమంది మార్క్సిమెకాలే...కుహనాసెక్యులర్ వాదులు ...స్వామీజీ స్వాతంత్ర్య పోరాటంలో

భారతీయ యువత...!

ప్రత్యక్షంగా పాల్గొన్నది లేదని ప్రచారం చేశారు. అయితే ఈ స్వయం ప్రకటిత కుహనా మేధావులు మాత్రం స్వామీజీకి ఆధ్యాత్మిక కోణం మాత్రమే ఉందనే విధంగా వ్యాసాలు రాశారు. స్వామి వివేకానంద విదేశాలకు చెందిన తన శిష్యులతో మాట్లాడుతున్నప్పుడు చెప్పిన విషయాలను ఆ తర్వాత పైస్థాయిలో జరిగే ప్రయత్నాలతో తన స్వప్నం నెరవేరగల పరిస్థితి లేదని గ్రహించి క్రిందిస్థాయిలో ప్రయత్నాలు ఆరంభించారు. ఆయన సోదరుడు భూపేంద్రనాథ దత్తా "ఏ పేట్రియాటిక్ పార్ట్ ఆఫ్ స్వామి వివేకానంద" పేరుతో గ్రంథాన్ని రచించారు. మన దేశంలో రాజ సంస్థానాల పాలకులు కలిసికట్టుగా ఆంగ్లేయులతో సమరం చేయాలన్న దృష్టితో ఆ సంస్థానాల రాజ కుమారులతో ఒక సమావేశం కూడా నిర్వహించారు. అయితే వారి నుంచి స్వామీజీకి ఆశించిన రీతిలో మద్దతు లభించలేదు. వ్యక్తి నిర్మాణం, శీల నిర్మాణం ద్వారా దేశాభ్యుదయం కోసం సర్వసమర్పణం చేయగల యువతను సమీకరించి ఒక గొప్ప సంఘటనా శక్తిని నిర్మాణం చేయాలని సంకల్పిం చారు. ఆ దిశగా దేశవ్యాప్తంగా పరిక్రమణ చేస్తూ యువకులను సమీకరించి కార్యోన్ముఖులను చేశారు.

వందేమాతరం గీతంలోని "త్వం హి దుర్గా దశప్రహరణ ధారిణీ" వంటి వర్ణనలు స్వామీజీని ప్రభావితం చేశాయి. జన్మభూమికి...జగజ్జననికి అభేదాన్ని ప్రకటించే అద్వైతాన్ని చూపే ఈ గీతంలోని భావాన్ని ఆయన ఆదర్శంగా అందుకున్నారు. యువకులు అందరూ... ఇనుప కండరాలు, ఉక్కు నరాలు కలిగిన... వజ్రాయుధ సంపన్నులుగా రూపొందాలని...తనదైన ఉపన్యాసాలతో వారిలో చైతన్యం రగిలించారు.

స్వామి వివేకానంద... ధ్యేయాన్ని సాక్షాత్కారం పొందిన దేశభక్తుడు..! ఈ విషయం స్వామీజీ అభిమానులలో చాలా మందికి వింతగా అనుపిస్తుంది. స్వామీజీ జీవితంలో కొంతభాగం భారత ప్రజానీకానికి ఏమాత్రం తెలియదు...! దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన తపన పడేవారు. ఆయనలో విప్లవభావాలు ఉండేవన్న సంగతి చాలా కొద్దిమందికే తెలుసు. విదేశీ బానిసత్వం నుంచి ఈ దేశాన్ని విముక్తం చేయాలని స్వామీజీ ఆకాంక్షిం చాడు. ఈ విషయం స్వయంగా స్వామీ వివేకానంద తమ్ముడు భూపేంద్రనాథ్ దత్తా తెలిపారు.

వ్యక్తి నిర్మాణం... జీవితానికి గల ఏకైక కార్యమని స్వామిజీ చెబుతు ఉండేవారు. నా ఈ కార్యాన్ని సాకారం చేసేందుకు ప్రయత్నించాలని ఆయన తన శిష్యులతో అనేవారు. 'దేశభక్తుడైన ధర్మప్రవక్త' (పేట్రియాట్ ప్రాఫెట్) అనే పుస్తకాన్ని స్వామీ వివేకానంద పేరుతో 1954లో కలకత్తాలోని, నవభారత్ పబ్లిషర్స్ వారు ప్రచురించారు. స్వామీజీ ...మరణించడానికి ఒక సంవత్సరం ముందు- ఇద్దరు విదేశీ అభిమానులతోపాటు, నాటి కలకత్తాలోని కొందరు పురప్రముఖులతో జతకూడి ఒక జాతీయవాద బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందమే తర్వాతి రోజులలో బెంగాల్‌లో స్వాతం త్ర్యోద్యమానికి, విప్లవ వీరులకు, ఉద్యమానికి కేంద్ర బిందువు అయ్యింది. ఈ దేశం జీవచ్ఛవమై ఉంది! ఈనాడు దేశానికి కావాల్సింది స్వార్థరహితులైన యువ కార్యకర్తల బృందాలు...దాంతో పాటు ప్రజలను విద్యావంతులను చేయాలి. సామాన్య ప్రజలను ఉద్దరించగలవారు కావాలని స్వామీజీ పిలుపు నిచ్చేవారు.

స్వామీజీ ఇచ్చిన పిలుపుతో వందలాది మంది యువకులు స్వాతంత్ర్య సమరంలో దూకారు. ఆనాటి బెంగాల్‌లోని విప్లవోద్యమకారులు... వ్యాయామశాల లన్నింటిలోనూ 'కొలంబో నుంచి ఆల్మోరా వరకు' అనే స్వామీజీ పుస్తకాన్ని తప్పక చదివే వారు. 1902 నుంచి 1930 వరకు దేశంలో స్వామిజీ పుస్తకాల కంటే వేగంగా అమ్ముడైన పుస్తకాలు ఏవీ లేవు. భగవద్గీతను చదవాలనుకునే యువతకు మొదట గంటసేపు ఫుట్‌బాల్ ఆడాలని తర్వాతే భగవద్గీతను చదవాలని చెప్పేవారు. మనకు బలమైన కండరాలు కల్గిన యువకులు కావాలంటూ స్వామీజీ మాటలు ఎందరో యువకులకు ప్రేరణను ఇచ్చాయి.

1911లో అమెరికాకు చెందిన మిస్ మేక్లోడ్... వివేకానందుడి సోదరుడు భూపేంద్రనాథ్ దత్తాతో మాట్లాడుతూ ఆసక్తిర విషయం చెప్పారు. భారత్‌లో సీఐడీ పరిశోధక బృందాలు విప్లవకారుల నివాస గృహాల్లో సోదా చేయడానికి వెళ్లిన ప్రతిసారీ... తమకు వివేకానంద స్వామి గ్రంథాలు కనబడేవని... డెన్హామ్ అనే సీఐడీ అధికారి చెప్పాడట..! దాంతో కోపగించిన బ్రిటీష్ పాలకులు...స్వామీజీ స్థాపించిన రామకృష్ణ మిషన్‌ను ఒక దశలో నిషేధించాలని అనుకొన్నారట! ఈ విషయాలన్నిటిని గమనిస్తే.. స్వాతంత్ర్యోద్యమ సమరంలో స్వామీజీ సందేశాలు యువతలో ప్రేరణను నింపాయన్నది స్పష్టం..

స్వామి వివేకానందుడి ప్రధాన ఆదర్శం, ఆయన ఆశయమూ...జాతీయత..! నిద్రిస్తూ ఉన్న హిందూ సింహాన్ని మేల్కొలిపారు. భారత్‌ను మరోసారి విశ్వగురు పీఠంపై అధిరోహింపచేయడం ఆయన జీవనకార్యం (Life Mission). స్వామీజీ లోకమాన్య బాలగంగాధర్ తిలక్‌కు అతిథిగా కూడా ఉన్నారు. లోకమాన్యుడు జాతీయత ప్రధానాంశంగా రాజకీయ రంగంలో పనిచేస్తే... వివేకానందుడు ధార్మిక, ఆధ్యాత్మికరంగాల్లో పనిచేశారు.

ఇక స్వామి వివేకానంద నుంచి స్ఫూర్తిని పొందిన యువతీయువకులు ఆయన రచనలను విస్తృతంగా చదవాలి. తమ నిత్యజీవన కార్యాలను నిర్వహిస్తూనే...దేశం కోసం, ధర్మం కోసం కనీసం ఓ గంట సమయాన్ని కేటాయిద్దాం. సమాజంలో నచ్చిన క్షేత్రాన్ని ఎంచుకొందాం. ఆయా రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిద్దాం. మనవంతుగా మన సంస్కృతీ ధర్మం కోసం ప్రచారంచేద్దాం. భారతజాతిని జాగృతం చేద్దాం. ఈ పనిని మనందరం పవిత్ర కర్తవ్యంగా భావిద్దాం.

వేనకల్ల వీరప్ప, సీనియర్ జర్నలిస్ట్

బాల జాగృతి

ఏకలవ్యుడి గురుదక్షిణ

కథ

ఏకలవ్యుడు అనే బాలుడికి చిన్నప్పటి నుంచే విలువిద్య నేర్చుకోవాలనే గొప్ప కోరిక ఉండేది. ఆ కాలంలో ద్రోణాచార్యుడు గొప్ప విలువిద్య గురువుగా ప్రసిద్ధి చెందాడు. ఆయన దగ్గర కౌరవులు, పాండవులు శిక్షణ పొందుతున్నారు.

ఒకరోజు ఏకలవ్యుడు.. ద్రోణాచార్యుడి దగ్గరకు వెళ్లి, "గురుదేవా, నాకు కూడా విలువిద్య నేర్పండి" అని వినయంగా ప్రార్థించాడు. కానీ ద్రోణాచార్యుడు అతన్ని శిష్యునిగా స్వీకరించలేదు. అది విని ఏకలవ్యుడు చాలా నిరాశపడ్డాడు. అయినా విలువిద్య నేర్చుకోవాలనే తన సంకల్పాన్ని మాత్రం వదల్లేదు.

అడవికి వెళ్లి ద్రోణాచార్యుడి మట్టి విగ్రహం తయారు చేశాడు. ఆ విగ్రహాన్ని తన గురువుగా భావించి, ప్రతిరోజూ నమస్కరించి, కఠోర సాధన చేయసాగాడు. గురువు తన ముందే ఉన్నాడనే భక్తితో, విల్లు పట్టడం నుంచి బాణం గురిపెట్టడం వరకు ప్రతి విషయాన్ని ఎంతో శ్రద్ధగా అభ్యసించాడు.

రోజులు గడిచాయి. కఠోర సాధనతో ఏకలవ్యుడు గొప్ప విలుకాడయ్యాడు. ఒకరోజు కౌరవులు, పాండవులు అడవిలోకి వెళ్లినప్పుడు అతని నైపుణ్యాన్ని చూసి ఆశ్చర్యపోయారు. అర్జునుడు కూడా అతని ప్రతిభను చూసి ద్రోణాచార్యుడికి చెప్పాడు.

ద్రోణాచార్యుడు.. ఏకలవ్యుడిని కలిశాడు. "నీ గురువు ఎవరు?" అని అడిగాడు. ఏకలవ్యుడు వినయంగా, "గురుదేవా! మీరే నా గురువు. మిమ్మల్ని దూరం నుంచి గమనిస్తూ, మీ విగ్రహాన్ని గురువుగా భావించి సాధన చేశాను" అన్నాడు.

అప్పుడు ద్రోణాచార్యుడు గురుదక్షిణ అడిగాడు. "నీవు నన్ను గురువుగా భావిస్తే, నీ కుడి చేతి బొటనవేలిని గురుదక్షిణగా ఇవ్వు" అన్నాడు. అది విన్న ఏకలవ్యుడు ఒక్క క్షణం కూడా ఆలస్యం చేయలేదు. తన బొటనవేలిని కోసి గురువుకు సమర్పించి చరితార్థుడయ్యాడు. ★

మంచిమాట

తెలివితేటలు, పరిశ్రమ మాత్రమే సరిపోవు, నేర్పరితనం కూడా అవసరం

మెదడుకు మేత

అరచెయ్యంత పట్నంలో అరవై
గదులు; గదికొక్క సిపాయి;
సిపాయికొక్క తుపాకీ

సమాధానాలు : ఇలాజ

పద్యం

చేతులకు దొడవు దానము,
భూతలనాథులకు దొడవు బొంకమి ధరలో,
నీతియె తొడవెవ్వారికి,
నాతికి మానంబు తొడవు నయముగ సుమతీ

భావం : చేతులకు బంగారు గాజులు కాదు..దానం చేసే గుణమే నిజమైన అలంకారం. మనిషి అందం రూపంలో కాదు.. అతని నీతిలో, మంచితనంలో కనిపిస్తుంది. మర్యాదగా, నీతిగా జీవించే వ్యక్తి ఎక్కడైనా గౌరవం పొందుతాడు.

శ్లోకం

శీలం శౌర్యం అనాలస్యం
పాండిత్యం మిత్రసంగ్రహః
అచోరహరణీయాని
పంచై తా న్యక్షయో నిధిః!!

భావం : శీలం, శౌర్యం, చురుకుదనం, పాండిత్యం, స్నేహశీలత అనే అయిదు... దొంగిలించేందుకు అవకాశం లేని అక్షయ నిధులు.

జతపరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

రచయిత	తుపాకీ
సైనికుడు	కలం
చిత్రకారుడు	కుట్టుమిషన్
చేనేత కార్మికుడు	కుంచె
దర్జీ	మగ్గం

సమాధానాలు : రచయిత-కలం; సైనికుడు-తుపాకీ; చిత్రకారుడు-కుంచె; చేనేత కార్మికుడు-మగ్గం; దర్జీ-కుట్టుమిషన్.

నిర్వహణ : నయనశ్రీ

శాస్త్రవేత్తలు

లార్డ్ కెల్విన్



19వ శతాబ్దానికి చెందిన ప్రముఖ ఐరిష్-స్కాటిష్ భౌతిక శాస్త్రవేత్త, ఇంజినీర్. విశ్వంలోని అత్యల్ప ఉష్ణోగ్రతను ఈయన లెక్కించారు. దీన్ని భౌతికశాస్త్రంలో 'పరమ శూన్యం' అంటారు. ఈ బిందువు ఆధారంగా ఆయన కెల్విన్ స్కేల్ అనే కొత్త ఉష్ణోగ్రత కొలమానాన్ని కూడా రూపొందించారు. విద్యుదయస్కాంతత్వం, ఉష్ణగతి శాస్త్రంలో కెల్విన్‌ను మార్గదర్శకుడిగా పేర్కొంటారు. 'ఫాదర్ ఆఫ్ అబ్సల్యూట్ జీరో'గా పిలుస్తారు.

జనరల్ నాలెడ్జ్

1. గంగానదిని బాంగ్లాదేశ్‌లో ఏమని పిలుస్తారు?
2. ప్రపంచంలో జనాభా లేని ఖండం ఏది?
3. మహాభారతానికి గల మరోపేరు?

జవాబులు : 1. పద్మా; 2. అంటార్కిటికా; 3. జయసంహిత

భక్తాగ్రేసరులు

మనియాదాస్

మనియాదాస్ పురీ జగన్నాథుడి భక్తుడు. స్వామివారికి నిత్యం తులసిమాలలు అర్పిస్తూ, కొన్నిటిని అమ్ముకుంటూ జీవించేవాడు. కొన్నాళ్లకు కుటుంబసభ్యులంతా కన్నుమూశారు. విరక్తితో ఒక వైష్ణవాచార్య ఆధ్వర్యంలో సన్యాసదీక్ష స్వీకరించాడు. రెండు కొబ్బరి చిప్పలను తాళంగా చేసుకొని ఆలయంలో ఆర్గలీ (గరుడ ధ్వజం-గర్భాలయం మధ్యప్రదేశం)లో భజనలు, నాట్యంతో సంచరించేవాడు. అది అక్కడి పురాణ పండితులకు అసౌకర్యంగా అనిపించి ఆయన రాకను కట్టడి చేసి, ప్రసాదం కూడా అందకుండా చేశారు. ఒకరాత్రి మనియాదాస్‌కు స్వామి స్వయంగా ప్రసాదాన్ని ఇచ్చాడు. మనియాదాస్ తన సన్నిధిలో భజనలు చేసుకుంటూ, కీర్తనలు ఆలపించే అవకాశం కల్పించాలని పురీ మహారాజుకు కలలో కనిపించి చెప్పారట. మనియాదాస్‌ను రాజు సగౌరవంగా తోడ్కొని వచ్చారు. పురాణాది ప్రవచనాలకు ఆలయం ప్రాంగణంలోనే మరో మండపాన్ని కేటాయించారు. ★

వారఫలాలు

13-19, జూలై 2026

సింహంభట్ల సుబ్బారావు
6300674054

మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

విద్యార్థులకు ఫలితాలు ఊరటనిస్తాయి. ఉద్యోగాన్వేషణలో విజయం. చిన్ననాటి విషయాలు గుర్తుకు తెచ్చుకుంటారు. తీర్థయాత్రలు చేస్తారు. వ్యాపారస్తులకు మరింత లాభాలు దక్కే అవకాశం. ఉద్యోగులు విధి నిర్వహణలో సమర్థతను చాటుకుంటారు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, పరిశోధకులకు విశేష గుర్తింపు తథ్యం. 16,17 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. స్నేహితులతో వివాదాలు. శివాష్టకం పఠించండి.

వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఆస్తి వివాదాలు కొంత ఇబ్బందికరంగా మారవచ్చు. ఇంటి నిర్మాణయత్నాలు నెమ్మదిగా కొనసాగిస్తారు. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆరోగ్య విషయంలో శ్రద్ధ చూపండి. వ్యాపారస్తులకు స్వల్పమొత్తం లాభాలు అందుతాయి. ఉద్యోగులు మరిన్ని బాధ్యతలతో సతమతమవుతారు. రాజకీయ వేత్తలు, కళాకారులు, పరిశోధకులకు విదేశీ పర్యటనలు వాయిదా. 17,18 తేదీల్లో శుభవార్తలు. వాహనయోగం. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

నిర్ణయాలను కుటుంబ సభ్యులు సమర్థిస్తారు. శత్రువులను కూడా స్నేహితులుగా మార్చుకుంటారు. కొన్ని వివాదాలు చాకచక్యంగా పరిష్కరించుకుంటారు. వ్యాపారస్తులు కోరుకున్న లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగులకు పదోన్నతులు దక్కే అవకాశం. పారిశ్రామికవేత్తలు, రచయితలు, క్రీడాకారులకు ఆహ్వానాలు అందుతాయి. 15,16 తేదీల్లో శారీరకరుగ్మతలు. బంధువులతో తగాదాలు. దత్తాత్రేయస్తోత్రాలు పఠించండి.

కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. వాహనసౌఖ్యం. విద్యార్థులకు ఊహించని అవకాశాలు దక్కుతాయి. కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. తీర్థయాత్రలు చేస్తారు. వ్యాపారస్తులు ఆశించిన లాభాలు అందు కుంటారు. ఉద్యోగులకు హోదాలు మరింత పెరుగుతాయి. పారిశ్రామిక వేత్తలు, కళా కారులు, క్రీడాకారులకు అనుకోని అవకాశాలు దక్క వచ్చు. 13.14 తేదీల్లో వృథా ఖర్చులు. దూర ప్రయాణాలు. కనకధారాస్తోత్రాలు పఠించండి.

సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

భూములు, వాహనాలు కొనుగోలు యత్నాలు నఫలం. నిరుద్యో గులకు ఉద్యోగలాభం. పరిచయాలు విస్తృతమవు తాయి. వ్యాపారులు కొద్దిపాటి లాభాలు పొందుతారు. ఉద్యోగులకు ఉన్నతస్థితి. రాజకీయవేత్తలు, క్రీడా కారులు, రచయితలకు ఉత్సాహవంతంగా ఉంటుంది. 18,19 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. బంధువులతో విభేదాలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

విద్యార్థులు, నిరుద్యోగులకు మరింత సానుకూలత ఉంటుంది. తీర్థయాత్రలు చేస్తారు. ఇంటిలో శుభకార్యాలు నిర్వహిస్తారు. వ్యాపారస్తులకు కొత్త పెట్టు బడులు సమకూరతాయి. ఉద్యోగులకు హోదాలు పెరుగుతాయి. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు సత్కారాలు జరుగుతాయి. 16,17 తేదీల్లో అనారోగ్యం. కుటుంబసమస్యలు. రాఘవేంద్రస్వామి స్తోత్రాలు పఠించండి.

తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

ఇంటి నిర్మాణయత్నాలు సానుకూలమవుతాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. వ్యాపారస్తులు కొత్త పెట్టుబడులు సమకూర్చుకుంటారు. ఉద్యోగులకు విధి నిర్వహణలో అవాంతరాలు తొలగుతాయి. రాజకీయవేత్తలు, కళాకారులకు మంచి గుర్తింపు లభిస్తుంది. 14,15 తేదీల్లో ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబసభ్యులతో వివాదాలు. హనుమాన్‌చాలీసా పఠించండి.

వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఎంతటి వారినైనా వాక్పటిమతో ఆకట్టుకుం టారు. అవసరాలకు తగినంతగా రాబడి ఉంటుంది. వ్యాపా రస్తులకు నూతన పెట్టుబడులు సమకూర తాయి. ఉద్యోగస్తులకు ఉన్నత పోస్టులు దక్కే అవకాశం. కళాకారులు, రచయితలు, క్రీడాకారుల యత్నాలు ఫలిస్తాయి. 13,14 తేదీల్లో దూర ప్రయాణాలు. ఒప్పందాలు వాయిదా. అనారోగ్యం. శివపంచాక్షరి పఠించండి.

ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

కార్యక్రమాలలో అవాంతరాలు ఎదురైనా అధిగ మిస్తారు. యుక్తితో వివాదాల నుంచి బయట పడ తారు. వ్యాపారస్తులకు లాభాలు ఉత్సాహాన్నిస్తాయి. ఉద్యోగులు బాధ్యతలు సమర్థ వంతంగా నిర్వహించి ప్రశంసలు పొందుతారు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు అవకాశాలు పెరుగు తాయి. 17,18 తేదీల్లో వృథాఖర్చులు. బంధువులతో వివాదాలు. ఆదిత్యహృదయం పఠించండి.

మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. బంధువులతో ఉత్తరప్రత్యుత్తరాలు కొనసాగిస్తారు. శత్రువులను సైతం ఆకట్టుకుని మీదారికి తెచ్చుకుంటారు. వ్యాపారులు లాభాలు గడిస్తారు. ఉద్యోగులకు ఒత్తిడుల నుంచి ఉపశమనం. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, క్రీడాకారులకు అంచనాలు నిజ మవుతాయి. 18,19 తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

వివాహ, ఉద్యోగ ప్రయత్నాలు సఫలమవుతాయి. ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. శత్రువిజయం. వ్యాపారస్తులకు మరింత ఉత్సాహంగా ఉంటుంది. ఉద్యోగులు ఇంక్రిమెంట్లు పొందే అవకాశం. పారిశ్రామికవేత్తలు, సాంకేతిక నిపుణులు, పరిశోధకులకు విదేశీ పర్యటనలు, సన్మానాలు. 14,15 తేదీల్లో దూరప్రయాణాలు. ఖర్చులు పెరుగుతాయి. వేంకటేశ్వరస్తుతి చేయండి.

మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

నిరుద్యోగులకు ఉద్యోగలాభం. నూతన వ్యక్తుల పరిచయం సంతోషం కలిగిస్తుంది. కాంట్రాక్టర్లకు మరింత అనుకూల సమయం. వ్యాపారస్తులు లాభాల దిశగా సాగుతారు. ఉద్యోగస్తులకు ఉద్యోగోన్నతి లభించే వీలుంది. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు విదేశీ పర్యటనలు. రచయితలు, పరిశోధకులకు అనుకున్న లక్ష్యాలు నెరవేరతాయి. 15,16 తేదీల్లో ఖర్చులు పెరుగుతాయి. శారీరక రుగ్మతలు. శ్రీరామస్తోత్రాలు పఠించండి.

పదరసం-572



ఆధారాలు

అడ్డం

1. విష్ణువుకు ప్రీతిపాత్ర దళం (3)
3. శ్రీకృష్ణుడిని పెంచిన తల్లి (3)
4. కామాక్షి కొలువైన క్షేత్రం (2)
6. చతుర్విధ ఉపాయాల్లో మొదటిది (2)
7. చవులు...నాలుక చెప్పేవి (3)
8. అశ్వత్థామ తండ్రి (3)
9. అవమానం (3)
12. ఒక దుంప, పద్య విశేషం (2)
15. రసరాజం (3)
16. వృద్ధుడు/వృద్ధురాలు (4)
19. స్యందనం (2)
22. పూజకు ఉపయోగించే ఆకులు (2)
23. దిగితేగాని తెలియనిది (2)
24. ఎల్లప్పుడు (3)
25. మజ్జిగే..అటు నుంచి (2)
27. బురద (2)
29. బుట్ట, తట్ట (2)
31. ఒక వాద్య విశేషం (3)
32. బిలం, కన్నం (2)
33. మాట, సరస్వతి (2)

నిలువు

2. సుమిత్ర పెద్ద కుమారుడు (4)
3. ఈ లోకం పాపులకు నిలయమట (2)
4. కనకం దీనిలా మోగదు (2)
5. ముద్దు మాటలను దీని పలుకులు అంటారు (3)
7. ముని (2)
9. పుణ్యాత్ముల లోకమట (2)
10. సంతోషం (3)
11. అలంకారం,అందం (3)
13. పనసలో శక్తి, సత్తా (2)
14. అలనాటి ప్రముఖ నాటక సంస్థ (3)
17. చెడు తలంపు (5)
18. అంగదుడి తండ్రి...కింద నుంచి (2)
20. అమాత్యుడు (2)
21. విడిది, వసతి (2)
22. పక్షి, గాలిపటం (3)
26. ఆడజింక (3)
27. శపథం, పోటీ (2)
28. శంఖం (2)
30. మోక్షం, శ్రేష్ఠం (2)

పదరసం - 571 సమాధానాలు

1 కా	ను	2 క		3 అం	బా		5 దు	6 హి	7 త
శీ		8 క్ష	9 మ		10 న	11 త్త		12 మా	మ
13 నా	న్న		14 య	15 కా		16 అ	17 కా	ల	ము
థు		18 ఆ	స	న	19 ము		20 ల	య	
ని		21 రం	భ		22 రా	23 బ	డి		24 స్తా
	25 శు	భం		26 కు	రి	డి		27 అ	క్షి
28 మూ	క		29 తే	లు		30 త	31 రు	ణి	
	32 ము	33 ని		34 కు	35 డి		ణం		36 చె
37 మీ		38 మి	ష		39 మ	హి			లి
40 సం	తో	షం		41 వా	ము		42 క	లి	మి

వివాదాలకు శుభం కార్డు పడేనా!?

గత కొంతకాలంగా తెలుగు సినిమా నిర్మాతలకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) అధికారులకు మధ్య ఊహించని దూరం పెరిగిపోతోంది. నిజానికి ఇది కేవలం తెలుగు నిర్మాతల విషయంలోనే కాదు ఇతర రాష్ట్రాలలోని ఫిల్మ్ మేకర్స్ విషయంలోనూ జరుగుతోంది. అయితే కొద్ది రోజుల క్రితం తెలుగువారైన శశిశేఖర్ వెంపటి సీబీఎఫ్‌సీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించడంతో ఈ దూరాన్ని ఆయనేమైనా తగ్గించగలరేమోనని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

సినిమా దర్శక నిర్మాతలకు, సెన్సార్ బృందానికి మధ్య ఎప్పుడూ పైకి కనిపించని ఓ దోబూచులాట సాగుతూనే ఉంటుంది. సెన్సార్‌ను పట్టించుకోకుండా క్రియేటివ్ ఫ్రీడమ్ పేరుతో కొందరు దర్శకులు సినిమాలు తీసేస్తుంటారు. నిర్మాతలు సైతం వారికి అభ్యంతరం చెప్పలేని పరిస్థితులు ఉంటాయి. విపరీతమైన హింస, జుగుప్సాకరమైన సన్నివేశాలు, ద్వందార్థ సంభాషణలు ఇవన్నీ సెన్సార్ వారికి పంటికింద రాయిలా తగులుతాయి. వాటిపై అభ్యంతరం వ్యక్తం చేసినప్పుడు సదరు దర్శక నిర్మాతలు నొచ్చుకుంటారు. పాత్రల ఔచిత్యాన్ని దృష్టిలో పెట్టుకుని, సన్నివేశాలకు అనుగుణంగా అలా తీశామని వాదనకు దిగుతారు. అయితే అలాంటి సినిమాల విషయంలో మేకర్స్‌ను ఒప్పించి, సెన్సార్ అధికారులు 'ఎ' సర్టిఫికెట్ ఇస్తారు.

ఇందుకు భిన్నంగా సెన్సిబుల్ ఇష్యూస్ కారణంగా కూడా కొన్ని సినిమాలకు 'ఎ' సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇక్కడే మేకర్స్‌తో సెన్సార్ అధికారులకు అసలైన ఇబ్బంది ఏర్పడుతుంది. సమాజ హితం కోసం తాము సందేశాత్మకంగా సినిమా తీశామని వాళ్లంటే...సమాజ హితానికి సంబంధించిన అంశాలనైనా సున్నితంగా చూపించవచ్చని, జుగుప్సాకరంగా చూపాల్సిన అవసరం లేదని వీరంటారు. అయితే చిత్రంగా సినిమా ఆశించిన స్థాయిలో ఆడనప్పుడు మేకర్స్ సెన్సార్ వాళ్లను టార్గెట్ చేస్తుంటారు. తమ క్రియేటివిటీని చంపేశారని, అందువల్లే సినిమా అనుకున్న విధంగా జనం ముందుకు రాలేదని వాపోతారు. చిత్రంగా ఈ మధ్య కాలంలో ఇందుకు భిన్నమైన ఇబ్బందుల్ని తెలుగు నిర్మాతలు ఎదుర్కోవాల్సి వచ్చింది.

'వానర' అనే సినిమా పేరును మార్చవలసిందిగా సెన్సార్ వారు చెప్పినప్పుడు 'వనవీర'గా మార్చారు. అలానే 'హే భగవాన్' పేరును మార్చమన్నప్పుడు 'హే బలవంత్'ని,'చాయ్‌వాలా' పేరుపై అభ్యంతరం వ్యక్తం చేసినప్పుడు 'నవాబ్ కేఫ్' అని మార్చారు. చిత్రం ఏమంటే...పేరు మార్చుకున్న ఈ మూడు సినిమాలు విజయం సాధించలేదు. కథలో దమ్ములేకపోవడమే దీనికి కారణం తప్పితే... పేరు మార్చడం కానే కాదు. ఇక ఆ మధ్య వచ్చిన 'కపుల్ ఫ్రెండ్లీ' టైటిల్‌పై అభ్యంతరం వ్యక్తం చేసిన సెన్సార్ అధికారులు పేరు మార్చాలని కోరితే నిర్మాత ససేమిరా అన్నారు. దాంతో దానికి 'ఎ' సర్టిఫికెట్ ఇవ్వడంతో, ఆ చిత్ర నిర్మాతలు మీడియా ముందు వాపోయారు. సరిగ్గా ఇలాంటి సంఘటనే ఇటీవల వచ్చిన 'దీవానా' విషయంలో జరిగింది. ఈ సినిమాకు తొలుత 'యు/ఎ' ఇస్తామన్న సెన్సార్ అధికారులు ఆ తర్వాత మనసు మార్చుకుని 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చారని, అందువల్ల తమ చిత్రానికి ఫ్యామిలీ ఆడియెన్స్ రాలేదని మేకర్స్ గగ్గోలు పెట్టారు.

గత యేడాది కొన్ని పెద్ద చిత్రాల విషయంలోనూ సెన్సార్ అధికారుల తీరు విమర్శకు గురైంది. 'కన్నప్ప' సినిమాకు ప్రాంతీయ సెన్సార్ బోర్డ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా, ముంబై అధికారులు మోకాలడ్డటంతో రివైజింగ్ కమిటీకి వెళ్లాల్సి వచ్చిందని మంచు విష్ణు చెప్పారు. అలానే కేంద్రమంత్రి సురేష్ గోపీ నటించిన 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'కూ సెన్సార్ సమస్యలు తప్పలేదు. 'జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'గా పేరు మార్చి విడుదల చేశారు. ఇక తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నటించిన 'జన నాయగన్' మూవీకి ఎదురైన సెన్సార్ ఇబ్బందులు అందరికీ తెలిసినవే. సంక్రాంతికి రావాల్సిన ఈ సినిమా ఇప్పటికీ విడుదలకు నోచుకోలేదు. కాగా,రివైజింగ్ కమిటీ ఇటీవలే ఈ సినిమాకు పచ్చ జెండా ఊపినట్టు తెలుస్తోంది. 'జన నాయగన్' నిర్మాత వెంకట నారాయణ నిర్మించిన 'టాక్సిక్' మూవీ కూడా త్వరలో విడుదల కావాల్సి ఉంది. కాకపోతే దీనికి కూడా సర్టిఫికెట్ ఇచ్చే విషయంలో సెన్సార్ బృందం తీవ్రంగా ఆలోచించే దాఖలాలు కనిపిస్తున్నాయి.

ఇప్పటికే ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్‌పై బోలెడన్ని ఫిర్యాదులు వచ్చినట్టు తెలుస్తోంది. ఇటువంటి క్లిష్ట సమయంలో సీబీఎఫ్‌సీ ఛైర్మన్‌గా శశిశేఖర్ వెంపటి నియమితులయ్యారు.

నిర్మాతలకు అవగాహన కలిగించే దిశగా...

శశిశేఖర్ సీబీఎఫ్‌సీ ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలను స్వీకరించగానే సెన్సార్ బోర్డ్‌పై గల అపోహలను తొలగించేందుకు శ్రీకారం చుట్టారు. ఇటీవల ప్రత్యేకంగా హైదరాబాద్ వచ్చి తెలుగు నిర్మాతలతో సమావేశమయ్యారు. ప్రముఖ నిర్మాతలు, ఫిల్మ్ ఛాంబర్, నిర్మాతల మండలికి చెందిన కార్యవర్గ సభ్యులు, సీఈవో రాజేంద్ర సింగ్, ప్రాంతీయ సెన్సార్ అధికారి రాహుల్ గౌలీకర్, సీబీఎఫ్‌సీ బోర్డ్ మెంబర్ జీవితా రాజశేఖర్ పాల్గొన్నారు. సెన్సార్ నుంచి తమకు ఎదురౌతున్న సమస్యలను నిర్మాతలు చెప్పారని, దానిపై శశిశేఖర్ సానుకూలంగా స్పందించారని తెలుస్తోంది. కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సెన్సార్ నిబంధనలకు సంబంధించి పాత జీవోలో చేసిన నవరణలపై నిర్మాతలకు అవగాహన కలిగించారని తెలిసింది. పాన్ ఇండియా మూవీలను అందరి మనోభావాలను దృష్టిలో పెట్టుకుని నిర్మించాల్సిందిగా ఆయన నిర్మాతలను కోరారని తెలిసింది. మీడియా, ప్రసార మాధ్యమ రంగాల్లో విశేష అనుభవం ఉన్న శశిశేఖర్ హయాంలో వలు సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే ఆశాభావాన్ని నిర్మాతలు వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. కొత్త ఛైర్మన్ చొరవతో వివాదాలకు శుభం కార్డు పడుతుందేమో చూడాలి.

– అరుణ, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు



వెల : ₹.150/-



వెల : ₹.60/-

వెల : ₹.270/-

వెల : ₹.80/-



వెల : ₹.54/-

వెల : ₹.120



వెల : ₹.80



వెల : ₹.250/-

వెల : ₹.180/-

వెల : ₹.200/-



వెల:₹.999/- సెట్



వెల:₹.450/-



వెల :₹.699/-



వెల : ₹.400/-



వెల : ₹.99/-

పై పుస్తకములకు మరియు కొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి..

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

సాహిత్య నికేతన్ : వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722,

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, రామమందిరంవీధి, గవర్నరు పేట, విజయవాడ - 2. 8333812687

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 78 Issue : 39